ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం 22.11.2025 | సంపుటి :12 సంచిక : 122 | పేజీలు :12 వెల : రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370

సామాన్యుని స్వరం
JANAMSAKSHI TV
జనంసాక్షి tv JANAMSAKSHI

హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్



## 32 మంది ఐపీఎస్‌ల బదిలీ

హైదరాబాద్(జనంసాక్షి): రాష్ట్రంలో భారీగా ఐపీఎస్‌లను ప్రభుత్వం బదిలీ చేసింది. 32 మంది ఐపీఎస్ అధికారులకు స్థాన చలనం కలిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దేవేంద్ర సింగ్ చౌహాన్?ను అదనపు డీజీ పర్సనల్‌గా బదిలీ చేశారు. పరిమళ హనా నూతన్ జేకబ్‌ను సీఐడీ డీఐజీ, పోలీస్ అకాడమీ డిప్యూటీ డైరెక్టర్‌గా చేతన మైలబత్తుల, మహేశ్వరం డీసీపీగా నారాయణ రెడ్డి, నార్కోటిక్ బ్యూరో ఎస్పీగా పద్మజ, నాగర్ కర్నూల్ ఎస్పీగా పాటిల్ సంగ్రామ్ సింగ్, హైదరాబాద్ దక్షిణ మండలం డీసీపీగా కిరణ్ ఖరే నియమితుల య్యారు.ఎంబీఈఐటీ మిగతా 2లో..




## రిజర్వేషన్లపై డెడికేటేడ్ కమిషన్ నివేదికకు
# కేబినెట్ ఆమోదం

### నేడు జీవో విడుదల చేయనున్న పంచాయతీరాజ్ శాఖ

హైదరాబాద్(జనంసాక్షి): గ్రామ పంచాయతీలు, వార్డుల రిజర్వేషన్ల విధి విధానాలు ఖరారు చేస్తూ పంచాయతీరాజ్ శాఖ శనివారం జీవో ఇవ్వనుంది. రిజర్వేషన్లు 50శాతం మించకుండా కొత్త రిజర్వేషన్లను సిఫార్సు చేస్తూ డెడికేటెడ్ కమిషన్ నిన్న రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. డెడికేటెడ్ కమిషన్ సిఫార్సులను సర్క్యులేషన్ విధానంలో రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది. మంత్రుల వద్దకు ఫైలు పంపించి ఆమోదిస్తున్నట్లు సంతకాలు తీసుకున్నారు. పంచాయతీలు, వార్డుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లపై విధివిధానాలు ఖరారు చేస్తూ రేపు



పంచాయతీరాజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేయనుంది. జీవోకు అనుగుణంగా ఎంపీడీవోలు వార్డులకు, ఆర్డీవోలు సర్పంచి పదవులకు రిజర్వేషన్లు ఖరారు చేస్తారు. రాజకీయ పార్టీల సమక్షంలో లాటరీ పద్ధతిలో మహిళలకు సీట్లు కేటాయించనున్నారు. రేపు, ఎల్లుండి జిల్లాల యంత్రాంగం రిజర్వేషన్ల ప్రక్రి య పూర్తి చేయనుంది. రిజర్వేషన్లు ఖరారు చేసిన తర్వాత పంచాయతీ ఎన్నికలకు సంసిద్ధత వ్యక్తం చేస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘానికి ప్రభు త్వం లేఖ రాయనుంది. ఎన్నికలకు ఏర్పాట్లు చేస్తున్నామని, పిటిషన్‌పై విచారణ ముగించా లని ఈనెల 24న హైకోర్టుకు ప్రభుత్వం, ఎస్‌ఈసీ తెలపనున్నాయి. హైకోర్టు అంగీకరిస్తే అదే రోజు లేదా మరుసటి రోజు షెడ్యూలు విడుదల చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం భావిస్తోంది. కాగా రాష్ట్ర ఎన్నికల సంఘం మిగతా 2లో..






## హైదరాబాద్‌కు రాష్ట్రపతి ముర్ము

భారత రాష్ట్రపతి ద్రౌపదీముర్ము హైదరాబాద్ చేరుకున్నారు. ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వాగతం పలికారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఉన్నారు.




## రాష్ట్రంలో భారీ భూ కుంభకోణం

### మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపణ

- 4 లక్షల కోట్ల విలువచేసే భూమికి రెక్కలు
- భూములపై వాలిపోతున్న రేవంత్ ముఠా
- నన్ను అరెస్ట్ చేసే ధైర్యం సీఎంకు లేదు
- మీడియా సమావేశంలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శ

హైదరాబాద్(జనంసాక్షి): రాష్ట్రంలో భారీ భూకుంభకోణం జరుగుతోందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఏకంగా నాలుగు లక్షల కోట్ల విలువచేసే భూమిని కొల్లగొట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి ముఠా కుట్ర చేస్తున్నదని ఆయన సంచలన ఆరోపణ చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ యువతకు ఉద్యోగాలు ఇవ్వలేకపోయిందని విమర్శించారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో భూములు ఎక్కడున్నా రేవంత్ ముఠా అక్కడ వాలిపోతోందని అన్నారు. ఎంతో విలువైన భూములపై రేవంత్ కుటుంబసభ్యుల కన్ను పడిందని ఆరోపించారు. బాలానగర్ పరిసరాల్లో సుమారు 9300 ఎకరాల భూకుంభకోణం జరుగుతోందని చెప్పారు. బాలానగర్, కాటేదాన్, జీడిమెట్లలో రేవంత్ తన వాళ్లకు భూములిచ్చారని విమర్శించారు. మొత్తం నాలుగు లక్షల కోట్ల కుంభకోణం జరుగుతోందని ఆరోపించారు. జపాన్‌లో ఉన్నప్పుడు కూడా ఆ భూమికి సంబంధించిన ఫైల్‌పై రేవంత్ ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. ప్రతి ప్రభుత్వం పారిశ్రామికవేత్తలకు రాయితీలు ఇస్తుందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం హైదరాబాద్‌లో అతిపెద్ద భూకుంభకోణానికి తెరలేపిందని మండిపడ్డారు. బీఆర్‌ఎస్ హయాంలో 2022లో భూముల రెగ్యులేషన్ కోసం చట్టం తీసుకొచ్చామని, భూములకు వంద శాతం ఫీజులు చెల్లించేలా మిగతా 2లో..

## ధరణి పోయి భూమాత వచ్చినా సమస్యలు పరిష్కరించరా?

సీఎం రేవంత్ తీరుపై హరీశ్ విమర్శలు 2లో..

## అసత్య ప్రచారం ఆపండి

### అభివృద్ధి చూసి ఓర్వలేకే ఆరోపణలు • అబద్దాల ప్రచారంలో కేటీఆర్ దిట్ట

- గతంలో ఇచ్చిన జీవోల ఆధారంగానే భూ కేటాయింపులు
- ఎవ్వరికీ భూములు దోచిపెట్టే పరిస్థితి లేదు
- గతంలో లాగా అడ్డగోలు నిర్ణయాలకు మేం దూరం
- కేటీఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్(జనంసాక్షి): పదేళ్లు మంత్రిగా పనిచేసిన కేటీఆర్ రాష్ట్ర ప్రజలకు అసత్యాలు చెబుతున్నాని మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం సిఎం రేవంత్ నేతృత్వంలో పెట్టుబడుల కోసం, ఉపాధి, ఉద్యోగాల కల్పనకు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నదని అన్నారు. అచిర కాలంలోనే తెలంగాణ అనేక విజయాలు సాధించిందని అన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా అడ్డగోలుగా జీవోలు, చెల్లింపులు చేయడం లేదని, వారి హయాంలో ఏం చేసినా దాని వెనుక ఓ మతలబు ఉండేదని ఆరోపించారు. శుక్రవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.'మా కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలపై కేటీఆర్ ఆరోపణలు చేశారు. మొత్తం 9,292 ఎకరాల భూమి గురించి మాట్లాడారు. పరిశ్రమలను ప్రోత్సహించాలని ప్రభుత్వం భూములను తక్కువ ధరకు ఇస్తోంది. 2023లో భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం



మూడు జీవోలు ఇచ్చింది. ఆ జీవో ప్రకారం హైదరాబాద్‌లోని భూములను ట్రాన్స్‌ఫర్‌కు అనుమతి ఇచ్చారు. ప్రభుత్వ భూమి అమ్ముకున్నట్టు కేటీఆర్ మాట్లాడుతున్నారు. ఫ్రీహోల్డ్, ల్యాండ్ లీజ్‌కు తేడా లేకుండా మాట్లాడారు. 2023లో భారత రాష్ట్ర సమితి తెచ్చిన జీవో ప్రకారమే భూములు ఇస్తున్నాం. భూమి హక్కులు ఉన్న వారికి మేలు చేయాలని చూస్తున్నాం. గత ప్రభుత్వం హయాంలో చాలా భూములు బదిలీ చేశారు. మిగతా 2లో..



## మిస్ యూనివర్స్‌గా ఫాతిమా బాష్

### మెక్సికో భామను వరించిన విశ్వ సుందరి కిరీటం

బ్యాంకాక్(జనంసాక్షి): ఈ ఏడాది విశ్వ సుందరి కిరీటం మెక్సికో భామను వరించింది. థాయ్‌లాండ్ వేదికగా జరిగిన మిస్ యూనివర్స్-2025 పోటీల్లో మిస్ మెక్సికో ఫాతిమా బాష్ విజేతగా నిలిచింది. గతేడాది మిస్ యూనివర్స్‌గా నిలిచిన డెన్మార్క్ భామ విక్టోరియా కెజార్ హెల్విగ్.. ఫాతిమాకు అందాల కిరీటాన్ని అందజేశారు. అందాల పోటీల్లో పాల్గొన్న తొలి ప్రయత్నంలోనే ఫాతిమా విశ్వసుందరిగా నిలిచి అందర్నీ ఆశ్చర్యపర్చారు.ప్రపంచ దేశాల నుంచి దాదాపు 120 మందికి పైగా ఈ పోటీల్లో పాల్గొనగా.. వారందరినీ వెనక్కినెట్టి ఈ 25 ఏళ్ల భామ అందాల కిరీటాన్ని దక్కించుకుంది. ఇక తొలి రన్నరప్‌గా థాయ్‌లాండ్‌కు చెందిన ప్రవీనర్ సింగ్, రెండో రన్నరప్‌గా వెనెజువెలాకు చెందిన మిగతా 2లో..




### 29 కార్మిక చట్టాల స్థానంలో..
## లేబర్ కోడ్‌లు

- నోటిఫై చేసిన కేంద్ర ప్రభుత్వం
- తక్షణమే అమల్లోకి వస్తున్నట్లు ప్రకటన
- కేంద్ర ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయం

న్యూఢిల్లీ(జనంసాక్షి): కేంద్ర ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. 29 కార్మిక చట్టాల స్థానంలో కొత్తగా రూపొందించిన నాలుగు కార్మిక స్మృతులను తక్షణమే అమల్లోకి తెస్తున్నట్లు శుక్రవారం ప్రకటించింది. కార్మిక శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ మాట్లాడుతూ.. "నాలుగు లేబర్ కోడ్‌లను



నోటిఫై చేశాం. ఇకపై ఇవి ఈ దేశ చట్టాలుగా మారాయి" అని ప్రకటించారు. మిగతా 2లో..

## కీలక శాఖను వదులుకున్న నితీశ్

భాజపాకు కేటాయింపు

కొత్త ప్రభుత్వంలో మంత్రులకు శాఖల కేటాయింపు పూర్తి



9లో..

## హిడ్మాది బూటకపు ఎన్‌కౌంటర్



విజయవాడలో 15 మంది నిరాయుధుల్ని పట్టుకెళ్లి కాల్చిచంపారు

- 23న దేశవ్యాప్తంగా నిరసన తెలపండి
- మావోయిస్టు పార్టీ పిలుపు
- అధికార ప్రతినిధి అభయ్ ప్రకటన

చర్ల(జనంసాక్షి):మారేడుమల్లి ఎన్కౌంటర్‌పై సీపీఐ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ అభయ్ పేరుతో ఓ ప్రకటన విడుదలైంది. నిరాయుధులైన మాడ్వి హిడ్మా రాజేల తోపాటు మరికొంతమందిని తీసుకొని వెళ్లి హత్య చేసి ఎన్కౌంటర్‌గా చిత్రీకరించారని లేఖలో పేర్కొన్నారు. అలాగే రంపచోడవరంలో ఏవోబి రాష్ట్ర కార్యదర్శి శంకర్ తో పాటు మరికొంతమందిని హత్య చేసి ఎన్కౌంటర్ కట్టుకథ అల్లారని ఆరోపించారు. ఈ బూటకపు ఎన్కౌంటర్లను ఖండిస్తూ 23వ తేదీన దేశవ్యాప్తంగా నిరసన దినంగా పాటించాలని పిలుపు నిచ్చారు.



బూటకపు ఎన్కౌంటర్లు అసువులు బాసిన కామ్రేడ్ల ఉద్యమ స్ఫూర్తిని నింపుకొని ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని శపథం చేస్తున్నామన్నారు.మావోయిస్టు లేఖ ప్రకారం.. నేడు దేశంలో ఆర్‌ఎస్‌ఎస్-బీజేపీ మనువాదులు పచ్చి ఫాసిస్టు దమనకాండను మిగతా 2లో..



## వివరణ ఇచ్చేందుకు మరింత సమయం కావాలి

### స్పీకర్‌ను కలిసి కోరిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

హైదరాబాద్(జనంసాక్షి): ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను కలిశారు. ఈ నెల 23 లోపు పార్టీ ఫిరాయింపు ఆరోపణలపై వివరణ ఇవ్వాలని స్పీకర్ నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో ఆయన కలిశారు. పార్టీ ఫిరాయింపు ఫిర్యాదులకు సమాధానాలు ఇవ్వాల్సిందిగా ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం మిగతా 2లో..

## దక్షిణాఫ్రికా చేరుకున్న మోదీ..

2లో

జీ20 సమావేశంలో పాల్గొననున్న ప్రధాని

## సిద్ధరామయ్యే ఐదేళ్లు సీఎం

- డికే శివకుమార్ స్పష్టీకరణ
- సీఎం మార్పుపై ప్రచారానికి తెర

బెంగుళూరు(జనంసాక్షి):కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వంలో నాయకత్వ మార్పు ప్రచారానికి ఎట్టకేలకు తెరపడింది. ముఖ్యమంత్రిగా ఐదేళ్లూ సిద్ధరామయ్యే కొనసాగుతారని డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ స్పష్టం చేశారు. తామంతా ఆయనకు సహకరిస్తామని వెల్లడించారు. ఈ మేరకు 'ఎక్స్' పోస్ట్‌తో క్లారిటీ ఇచ్చారు. "మొత్తం 140 మంది శాసనసభ్యులు నా ఎమ్మెల్యేలే. గ్రూప్‌లు కట్టడం నా రక్తంలోనే లేదు. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ చేపట్టాలని సీఎం నిర్ణయించారు. మంత్రి కావాలని ప్రతిఒక్కరూ కోరుకుంటారు. ఈ క్రమంలోనే దిల్లీలోని హైకమాండ్‌తో వారు సమావేశం అవడం సాధారణమే. అది వారు హక్కు కూడా..! అధిష్ఠానం వద్దకు వెళ్లొద్దని మేం వారిని ఆపలేం కదా..! ఐదేళ్లూ తానే ముఖ్యమంత్రిగా కొనసాగుతానని సీఎం చెప్పారు. ఆయనకు మిగతా 2లో..

## 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ

- పెట్టుబడులకు స్వర్గధామం హైదరాబాద్
- 89 వేల కోట్లతో రాష్ట్రంలో రహదారుల అభివృద్ధి
- వ్యాపార వేత్తల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్(జనంసాక్షి): దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం మన తెలంగాణ. పెట్టుబడులకు తెలంగాణ రాష్ట్రం స్వర్గధామం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం ఉదయం ఆయన ప్రజా భవన్ లో కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డెల్లాయిట్, ఈవై, కేపీఎంజీ, బీసీజీ, పీడబ్ల్యూసీ, జెఎల్‌ఎల్ సహా పలు సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రజాప్రభుత్వం 2047 నాటికి రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ స్థాయికి తీసుకెళ్లాలన్న లక్ష్యంతో ముందుకు వెళుతోంది. తెలంగాణ రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి, పెట్టుబడులకు వాతావరణ పరిస్థితులు, భౌగోళిక అంశాలతో పాటుగా నైపుణ్యంతో కూడిన తక్కువ ధరలకే మానవ వనరులు అందుబాటులో ఉండడం కలిసివచ్చే అంశాలు అన్నారు. దేశంలో ఈ విధమైన రాష్ట్రం మరెక్కడా లేదని పెట్టుబడిదారులకు వివరించారు.అవుటర్ రింగ్ రోడ్, దీనికి తోడుగా కొత్తగా ఏర్పాటు చేస్తున్న రీజనల్ రింగ్ రోడ్ వల్ల కనెక్టివిటీ పెరుగుతుంది. రీజినల్ రింగ్ రోడ్ తరువాత రాష్ట్రంలోని ప్రధాన జిల్లాలు అనుసంధానమవుతాయి, అవుటర్ రింగ్ రోడ్ నుంచి రీజనల్ రింగ్ రోడ్ వరకు 39 రేడియల్ రోడ్ల ప్రణాళిక రూపొందించడం జరిగింది అన్నారు. ఈ 39 రేడియల్ రోడ్ల మధ్య ఫార్మా, ఐటీ, హ్యాండ్లూమ్, ఆగ్రో వంటి పారిశ్రామిక పార్కులు రాబోతున్నాయి అని డిప్యూటీ సీఎం వివరించారు. కేంద్ర విద్యాసంస్థలు, ప్రతిష్టాత్మక మిగతా 2లో..






## దుబాయ్ ఎయిర్ షోలో కుప్పకూలిన 'తేజస్'

### ప్రదర్శన సమయంలో దుర్ఘటన.. ప్రమాదంలో మృతి చెందిన పైలట్

యూఏఈ(జనంసాక్షి):దుబాయ్ ఎయిర్ షోలో ప్రమాదం జరిగింది. శుక్రవారం దుబాయ్‌లో జరిగిన ఎయిర్‌షోలో ప్రదర్శన సందర్భంగా భారత్ తేజస్ యుద్ధ విమానం కుప్పకూలింది.ఈ ఘటనలో పైలట్ మృతిచెందారు.భారత్ ఎరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ,హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్‌లు సంయుక్తంగా రూపొందించిన ఈ తేజస్ యుద్ధవిమానం భారత కాలమాన ప్రకారం మధ్యాహ్నం 2:10 గంటల ప్రాంతంలో ఎయిర్ షోలో కూలింది. యుద్ధ విమానం కూలిన తర్వాత ఆ ప్రాంతమంతా దట్టమైన పొగలు అలుముకున్నాయి. ఈ ప్రమాదానికి కారణం సాంకేతిక లోపమా? లేదంటే పైలెట్ తప్పిదమా? అన్నది తెలియాల్సి ఉండగా.. మిగతా 2లో..

# మిస్ యూనివర్స్‌గా ఫాతిమా బాష్

స్టిఫానీ అబాసలీ నిలిచారు. మెక్సికోలోని శాంటియాగో డి తెపా ప్రాంతానికి చెందిన ఫాతిమా.. ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సు చేశారు. స్కూల్‌లో చదువుతున్నప్పుడు డిస్లెక్సియా, హైపర్‌యాక్టివిటీ డిజార్డర్‌తో బాధ పడినట్లు ఫాతిమా గతంలో తెలిపారు. వాటిని దాటుకొని అందాల పోటీలకు ప్రాతినిధ్యం వహించడం గర్వంగా ఉందన్నారు. ఈ ఏడాది సెప్టెంబరులో జరిగిన మిస్ యూనివర్స్ మెక్సికో 2025 పోటీల్లో విజేతగా నిలిచారు. ఈ పోటీల్లో భారత్ నుంచి మణికా విశ్వకర్మ ప్రాతినిధ్యం వహించినప్పటికీ.. ఆమె కిరీటం దక్కించుకోలేకపోయారు. రాజస్థాన్‌కు చెందిన మణిక.. స్విమ్‌సూట్ రౌండ్‌తో టాప్ 30 వరకు చేరుకుంది. టాప్ 12లో నిలవలేకపోవడంతో ఈ ఏడాది భారత్‌కు అందాల కిరీటం చేజారింది. ఇక, మిస్ యూనివర్స్ పోటీల్లో మన బ్యాడ్మింటన్ స్టార్ సైనా నెహ్వాల్.. న్యాయనిర్ణేతల్లో ఒకరిగా ఉండటం విశేషం. మిస్ యూనివర్స్ విజేతకు నగదు బహుమతి ఎంతనే వివరాలను ఆర్గనైజేషన్ వెల్లడించలేదు. అయితే, విశ్వసుందరి కిరీటం దక్కిన వారికి 2,50,000 డాలర్ల ప్రైజ్ మనీ ఇస్తారని పలు కథనాలు వెల్లడించాయి. దీంతో పాటు నెల నెలా 50వేల డాలర్ల వేతనం కూడా అందుతుంది. ఇక, అందాల రాణి ధరించే కిరీటం ధర 5 మిలియన్ డాలర్లకు (దాదాపు రూ.44కోట్లు) పైనే ఉంటుంది. విశ్వసుందరికి న్యూయార్క్ నగరంలో మిస్ యూనివర్స్ అపార్ట్‌మెంట్స్‌లో సంవత్సరం పాటు ఉచిత నివాస సౌకర్యం కల్పిస్తారు. మిస్ యూనివర్స్ ఆర్గనైజేషన్ విజేతకు ప్రొఫెషనల్ మేకప్ ఆర్టిస్ట్, సహాయకులతో కూడిన బృందాన్ని ఉచితంగా నియమిస్తుంది. కిరీటం సొంతం చేసుకున్నవారు మిస్ యూనివర్స్ ఆర్గనైజేషన్‌కు సంవత్సరం పాటు చీఫ్ అంబాసిడర్‌గా కొనసాగుతారు. ఈ క్రమంలో కొన్ని బాధ్యతలను నిర్వర్తించాల్సిన అవసరం ఉంటుంది. దానిలోభాగంగా సంస్థ నిర్వహించే సామాజిక కార్యక్రమాలు, పార్టీలు, ప్రెస్ కాన్ఫరెన్సులకు హాజరవ్వాల్సి ఉంటుంది. విశ్వసుందరిగా నిలిచినవారు సంవత్సరం పాటు ఉచితంగా ప్రపంచమంతా చుట్టి రావచ్చు. ఈ సమయంలో హెూటల్, రెస్టరంట్ల ఖర్చులను కూడా ఆ సంస్థే భరిస్తుంటుంది.

అవమానపడిన చోటే అందాల రాణిగా..

థాయ్‌లాండ్‌లో జరిగిన 74వ మిస్ యూనివర్స్ పోటీల్లో ఫాతిమా బాష్‌ను అందాల కిరీటం వరించింది. ఈ పోటీలు ప్రారంభమైనప్పటినుంచే ఆమె పేరు మీడియాలో చక్కర్లు కొట్టింది. థాయ్‌లాండ్ అధికారికి, ఈ భామకు మధ్య జరిగిన వాగ్వాదం ఫేస్‌బుక్‌లో లైవ్‌స్ట్రీమ్ అయి, చివరకు బహిరంగ క్షమాణలకు దారితీసింది. ఆ సమయంలో ఫాతిమా తన గళాన్ని బలంగా వినిపించారు. అలాగే మిస్ యూనివర్స్ ఫైనల్లోనూ మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లు, మార్పులను ప్రస్తావించి జడ్జిల మనసు దోచుకున్నారు. అసలేం జరిగిందంటే..? మిస్ యూనివర్స్ పోటీల్లో మిస్ మెక్సికో ఫాతిమా ఒక షూట్‌కు హాజరుకాలేదు మిస్ యూనివర్స్ థాయ్‌లాండ్ నేషనల్ డైరెక్టర్, మిస్ యూనివర్స్ ఆర్గనైజేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నవాత్ ఆమె గైర్హాజరుపై ప్రశ్నించారు. తెలివితక్కువ వ్యక్తి అనే అర్థం వచ్చేలా ఆమెను నిందించారు. దానికి ఆమె దీటుగా బదులిచ్చారు. "మీరు మమ్మల్ని గౌరవించినట్లే మేము మిమ్మల్ని గౌరవిస్తాం. ఇక్కడ నేను నా దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్నాను. నా దేశ సంస్థతో మీకు ఏదైనా సమస్య ఉంటే అందులోకి నన్ను లాగకండి" అని తీవ్రంగా స్పందించారు. "తొలుత నా మాట విని, తర్వాత వాదించండి" అంటూ నవాత్ బదులిచ్చారు. ఇలా ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ఈ వ్యవహారం ఫేస్‌బుక్‌లో లైవ్ స్ట్రీమింగ్ కావడంతో నెట్టింట్లో వైరల్ అయింది. ఆ వ్యవహారాన్ని తీవ్రంగా ఖండించిన ఫాతిమా, మరికొందరు అందాల తారలు వేదిక నుంచి వాకౌట్ చేశారు. తర్వాత ఆమె బయటకు వచ్చి మీడియా ముందు తన అసహనాన్ని వెళ్లగక్కారు. "మీ డైరెక్టర్ గౌరవంగా వ్యవహరించలేదు. మనమంతా సాధికారత కలిగిన మహిళలం. ఇది మన గళాన్ని వినిపించే వేదిక" అని స్పష్టంచేశారు. "మనకు అణచివేత ఎదురైనప్పుడు మనం గట్టిగా సమాధానం ఇవ్వాలి. అందుకు ఫాతిమా ఒక ఉదాహరణగా నిలిచారు" అని మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా కూడా కొనియాడారు. ఈ పరిణామాల వేళ నవాత్‌పై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. దాంతో బహిరంగా క్షమాపణలు చెప్పాల్సివచ్చింది. ఇక, మిస్ యూనివర్స్ ఆర్గనైజేషన్ కూడా స్పందించింది. ఈ ఘటనను ఖండిస్తూ ఓ ప్రకటన విడుదల చేసింది

ఎవరీ ఫాతిమా..?

25 ఏళ్ల ఫాతిమా మెక్సికో మోడల్. ఫ్యాషన్ డిజైనింగ్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. ఈ సెప్టెంబర్‌లో మిస్ యూనివర్స్ మెక్సికోను దక్కించుకున్నారు. ఈ ప్రయాణంలో ఆమె ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నారు. చిన్నప్పుడు డిస్లెక్సియా, హైపర్ యాక్టివిటీ వంటి సమస్యలతో ఇబ్బంది పడేవారు. దాంతో చదువుకునే రోజుల్లో తోటి పిల్లల నుంచి హేళనలు ఎదురయ్యాయి. ఇవన్నీ తనను సేవామార్గం వైపు మళ్లించాయని ఓ సందర్భంలో వెల్లడించారు. ఈ ఆధునిక యుగంలో ఒక మహిళగా మీరు ఎదుర్కొంటున్న సవాళ్లు ఏంటి..? మహిళలకు సురక్షితమైన వాతావరణాన్ని సృష్టించేందుకు మీరు ఈ కిరీటాన్ని ఎలా ఉపయోగిస్తారు..? అని తుది రౌండ్‌లో జడ్జిలు పశ్నించారు. అందుకు ఫాతిమా దృఢంగా సమాధానం చెప్పారు. "భద్రత, సమాన అవకాశాల విషయంలో నేటికీ మహిళలు ఎన్నో అడ్డంకులు ఎదుర్కొంటున్నారు. అలా అని నేటితరం తమ భావాలను వ్యక్తం చేసేందుకు ఏమాత్రం వెనుకాడదు. మార్పు కోరుకునే ధైర్యాన్ని కలిగిఉన్నారు. మా గళాన్ని వినిపించేందుకు, మార్పు కోసం ఇక్కడ నిల్చొని ఉన్నాం. కలిసికట్టుగా చరిత్ర సృష్టిస్తాం" అని ఆమె చెప్పిన సమాధానం న్యాయనిర్ణేతలను మెప్పించింది. ఆశ్చర్యం, ఆనందంతో నిండిన ఉద్విగ్న క్షణాల మధ్య కిరీటాన్ని సొంతం చేసుకుందీ మెక్సికో భామ

## దక్షిణాఫ్రికా చేరుకున్న మోదీ..

### జీ20 సమావేశంలో పాల్గొననున్న ప్రధాని

**జోహన్నెస్‌బర్గ్(జనంసాక్షి):** ప్రధాని నరేంద్ర మోదీ దక్షిణాఫ్రికా చేరుకున్నారు. జీ20 వార్షిక సమావేశం నిమిత్తం ఆయన ఈ పర్యటనకు వెళ్లారు. ఈ ఏడాది సమావేశం దక్షిణాఫ్రికా అధ్యక్షతన జరుగుతోంది. వాటర్‌క్లూఫ్ ఎయిర్‌ఫోర్స్ బేస్‌లో దిగిన ప్రధాని మోదీకి దక్షిణాఫ్రికా అధికారులు సంప్రదాయ పద్ధతిలో ఘనంగా స్వాగతం పలికారు. స్థానిక సాంస్కృతిక కళా ప్రదర్శనలతో ఆహ్వానించారు. "జీ20 సమావేశం (%+20 ౦బఎఎౠ%) కోసం జోహన్నెస్‌బర్గ్‌కు చేరుకున్నాను. కీలక అంశాలపై ప్రపంచాధినేతలతో చర్చించేందుకు వేచి చూస్తున్నాను. వివిధ దేశాలతో సహకారాన్ని పెంపొందించుకోవడం, అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం, తద్వారా యావత్ ప్రజానీకానికి మెరుగైన భవిష్యత్తును అందించడమే లక్ష్యం" అని మోదీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఆఫ్రికాలో జరుగుతున్న మొదటి జీ20 సమావేశం ఇది. 2023లో భారత అధ్యక్షతన జరిగిన సమ్మిట్‌లోనే ఆఫ్రికన్ యూనియన్‌కు జీ20 కూటమిలో సభ్యత్వం లభించింది. ఈ సమావేశం జరుగుతున్న సమయంలోనే మోదీ పలువురు ప్రపంచాధినేతలతో ద్వైపాక్షిక చర్చలు కూడా జరపనున్నారు. భారత్, బ్రెజిల్, దక్షిణాఫ్రికాతో కూడిన ఐబీఎస్ఏ కూటమి ఆరో త్రైపాక్షిక సమావేశంలోనూ మోదీ పాల్గొననున్నారు. ప్రవాస భారతీయులనూ పలకరించనున్నారు. ఈ జీ20 సమ్మిట్‌కు అమెరికా అధ్యక్షుడు ట్రంప్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ హాజరు కావడం లేదు.

hmda
హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ
ఆఫీస్ ఆఫ్ ది ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్
5వ అంతస్థు వెస్ట్‌వింగ్, స్వర్ణజయంతి కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్ 500038
ఈ ప్రొక్యూర్‌మెంట్ షార్ట్ టెండర్ నోటీసు
NIT NO. HMDA/DEV/EE(Div-V)/05/2025-26 తేది: 21.11.2025
ఈ క్రింది పనులకు అర్హత కలిగిన కాంట్రాక్టర్ల నుండి ఈ-ప్రొక్యూర్‌మెంట్ కోరడమైనది. **పనిపేరు:** శేరిలింగంపల్లి జోన్ వద్ద రామచంద్రాపురం డివిజన్, కాకతీయనగర్ కాలనీలోని థీమ్ పార్కు వద్ద ఈపీడీఎం కలిగిన ఓపెన్ జిమ్ మరియు చిన్నపిల్లల ఆట పరికరాలు సమకూర్చుట. టెండరు **ఇన్వైటింగ్ అథారిటీ: ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ డివిజన్-V , హెచ్ఎండీఏ.**
బిడ్ దాఖలుకు చివరితేది: 25.11.2025 సాయంత్రం 4.30 గంటలకు. మిగతా వివరాలకు **https://tender.telangana.gov.in** వెబ్‌సైట్‌లో చూడగలరు.
సం/-
ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్
డివిజన్- V , హెచ్ఎండీఏ.
DIPR No.11135-PP/CL/ADVT/1/2025-26

# రిజర్వేషన్లపై డెడికేటెడ్ కమిషన్ నివేదికకు కేబినెట్ ఆమోదం

కూడా పంచాయతీ ఎన్నికల నిర్వహణకు వేగంగా ఏర్పాట్లు చేస్తోంది. ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేస్తే ఈ నెల 24న హైకోర్టులో విచారణ పూర్తికాగానే అదే రోజు లేదా మరుసటి రోజు షెడ్యూల్ ప్రకటించాలని ఎస్ఈసీ భావిస్తోంది. 3 విడతల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించేలా రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రణాళిక సిద్ధం చేసింది. డిసెంబరు 17 వరకు వార్డు సభ్యులు, సర్పంచ్‌ల ఎన్నికలు పూర్తి చేసేలా కసరత్తు చేస్తోంది. రాష్ట్రంలో 12 వేల 733 పంచాయతీలు, లక్షా 12 వేల 288 వార్డులు ఉన్నాయి. మధ్యాహ్నం వరకు పోలింగ్ నిర్వహించి, అదేరోజున ఫలితాలు ప్రకటించేలా ఎస్ఈసీ ఏర్పాట్లు చేస్తోంది. కాగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణికుముదినీ గురువారం ఉన్నతాధికారులు, కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పంచాయతీ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఓటర్ జాబితాలో తప్పులను సరిదిద్దే ప్రక్రియ గురువారం ప్రారంభమైంది. ఈ నెల 23న ఓటర్ల తుది జాబితా ప్రచురించనున్నారు. బ్యాలెట్ బాక్సులు, ఇంకు తదితర ఎన్నికల సామగ్రిని ఇది వరకే ఎన్నికల సంఘం సేకరించింది. బీసీ రిజర్వేషన్లపై కోర్టులో వివాదం తేలిన తర్వాతే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరపాలని మంత్రివర్గం నిర్ణయించింది.

## దుబాయ్ ఎయిర్ షోలో కుప్పకూలిన 'తేజస్'

దుబాయ్ ఎయిర్ షోలో తేజస్ యుద్ధ విమానం కూలిపోయిన ఘటనలో పైలట్ మృతి చెందినట్లు దుబాయ్ మీడియా కార్యాలయం ధృవీకరించింది. రెస్క్యూ ఆపరేషన్లు వెంటనే ప్రారంభమయ్యాయి, ప్రదర్శన తాత్కాలికంగా నిలిపివేయబడింది మరియు సందర్శకులను అది కలిగించిన అంతరాయం తర్వాత ప్రదర్శన ప్రాంతానికి తిరిగి రావాలని ఆదేశించారు. ఈ సంవత్సరం నవంబర్ 17 న ప్రారంభమైన మరియు నవంబర్ 24 వరకు కొనసాగే ప్రపంచంలోని అతిపెద్ద ఎయిర్ షోలలో ఒకటైన దుబాయ్ ఎయిర్ షో, 1,500 మందికి పైగా ఎగ్జిబిటర్లను ఒకచోట చేర్చింది.

## 32 మంది ఐపీఎస్‌ల బదిలీ

డీసీపీగా రూపేశ్, మహబూబాబాద్ ఎస్పీగా శబరీశ్, ములుగు ఎస్పీగా సుధీర్, కుమురం భీం ఆసిఫాబాద్ ఎస్పీగా నితికా పంత్, టీఎస్ఎస్‌పీ ఆదిలాబాద్ రెండో బెటాలియన్ కమాండెంట్‌గా కాంతిలాల్ సుభాశ్, హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ డీసీపీగా గైక్వాడ్ వైభవ, జయశంకర్ భూపాలపల్లి ఎస్పీగా సిరిశెట్టి సంకేత్, మల్కాజిగిరి డీసీపీగా శ్రీధర్, వనపర్తి ఎస్పీగా సునీత తదితరులు బదిలీ అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## సిద్ధరామయ్యే ఐదేళ్లు సీఎం

మేమంతా అభినందనలు తెలియజేస్తున్నాం. ఆయనతో కలిసి పనిచేస్తాం. సీఎం అయినా.. నేనైనా పదే పదే చెప్పేది ఒక్కటే.. హైకమాండ్ ఆదేశాలకు మేం కట్టుబడి ఉంటాం" అని డీకే శివకుమార్ తన పోస్టులో రాసుకొచ్చారు. 2023లో జరిగిన కర్ణాటక విధానసభ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్.. గద్దెనెక్కిన నాటి నుంచీ రెండున్నరేళ్ల తర్వాత అధికార పంపిణీ ఉంటుందని ప్రచారంలో ఉంది. గురువారంతో సిద్ధరామయ్య నేతృత్వంలోని సర్కారుకు రెండున్నరేళ్లు నిండాయి. దీంతో రాజకీయం వేడెక్కింది. సిద్ధరామయ్య, డీకే శివకుమార్ మద్దతుదారులు ఒక్కొక్కరుగా దిల్లీకి వెళ్లడంతో ఈ ప్రచారం మరింత జోరందుకుంది. సీఎంగా శివకుమార్‌ను పగ్గాలు ఇవ్వాలని ఆయన మద్దతుదారులు హైకమాండ్‌ను అభ్యర్థించినట్లు కూడా వార్తలు వచ్చాయి. అయితే, అధికార పంపిణీ అంశాన్ని మొదటి నుంచీ తోసిపుచ్చుతున్న సిద్ధరామయ్య.. ఐదేళ్లూ తానే సీఎంగా ఉంటానని పలుమార్లు బహిరంగంగానే చెప్పారు. ఎమ్మెల్యేల్లో అత్యధికుల మద్దతు తనకే ఉందని అన్నారు. ఈ క్రమంలోనే ఇటీవల దిల్లీ వెళ్లిన సిద్ధరామయ్య.. లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేలతో వేర్వేరుగా సమావేశమై మంత్రివర్గ విస్తరణకు అవకాశం ఇవ్వాలని కోరారు. క్యాబినెట్‌లో మార్పులు చేస్తే అసంతృప్తులను బుజ్జగించొచ్చని సీఎం భావించారు. ఇందుకు హైకమాండ్ నుంచి కూడా అంగీకారం లభించినట్లు సమాచారం.



## రాష్ట్రంలో భారీ భూ కుంభకోణం



నిబంధన చేర్చామని కేటీఆర్ తెలిపారు. భూములు వేరేవాళ్లకు అమ్ముకుంటే రెండు వందల శాతం చెల్లించాలని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలు పట్టించుకోకుండానే భూ కేటాయింపులు చేసిందని విమర్శించారు. 30 శాతం చెల్లిస్తే రెగ్యులర్ చేస్తామని ఉత్తర్వులు ఇచ్చారని ఆరోపించారు. ఇకపోతే రేవంత్ రెడ్డి నన్ను అరెస్టు చేసే ధైర్యం చేయరు. ఈ ఫార్ములా రేస్ కేసులో ఏమీ లేదని రేవంత్ రెడ్డికి కూడా తెలుసు. ఏ తప్పు చేయలేదు.. లై డిటెక్టర్ టెస్టుకైనా సిద్ధమే అని కేటీఆర్ పేర్కొన్నారు. కడియం శ్రీహరిని కాపాడేందుకు దానం నాగేందర్‌తో రాజీనామా చేయించే ప్రయత్నం చేస్తున్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడితే ప్రభుత్వం పరువు పోతుందని ముందుగానే ఎమ్మెల్యేలచే రాజీనామా చేయించేందుకు సిద్ధమవుతున్నారు. ముందుగా జీహెచ్ఎంసీ ఎన్నికలు వస్తాయి. ఆ తర్వాత ఉప ఎన్నికలు వస్తాయి అని కేటీఆర్ పేర్కొన్నారు.

### అసత్య ప్రచారం ఆపండి

పరిశ్రమలకు ఉపయోగపడాలని గ్రిడ్ పాలసీ తీసుకున్నారని అనుకున్నాం. పారిశ్రామిక వేత్తలను ఇబ్బంది పెట్టకూడదు. పెట్టుబడులు రావాలని రాయితీలతో కూడిన పాలసీలు తీసుకుంటాం. కొన్ని రాష్ట్రాల్లో 99 పైసలకే భూములు ఇస్తున్నారు. పెట్టుబడులు రావాలి, ఉపాధి పెంచాలి అనేది మా లక్ష్యం. ఫ్రీహోల్డ్ ల్యాండ్ ఉన్నవారు పాలసీ ద్వారా అవకాశం ఉంటే దరఖాస్తు చేసుకుంటారని అన్నారు. భారత రాష్ట్ర సమితి నేతలు అభూత కల్పనలతో రాష్ట్ర ప్రజలకు సత్యదూరమైన మాటలు చెబుతున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటమి తర్వాత ఆ పార్టీ నేతలకు పగలే చుక్కలు కనిపిస్తున్నాయి. పెట్టుబడులు రాకూడదు, రాష్ట్ర అభివృద్ధి జరగకూడదు అనేది కేటీఆర్ ఆలోచన. ఆధారాలు ఉంటేనే మాట్లాడాలి. కేటీఆర్ కొంత మంది పేర్లు చెప్పారు.. వారు ప్రభుత్వంలో లేరు. ఆధారాలు ఉంటే చెప్పండి.. చర్యలు తీసుకుంటాం అని శ్రీధర్‌బాబు తెలిపారు. రాష్ట్ర ప్రగతిని అడ్డుకునేలా అబద్ధాల ప్రచారం మానుకోవాలన్నారు. గతంలో లాగా అడ్డగోలు నిర్ణయాలు జరగడం లేదన్నారు. స్వలాభం అన్నదానికి వారు హయాంలో తీసుకున్న నిర్ణయాలే నిదర్శనమని శ్రీధర్ బాబు అన్నారు.

## ధరణి పోయి భూమాత వచ్చినా సమస్యలు పరిష్కరించరా?

### సిఎం రేవంత్ రెడ్డి తీరుపై హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్(జనంసాక్షి):** ఒక్క రైతు కూడా భూ సమస్య వల్ల ఆత్మహత్య చేసుకోకూడదు. రైతుల భూమి హక్కులు 100 శాతం కాపాడతాం అని ఎన్నికల ప్రచారంలో అదరగొట్టిన రేవంత్ రెడ్డికి మీ పార్టీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల వద్ద, తహసిల్దార్ కార్యాలయాల వద్ద జరుగుతున్న రైతు ఆత్మహత్యాయత్నాలు కనిపించడం లేదా అని మాజీ మంత్రి హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు. అధికారం లోకి వస్తే 3 నెలల్లో భూమి సమస్యలు పరిష్కరిస్తాం అన్న హామీ ఏమైంది రేవంత్ రెడ్డి అని నిలదీశారు. భూముల రికార్డులు సరిచేస్తాం, రైతుల హక్కులు కాపాడతాం అని చెప్పి మీరు రెండేళ్లుగా కుంటి సాకులు చెబుతూ రిజిస్ట్రేషన్లు చేయకుండా రైతుల జీవితాలతో ఆడుకుంటున్నారని మండిపడ్డారు. రైతు భూమి మీద ఆ రైతుకే హక్కు లేకుండా చేస్తున్న దుర్మార్గ ప్రభుత్వం మీది. ఇది రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ద్రోహం. ఆపదకో, అవసరానికో ఉన్న భూములు అమ్ముకోలేక.. అధిక వడ్డీకి రుణాలు తీసుకోలేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ప్రజా పాలన దరఖాస్తులు ఏమయ్యాయి? రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు ఏమయ్యాయని అన్నారు. ధరణి పేరు మార్చి తెచ్చిన భూ భారతి ఏమైందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 70 వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉంటే మీ ప్రభుత్వం ఏం చేస్తున్నట్లు? నెలల తరబడి రెవెన్యూ ఆఫీసులు, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా రైతులు, ప్రజల సమస్యలు మాత్రం పరిష్కారమవడం లేదు. ఇప్పటికే మీ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాల వల్ల 700 పైగా అన్నదాతలు ప్రాణాలు కోల్పోయారు. రుణమాఫీ కాక, రైతు భరోసా అందక, పంట బోనస్ ఇవ్వక పోవడంతో రైతులు ఆత్మస్థైర్యం కోల్పోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, రెవెన్యూ శాఖ మేలుకుని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, రైతు ఆత్మహత్యలు చేసుకోకుండా చూడాలని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## 29 కార్మిక చట్టాల స్థానంలో.. లేబర్ కోడ్‌లు

**కొత్తగా అమలయ్యే నాలుగు చట్టాలు:**
వేతనాల కోడ్, 2019, పారిశ్రామిక సంబంధాల కోడ్, 2020, సామాజిక భద్రత కోడ్, 2020, వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం, పని ప్రదేశంలో పరిస్థితుల కోడ్, 2020, ఈ కీలక చర్యతో కార్మిక నిబంధనలు, కార్మికుల సంక్షేమం మెరుగవుతుందని ఓ ప్రకటనలో కేంద్రం పేర్కొంది. దేశీయ పరిశ్రమలు బలోపేతం అవుతాయని తెలిపింది. 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్య సాధనలో భాగంగా, మారుతున్న పనితీరుకు అనుగుణంగా శ్రామిక వ్యవస్థను సంసిద్ధం చేయడమే ఈ సంస్కరణల లక్ష్యమని పేర్కొంది. మన దేశంలోని చాలా కార్మిక చట్టాలను 1930ల నుంచి 1950ల మధ్య కాలంలో రూపొందించినట్లు గుర్తుచేసింది. ఆ సమయంలో ఆర్థిక వ్యవస్థ, పని విధానం ఇప్పుడున్న దాని కంటే పూర్తి భిన్నంగా ఉండేవి. ప్రపంచంలోని చాలా దేశాలు ఇప్పటికే తమ చట్టాలను సరళతరం చేసుకుని ఏకీకృతం చేసినప్పటికీ భారత్ మాత్రం 29 పాత చట్టాల్లో ఉన్న సంక్లిష్టమైన, కాలం చెల్లిన నిబంధనలతో కొనసాగుతూ వచ్చినట్లు కేంద్రం అభిప్రాయపడింది. ఈ సంస్కరణలతో ఆ సమస్య తొలగిపోతుందని ధీమా వ్యక్తం చేసింది. కొత్త లేబర్ కోడ్‌లకు సంబంధించిన చట్టానికి 2020లోనే ఆమోదం లభించింది. కానీ, వివిధ రాష్ట్రాలు నిబంధనలను నోటిఫై చేయడంలో ఆలస్యం చేయడంతో అమలు వాయిదా పడుతూ వచ్చింది.

## ఆయుధాగారాలుగా ఆస్పత్రులు

- పిండి మరతో బాంబు తయారీ
- హమాస్ తరహాలో దాడులు..ఆయుధాల సమీకరణ
- ఢిల్లీ పేలుడు విచారణలో విస్తుపోయే వాస్తవాలు

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** ఢిల్లీ పేలుడు ఘటనపై అధికారులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. దర్యాప్తులో భాగంగా అరెస్టయిన టెర్రర్ వైద్యులను విచారిస్తున్నారు. ఈ విచారణలో వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్ కుట్రలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. ఇజ్రాయెల్‌పై 2023 అక్టోబర్ 7న హమాస్ ఉగ్రవాదులు జరిపిన దాడి తరహాలో ఢిల్లీలోని రద్దీ ప్రదేశాల్లో దాడులకు కుట్ర పన్నినట్లు తేలిన విషయం తెలిసిందే. తాజాగా మరో విషయం వెలుగులోకి వచ్చింది. హమాస్ తరహాలోనే ఆయుధాలను దాచేందుకు ఈ వైట్ కాలర్ ఉగ్ర ముఠా ఆసుపత్రులను ఎంచుకున్నట్లు తేలింది. ఇజ్రాయెల్‌తో యుద్ధం సమయంలో గాజాలోని పలు ఆసుపత్రుల కింద హమాస్ స్థావరాలు బయటపడిన సంగతి తెలిసిందే. పెద్ద ఎత్తున పేలుడు పదర్థాలు, ఆయుధాలను ఆసుపత్రుల కింద డంప్ చేసినట్లుగా ఐడీఎఫ్ గుర్తించింది. అదే తరహాలో జమ్ము ఆసుపత్రుల కింద ఆయుధ డంప్‌ను ఏర్పాటు చేసేందుకు వైట్ కాలర్ టెర్రర్ కుట్ర పన్నినట్లు అధికారులు గుర్తించారు. ఢిల్లీ పేలుడు, ఫరీదాబాద్ ఉగ్ర మాడ్యూల్‌తో సంబంధం ఉన్న వైద్యులు మొహమ్మద్ షకీల్, అదీల్ అహ్మద్ రాథర్, షాహీన్ సయీద్‌ను దర్యాప్తు అధికారులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్న విషయం తెలిసిందే.

# హిడ్మాది బూటకపు ఎన్‌కౌంటర్

కొనసాగిస్తున్నారు. నిత్యం హత్యలతో ప్రజలను భయకంపితులను చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఫాసిస్టు ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే ఈ హత్యలను చేస్తున్నది. దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి, కేంద్రకమిటీ సభ్యుడైన కామ్రేడ్ హిడ్మా, అతని సహచరి కామ్రేడ్ రాజే కొద్దిమంది వ్యక్తులతో కలిసి చికిత్స నిమిత్తం విజయవాడకు వెళ్లారు. చికిత్స పొందుతున్న క్రమంలో కొందరు చేసిన ద్రోహం వలన స్పష్టమైన సమాచారం పోలీసులకు చేరింది. కేంద్ర హెూం మినిస్ట్రీ డైరెక్షన్ లో ఆంధ్ర ఎస్ఐబీ నవంబర్ 15వ తేదీన వీరిని తమ అదుపులోకి తీసుకుని లొంగదీసుకోవడానికి ప్రయత్నించి విఫలమై క్రూరంగా హత్య చేసారు. మారెడుమిల్లి అడవుల్లో ఎన్‌కౌంటర్ జరిగిందని, ఆయుధాలు దొరికాయని, ఆరుగురు చనిపోయారని ప్రకటించటం లాంటివన్ని పచ్చి అబద్దాలు. తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించి, ఉద్యమ స్ఫూర్తిని, సిద్ధాంత పటిమను చూపించిన కామ్రేడ్ హిడ్మాకు సీపీఐ (మావోయిస్టు) శిరస్సు వంచి వినమ్రంగా శ్రద్ధాంజలి అర్పిస్తున్నది. చివరి వరకు ఉద్యమంలో కొనసాగి, శత్రువుకు తలవంచకుండా తమ ప్రాణాలర్పించిన కామ్రేడ్ శంకర్ (ఏఓబీ రాష్ట్రకమిటీ సభ్యుడు), కామ్రేడ్ రాజే (రీజినల్ కమిటీ సభ్యురాలు) లకు సీపీఐ (మావోయిస్టు) శిరస్సు వంచి వినమ్రంగా శ్రద్ధాంజలి అర్పిస్తున్నది. కామ్రేడ్ చైతు (పీపీసీఎం), కామ్రేడ్ కమూ (పీపీసీఎం), కామ్రేడ్ మల్లాల్ (పీపీసీఎం), కామ్రేడ్ దేవే (పీఎం) లు తమ కర్తవ్య నిర్వహణలో తమ ఆమూల్యమైన ప్రాణాలను అర్పించి ఉద్యమ స్ఫూర్తిని నిలబెట్టిన వీరికి సీపీఐ (మావోయిస్టు) శిరస్సు వంచి వినమ్రంగా జోహార్లు అర్పిస్తున్నది. వీరు కొనసాగించిన విప్లవ సాంప్రదాయాలను, ఉద్యమ స్ఫూర్తిని నింపుకుని ఉద్యమాన్ని కొనసాగిస్తామని కేంద్రకమిటీ శపథం చేస్తోంది. కామ్రేడ్ హిడ్మా ఛత్తీస్ గఢ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లా, పువ్వర్తి గ్రామంలో 1974 ప్రాంతంలో ఒక పేద ఆదివాసీ కుటుంబంలో జన్మించాడు. చిన్నతనంలో తమ గ్రామంలో 5వ తరగతి వరకు చదివాడు. తమ ప్రాంతంలో ఉద్యమ ప్రభావం పెరుగుతున్న క్రమంలో పార్టీ సంబంధాల్లోకి వచ్చాడు. 1997 డిసెంబర్ లో పూర్తికాలం కార్యకర్తగా భర్తీ అయ్యి, 1998 చివరి వరకు బాసగూడ దళంలో పనిచేసాడు. 1999లో గడ్చిరోలీలో పనిచేసాడు. తరువాత ఒక సంవత్సర కాలం దండకారణ్య ఆయుధ తయారీ విభాగంలో పనిచేసాడు. 2001లో ఏరియా కమిటీ సభ్యుడయ్యి, దక్షిణ బస్తర్ కు వచ్చాడు. 2002లో ఊసూర్ ఎల్డీఎస్ కమాండర్ గాను, కొద్దికాలం కుంట ఎల్డీఎస్ కమాండర్ గాను పనిచేసాడు. 2005లో డివిజనల్ కమిటీ సభ్యుడయ్యాడు. తరువాత కంపెనీ-2లో పీఎల్ కమాండర్ గా పనిచేసాడు. 2006 నుండి 2009 వరకు కంపెనీ-3 కమాండర్ గాను, కార్యదర్శిగాను పనిచేసాడు. 2009 లో బెటాలియన్ ఏర్పడినప్పటి నుండి బెటాలియన్ కమాండర్ గా పనిచేసాడు. 2011లో బీఎన్ కమిటీ కార్యదర్శిగా ఎన్నికయ్యాడు. అదే సంవత్సరం డీకే స్పెషల్ జోనల్ కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యాడు. 2020లో సెక్రటేరియట్ సభ్యుడయ్యాడు. 2024 ఆగస్టులో ఎస్.జెడ్.సీ. కార్యదర్శిగాను, కేంద్రకమిటీ సభ్యుడిగాను ప్రమోట్ అయ్యాడని మావో లేఖలో పేర్కొన్నారు.

## 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీ

విశ్వవిద్యాలయాలు, వందలాది ఇంజనీరింగ్ కళాశాలలు, ప్రతిష్టాత్మక సంస్థలు ఇప్పటికే హైదరాబాద్ కేంద్రంగా ఉన్నాయి అన్ని డిప్యూటీ సీఎం తెలిపారు. ఐటీ, ఫార్మా హబ్ లు ప్రపంచ స్థాయిలో అభివృద్ధి చెందాయి అని తెలిపారు. రాష్ట్రంలో డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా బలంగా ఉంది అన్నారు. రాష్ట్రంలోని పరిశ్రలకు ప్రభుత్వం 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ ను నిరంతరం అందిస్తోంది. అంతేకాక భవిష్యత్ లో విద్యుత్ కొరత లేకుండా చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాము అని డిప్యూటీ సీఎం పెట్టుబడిదారులకు వివరించారు. అందులో భాగంగా గ్రీన్ ఎనర్జీకి దిశగా ప్రభుత్వం ముందుకు వెళుతోంది, కృష్ణ-గోదావరి వంటి జీవనదుల మధ్యలో రాష్ట్రం ఉండడం వల్ల నీటి కొరత లేదు. గృహవినియోగానికే కాకుండా పరిశ్రమల అవసరాలు తీర్చేందుకు కూడా ఇప్పటికే మౌలిక వసతుల కల్పన పూర్తి చేయడం జరిగిందనీ తెలిపారు. తెలంగాణ పోలీస్ దేశంలోనే అత్యుత్తమ పోలీస్ వ్యవస్థలలో ఒకటి. ప్రత్యేకంగా సైబర్ క్రైమ్ విషయంలో తెలంగాణ దేశంలోనే పేరెన్నికగన్నదనీ అనేక బహుమతులు గెల్చుకున్న విషయాన్ని డిప్యూటీ సీఎం వివరించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా అదుపులో ఉంటాయి. రాష్ట్రంలో శాంతి భద్రతల పట్ల పూర్తిస్థాయి నమ్మకం కలగడంతో అంతర్జాతీయ పెట్టుబడిదారులు తెలంగాణలో సురక్షితంగా ఉంటారని ధైర్యంగా చెప్పగలను అని డిప్యూటీ సీఎం అన్నారు. సుమారు 30,000 ఎకరాలలో ఫ్యూచర్ సిటీని రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది, స్కిల్ యూనివర్సిటీ, అంతర్జాతీయ క్రీడా మైదానాలు, ఐటీ, ఏఐ కేంద్రాలు వంటి అన్ని మౌలిక సదుపాయాలు ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందనీ తెలిపారు. ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందర్ పోర్ట్ వరకు గ్రీన్‌ఫీల్డ్ హైవేకు అన్ని అనుమతులు లభించాయి అన్నారు. పారిశ్రామిక



ఎగుమతుల్లో విప్లవాత్మక మార్పులకు ఈ హైవే శ్రీకారం చుట్టనుందనీ తెలిపారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే రహదారుల అభివృద్ధికి మొత్తంగా 89 వేల కోట్లతో ప్రణాళికల రూపొందించగా పెద్ద మొత్తంలో పనులకు అనుమతులు లభించాయి మరికొన్ని ప్రతిపాదనల దశలో ఉన్నాయని డిప్యూటీ సీఎం వివరించారు. ఇప్పటికే రూ.60,799 వేల కోట్ల విలువైన పనులకు అన్ని రకాల అనుమతుల లభించాయి, మరో 28 వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులు కూడా ప్రతిపాదన దశలో ఉన్నాయి అని డిప్యూటీ సీఎం వివరించారు. మొత్తం కలిపి రెండేళ్లలా ఒక లక్ష కోట్ల రూపాయలను రోడ్ల నిర్మాణానికే ఖర్చు చేయబోతున్నాము. అంతర్జాతీయ ప్రమాణాలతో 6, 8 వరుసల రహదారులను నిర్మించబోతున్నాము అన్నార మీ అందరి సహకారంతో తెలంగాణ రైజింగ్ 2047 మరింత గొప్ప విజయంగా నిలవాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఎనర్జీ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, ఇండస్ట్రీస్-ఐటీ ప్రిన్సిపల్ సెక్రెటరీ జయేష్ రంజన్, ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్, ఇండస్ట్రీస్ అండ్ కామర్స్, ఐటీఈ అండ్ సీ స్పెషల్ సెక్రెటరీ సంజయ్ కుమార్ తదితరలు పాల్గొన్నారు.

## వివరణ ఇచ్చేందుకు మరింత సమయం కావాలి

శ్రీహరిలకు శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ మరోసారి నోటీసులు జారీ చేశారు. ఈ నెల 23వ తేదీలోగా సమాధానాలను అఫిడవిట్ రూపంలో స్పీకర్ కార్యాలయంలో అందజేయాలని వాటిలో సూచించారు. గత ఆగస్టులో ఫిర్యాదులొచ్చిన 10 మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు జారీ చేశారు. వారిలో దానం, కడియం మినహా మిగిలిన ఎనిమిది మంది తమ సమాధానాలను అఫిడవిట్ రూపంలో అసెంబ్లీ కార్యదర్శికి దాఖలు చేశారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై తక్షణమే వివరణ ఇవ్వాలని కోరుతూ స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ గురువారం మరోసారి నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను ఎమ్మెల్యే కడియం శ్రీహరి కలిశారు. ఈ నెల 23వ తేదీ లోపు ఫిరాయింపు ఆరోపణలపై వివరణ ఇవ్వాలని నోటీసుల్లో స్పీకర్ పేర్కొన్నారు. దీంతో వివరణ ఇచ్చేందుకు మరింత సమయం కావాలని స్పీకర్‌ను కడియం శ్రీహరి కోరారు. ఢిల్లీ నుండి రాగానే స్పీకర్‌ను దానం నాగేందర్ కలవనున్నారు. దానం నాగేందర్ మరింత సమయం కోరుతాడా లేదా రాజీనామా చేస్తాడా అనే అంశంపై సందిగ్ధత నెలకొంది.



# రవాణా శాఖలో ఎన్ఫోర్స్మెంట్‌ను మరింత కఠినతరం

- రాష్ట్ర స్థాయి ఫ్లైయింగ్ స్క్వాడ్ నిరంతర తనిఖీలు చేపట్టాలి..
- హెవీ వెహికిల్ డ్రైవర్స్ కి పునశ్చరణ ట్రైనింగ్ ఏర్పాటు చేయండి
- వాహనాల్లో ఓవర్ లోడ్ కాకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలి
- రవాణా శాఖ ఉన్నత స్థాయి అధికారుల సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్ (జనంసాక్షి) : రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి కొద్ది రోజులుగా రవాణా శాఖ అమలు చేస్తున్న సంస్కరణలపై మరింత కఠిన తరం చేసేలా రవాణా శాఖ ఉన్నత స్థాయి అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలను పూర్తిగా తగ్గించి మరణాల రేటును నివారించే విధంగా అధికారులు పని చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. ఇందుకోసం ఎన్ఫోర్స్మెంట్ వేగవంతం చేయడానికి ఇటీవల రవాణా శాఖలో 33 జిల్లా స్థాయి బృందాలు, మూడు రాష్ట్రస్థాయి ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేసింది. ఇందులో డిటిసి, ఆర్టిఏ ఇతర అధికారులు నిరంతరం ఇందులో తనిఖీలు చేపడుతున్నారు. తనిఖీలు ఏ బృందం ఎక్కడ చేపడుతుంది అనేదానిపై ముందస్తు సమాచారం లేకుండా ప్రతి రోజు ఉదయం 6 గంటలకి ఆయా బృందాలకు సమాచారం అందించి తనిఖీలు చేపట్టింది. గత 10 రోజుల వ్యవధిలో తనిఖీలు చేపట్టడం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా రోడ్డు నిబంధనలు ఉల్లంఘించిన వారిపైన 4748 కేసులు నమోదు చేయబడ్డాయి. మొత్తం 3420 వాహనాలు సీజ్ చేయబడ్డాయి. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎన్ఫోర్స్మెంట్ బృందాలు మరింత తనిఖీలు ముమ్మరం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారుల ఆదేశించారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు ఓవర్ లోడ్ వల్లే అధికంగా జరుగుతుండడంతో దాని మీద ఎక్కువగా దృష్టి సారించారు. ఓవర్ లోడ్ అయిన వాహనాలు సీజ్ చేయడంతో పాటు, రెండోసారి ఓవర్ లోడ్ తో వాహనం పట్టుబడితే ఆ వాహనం పర్మిట్ రద్దు చేయడంతో పాటు, వాహనం నడుపుతున్న డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్ కూడా రద్దు చేసేలా చర్యలు తీసుకోనున్నారు . అయితే ఓవర్ లోడ్ పై మైనింగ్ శాఖతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడైతే వాహనాల లోడింగ్ జరుగుతుందో అక్కడే నివారించేలా చర్యలు తీసుకోవాలన్నారు. హెవీ వెహికల్ డ్రైవర్ కి లైసెన్సు రెన్యువల్ సమయంలో పునఃశ్చరణ తరగతులు ఏర్పాటు చేసేలా కార్యాచరణ తీసుకోవాలని సూచించారు. రోడ్డు నిబంధనలు అతిక్రమిస్తున్న సమాచారాన్ని ప్రజల నుండి సమాచారం వచ్చిన రవాణా శాఖ అధికారులు వెంటనే స్పందించాలని ఆదేశించారు. గత సంవత్సరం నిర్వహించిన రోడ్డు భద్రత మాసోత్సవం మంచి ఫలితాలు ఇచ్చిందని ఈ సారి జనవరిలో జరిగే రోడ్డు భద్రత మాసోత్సవాలపై ఇప్పటినుంచే కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఇందులో విద్యార్థులు, డ్రైవర్లు, కార్మికులు, పోలీసులు, అధికారులు భాగస్వామ్యం ఉండేలా ఇప్పటి నుండి అవగాహన కల్పించాలని తెలిపారు. పాఠశాల నుండి కాలేజీ వరకు వ్యాసరచన పోటీలు, రోడ్డు నిబంధన పై నాటకాలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఇందులో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఉండేలా చేసి ప్రమాదాలు తగ్గించి మరణాల రేటు నివారించేలా కార్యాచరణ తీసుకోవాలని రవాణాశాఖ అధికారులను ఆదేశించారు. రవాణా శాఖలో పెండింగ్ లో ఉన్న ఖాళీల భర్తీ చేయడంతో పాటు , ప్రమోషన్లు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పది రోజులకు ఒకసారి ఎన్ఫోర్స్మెంట్ పై సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని ఆదేశించారు. సమీక్ష సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ఆర్టీసీ ఎండి నాగిరెడ్డి , రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి , జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్లు రమేష్, చంద్రశేఖర్ గౌడ్, శివ లింగయ్య లు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ హయాంలో ఫామ్‌హౌజ్ పాలన

- పచ్చకామెర్లు సోకిన వ్యక్తి కెటిఆర్
- ఘాటుగా విమర్శించిన ఎంపి చామల



హైదరాబాద్, నవంబర్21 (జనంసాక్షి) : పచ్చ కామెర్లు వచ్చిన వారికి లోకం అంతా పచ్చగానే కనపడుతోందని.. కేటీఆర్‌కి కూడా అలాగే ఉందని మాజీ మంత్రి కేటీఆర్ కి కాంగ్రెస్ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో ఫాం హౌస్ పాలన తప్పా.. ప్రజాపాలన ఎక్కడా చేయలేదని మండిపడ్డారు. తమ ప్రభుత్వంలో కేబినెట్‌లో అన్ని నిర్ణయాలు జరుగుతాయని కేటీఆర్ గతంలో ఒప్పుకున్నారని గుర్తుచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబాన్ని విమర్శించడమే కేటీఆర్ పనిగా పెట్టుకున్నారని ధ్వజమెత్తారు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి. రేవంత్‌రెడ్డి కుటుంబంలో ఎంతమంది తమ ప్రభుత్వంలో ఉన్నారో కేటీఆర్ చెప్పాలని సవాల్ విసిరారు. కేటీఆర్ లాగా ఇంట్లో ఉన్నోళ్లందరికీ రాజకీయ పదవులను తమ ప్రభుత్వంలో ఇవ్వలేదని స్పష్టం చేశారు. కేటీఆర్ పదేళ్లు ఏం చేశారని, తెలంగాణకు తీసుకువచ్చిన పెట్టుబడులు ఏమయ్యాయని ప్రశ్నల వర్షం కురిపించారు. కేటీఆర్ అండ్ కో తెలంగాణకు మంచి చేయరని... తాము చేస్తుంటే అడ్డు కుంటున్నారని ధ్వజమెత్తారు. వ్యాపార వేత్తలను కేటీఆర్ బెదిరించారని ఆరోపించారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ని ఓడగొట్టినా కేటీఆర్‌కు బుద్ధి మారలేదని ఎద్దేవా చేశారు. చివరికి జూబ్లీహిల్స్‌లో ఓడగొట్టినా కేటీఆర్ మారడం లేదని విమర్శలు చేశారు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి. ఒక ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలిస్తేనే మాజీ మంత్రి కేటీఆర్ తట్టుకోలేక పోతున్నారని ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ విమర్శించారు. ఇంకో రెండు ఉప ఎన్నికలు వస్తే కేటీఆర్ అమెరికా పారిపోతారని ఎద్దేవా చేశారు. నేతలు ఎవరైనా తప్పు చేస్తే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి దమ్ము, ధైర్యం ఏంటో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో చూపెట్టారని తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఓటమికి బాధ్యత వహిస్తూ కేటీఆర్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవికి రాజీనామా చేయాలని సవాల్ విసిరారు. జైలుకు పోవాలనే ఉత్సాహం కేటీఆర్‌కు ఎక్కువగా ఉందని సెటైర్లు గుప్పించారు. ఐదేళ్లు అడ్డగోలుగా దోచుకున్న సొమ్ముతో కేటీఆర్ విర్రవీగుతున్నారని మండిపడ్డారు. రూ. 55 కోట్ల విలువ చేసే 20 ఎకరాల భూమిని సిరిసిల్ల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడికి కేటీఆర్ కట్టబెట్టారని ఆరోపించారు. ఫార్ములా ఈ కారు రేసు కేసు గురించి కేటీఆర్ ప్రెస్‌మీట్‌లో ఒకలా, కోర్టులో మరొకలా చెబుతున్నారని ఎద్దేవా చేశారు. జాతిపితలా కేటీఆర్ బిల్డప్ ఇస్తున్నారని దెప్పిపొడిచారు. కేటీఆర్ ఆరోపణలపై తమ ప్రభుత్వం లెక్కలతో సహా బయటపెట్టిందని స్పష్టం చేశారు. కవిత ఆరోపణలపై కేటీఆర్, హరీశ్‌రావు వెంటనే స్పందించాలని ఛాలెంజ్ చేశారు. కేటీఆర్ పైకి మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూనే.. మరోవైపు అరెస్ట్ కాకుండా కోర్టు మెట్లు ఎక్కుతున్నారని ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ ఎద్దేవా చేశారు.

# ఐజేయూ కోశాధికారిగా ఆస్కాని



హైదరాబాద్ (జనంసాక్షి) : ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ వర్కింగ్ కమిటీ అధ్యక్షులుగా గీతార్థ పాఠక్,ప్రధాన కార్యదర్శిగా వినోద్ కుమార్ కోహ్లీ, కోశాధికారిగా తెలంగాణ ప్రాంతానికి చెందిన టియుడబ్ల్యూజె ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ ఎన్నికయ్యారు. సభ్యులుగా జమ్మూ కాశ్మీర్ నుండి ఇంతియాజ్ అహ్మద్ బజాజ్,అస్సాం నుండి సుమన్ సుల్తానా అహ్మద్,ఛత్తీస్గఢ్ నుండి నిజామ్, త్రిపుర నుండి సంతోష్ గోపి, మహారాష్ట్ర నుండి హేమంత్ ఎస్ సామంత్, అస్సాం నుండి జీతూ కళాతా లు ఎన్నికయ్యారు.

**జాతీయ స్థాయిలో ఐక్య కార్యాచరణ: ఐజేయు**

జాతీయ స్థాయిలో జర్నలిస్టుల సమస్యలపై ఐక్య కార్యాచరణతో ముందుకు సాగాలని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు అభిప్రాయపడ్డారు. చందేఘర్ కేంద్రంగా జరిగిన సమావేశంలో ఇప్పటివరకు రెండు గ్రూపులుగా ఉన్న ఐ జె యూ నాయకులు ఒక్కటై భవిష్యత్ కార్యాచరణను ప్రకటించారు. దేశంలో ఇంకో ఇజేయు గ్రూప్ కూడా ఉందని వారు కూడా కలిసి వస్తే సమస్యల పరిష్కారానికి ఉద్యమ కార్యాచరణను వెల్లడిస్తామని తెలిపారు. ఇప్పటివరకు ఒక గ్రూప్ కు అధ్యక్షులుగా కొనసాగుతూ వస్తున్న ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తాజా మాజీ సభ్యులు, చండీఘర్ రాష్ట్రానికి చెందిన వినోద్ కుమార్ కోహ్లీ తో పాటు అస్సాం కు చెందిన మరో గ్రూప్ అధ్యక్షులు గీతార్థ పాఠక్ లు ఇకపై ఒకే వేదికగా పనిచేస్తామని ప్రకటించారు. మాజీ ఐ జె యు అధ్యక్షులు సురేష్ అకౌరీ ,ఢిల్లీ కీ చెందిన ఐ ఎఫ్ జె నాయకురాలు సబీన ఇంద్రజిత్, ఐ జె యు ప్రధాన కార్యదర్శి గా పని చేసిన సబా. నాయకన్ ల సలహాలు తీసుకొని ముందుకు సాగుతామని ప్రకటించారు. ఆరు మాసాల్లో ప్లీనరీ నిర్వహించి ఎన్నికలు జరుపుకోవడానికి గాను ఒక అడహక్ కమిటీ ని వేస్తున్నట్లు తెలిపారు. చీఫ్ రిటర్నింగ్ ఆఫీసర్ గా గుజరాత్ కు చెందిన ప్రజాపతి ని నియమించారు. వివిధ రాష్ట్రాలకు చెందిన వారితో అడహక్ వర్కింగ్ కమిటీని ప్రకటించారు.

# పత్తి, సోయాబీన్ కొనుగోళ్లలో నిర్లక్ష్యం

- అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆందోళన
- జాతీయ రహదారి 44 పై ధర్నా





ఆదిలాబాద్, నవంబర్21 (జనంసాక్షి) : ఆదిలాబాద్ జిల్లాలోని పత్తి ,సోయాబిన్ కొనుగోళ్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న వైఖరిని నిరసిస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. హైదరాబాద్ -నాగపూర్ జాతీయ రహదారి 44 పై నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి రైతులు భారీగా తరలివచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరికి నిరసనగా జాతీయ రహదారిపై బైఠాయించిన రైతులు నిరసన తెలిపారు. పంటల కొనుగోలలో రెండు ప్రభుత్వాలు నిబంధనల పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని నాయకులకు తెలిపారు. సీసీఐ తేమశాతం పేరిట పత్తిని మద్దతు ధరతో కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. రైతులకు మద్దతు ధర లభించకపోవడంతో మధ్య దళారులకు విక్రయించి పత్తి క్వింటాలుకు రూ.1500 చొప్పున నష్టపోతున్నారని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరాకు ఏడు క్వింటాళు మాత్రమే సీసీఐ కొనుగోలు చేస్తుందని, మిగిలిన పత్తిని రైతులు ప్రైవేట్ వ్యాపారులకు విక్రయిస్తున్నారని తెలిపారు. సోయాబీన్ కొనుగోలు సైతం పలు నిబంధనలు అమలు చేస్తున్నారని, వేలిముద్ర తప్పనిసరి చేయడంతో రైతులు పంటను అమ్ముకునే పరిస్థితి లేదని వాపోయారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న సోయాబిన్ పంటను మార్క్ ఫెడ్ కొనుగోలు చేయకపోవడంతో ప్రైవేటు వ్యాపారులకు విక్రయించిన నష్టపోతున్నారని తెలిపారు. పంటల కొనుగోలులో నిబంధనలు ఎత్తివేసే వరకు ఆందోళన నిర్వహించనునట్లు అఖిలపక్షం నాయకులకు తెలిపారు. రైతుల ఆందోళన ఫలితంగా జాతీయ రహదారిపై వాహనాలు ఎక్కడికి అక్కడ నిలిచిపోయాయి.

# మంచిర్యాలలో చికిత్స పొందుతూ పాప మృతి

- డాక్టర్ల నిర్లక్ష్యం అంటున్న పాప బంధువులు
- మాత పిల్లల హాస్పిటల్ ముందు ఆందోళన





మంచిర్యాల ప్రతినిధి, నవంబర్ 21 (జనంసాక్షి) : చికిత్స కోసం తమ పిల్లల్ని, పిల్లల హాస్పిటల్ కు తీసుకు వెళ్తే మళ్లీ సజీవంగా ఇంటికి తీసుకెళ్తామా అనే అనుమానాలు మంచిర్యాల జిల్లా కేంద్రంలో స్థానికంగా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రాఘవేంద్ర హాస్పిటల్ లో వైద్యుల నిర్లక్ష్య మూలంగా బాబు చనిపోయి ఒక్కరోజు గడవకముందే మరో పిల్లల ఆస్పత్రిలో ఓ ఆరేళ్ల పాప చికిత్స పొందుతూ మృతి చెందింది. వేలకు వేలు ఫీజులు తీసుకుంటూ వైద్యం అందించడంలో వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మృతి చెందిన చిన్నారుల తల్లిదండ్రులు, బంధువులు ఆసుపత్రుల ముందు నిరసన వ్యక్తం చేస్తున్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మాత పిల్లల ఆసుపత్రిలో 6 సంవత్సరాల సాహితీ అనే బాలిక చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది. సిబ్బంది నిర్లక్ష్య మూలంగానే పాప మృతి చెందినదని తల్లిదండ్రులు ఆరోపించారు. డాక్టర్లు సరైన వైద్యం అందించలేదని అందుకే తన కూతురు చనిపోయిందని పాప తల్లిదండ్రులు ఆరోపించారు. ఆస్పత్రి ముందు ఆందోళన కార్యక్రమం చేపట్టారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మాత పిల్లల ఆస్పత్రి పై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఇందిరానగర్ స్కూల్ టాప్ 3

- ఇక్కడికి రావాలంటే ఎంతో ఉత్సాహం కలుగుతుంది
- స్కూల్‌లో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించిన హరీష్ రావు



సిద్దిపేట, నవంబర్21 (జనంసాక్షి) : సిద్దిపేట పట్టణంలోని ఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రారంభించారు. రాష్ట్రంలో టాప్ 10 స్కూల్స్‌లో ఇందిరానగర్ టాప్ 3 లో ఉందని హరీశ్‌రావు తెలిపారు. ఇంకొంచెంఫెసిలిటీస్ ఇవ్వగలిగితే ఇంకా ముందుకెళ్తారని అన్నారు. పాఠశాల అభివృద్ధికి ల్యాబ్, డైనింగ్ హాల్ కావాలని అడిగారని.. అవి నెల రోజుల్లోనే అందిస్తానని తెలిపారు. అవసరమైతే తన సొంత డబ్బులతో చేస్తానని.. లోటు మాత్రం రానియ్యనని పేర్కొన్నారు. నేను ఏది చేయాలనుకున్నా కూడా ఫస్ట్ చేయగలిగింది ఇందిరానగర్ స్కూల్‌కు మాత్రమేనని స్పష్టం చేశారు. నేనెప్పుడూ ఈ స్కూల్‌కి వచ్చినా ఒక కొత్త శక్తిగా తిరిగి వెళ్తాను.. ఇది ఒక గొప్ప భావన అని హరీష్ రావు అన్నారు. ఇంత బాగా తీర్చి దిద్దినందుకు, విద్యార్థులను ఇంత బాగా ప్రోత్సహిస్తున్నందుకు ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. చాంపియన్‌షిప్‌లో కెప్టెన్‌గా ఉండటం చాలా గర్వకారణమని పేర్కొన్నారు. ప్రతి మ్యాచ్‌లో రన్నర్ అయ్యాడని.. ప్రతి మ్యాచ్‌లో గోల్ కొట్టి ప్రతిష్ట పెంచాడని. మన స్కూల్ విద్యార్థి ఇంద్రానగర్ విద్యార్థి అని అన్నారు. ఈ సంవత్సరం స్కాలర్‌షిప్‌లో మొత్తం 45 మందికి సీట్లు వస్తే.. సిద్దిపేట నుంచి కేవలం ఇందిరానగర్ నుంచే 16 మందికి సీట్లు వచ్చాయన్నారు. అంటే దాని ముందు టీచర్ మరియు విద్యార్థుల డెడికేషన్ ఉందని తెలిపారు. ఆటో డ్రైవర్ పిల్లలు, ఆటో కార్మికుల పిల్లలు, కూలీల పిల్లలు టాప్‌లో ఉండటం మనకు గర్వకారణమని చెప్పారు.

# కేటీఆర్‌పై రాజకీయ కక్ష సాధింపు సరికాదు


- బీఆర్ఎస్ పార్టీ నేత మేడిపల్లి వివేక్ రెడ్డి



హైదరాబాద్ (జనంసాక్షి) : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై రాజకీయ కక్ష సాధింపు చర్యలు సరికాదని బీఆర్ఎస్ పార్టీ నాయకులు మేడిపల్లి వివేక్ రెడ్డి అన్నారు. ఎలాంటి అవినీతీ జరగని ఫార్ములా ఈ కార్ రేస్ పై విచారణకు గవర్నర్ అనుమతి తెలపడం కాంగ్రెస్, బిజెపి లు కలిసి కుట్రలు చేస్తున్నాయనడానికి నిదర్శనం అని పేర్కొనారు. ఎన్నికల లో ఇచ్చిన హామీలు అమలు చేయలేక ఎన్నికలు వచ్చినపుడు ఇలాంటి కేసుల అంశాన్ని తెరపై కి తెచ్చి రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. హైదరాబాద్‌కు ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకొచ్చిన ఫార్ములా ఈ రేసు కార్యక్రమాన్ని రెండేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం వక్రీకరిస్తూ కేటీఆర్‌ను ఇబ్బందులకు గురిచేయడమే ఏకైక లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల దశలో ఇలాంటి స్వార్థపూరిత రాజకీయాలను తెలంగాణ ప్రజలు గ్రహిస్తున్నారన్నారు. ఇలాంటి బెదిరింపులు, కుట్రలు కేటీఆర్, బీఆర్ఎస్ పార్టీ నాయకుల మనోబలాన్ని ఏమాత్రం దెబ్బతీయవని స్పష్టం చేశారు.

# స్వదేశీ వినియోగం పెరగాలి

- ఆత్మనిర్భర భారత్ వర్క్‌షాపులో రామ్



హైదరాబాద్, నవంబర్21 (జనంసాక్షి) : భారతదేశంలో స్వదేశీ వస్తువుల వినియోగం పెరగాలని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు సూచించారు. ప్రజల ఆలోచనా స్వదేశీ వస్తువులని వినియోగించేలా ఉండాలని కోరారు. భారతదేశం ఇతర దేశాల వస్తువుల మీద ఆధారపడకూడదని ఆత్మనిర్భర్ భారత్‌కు ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారని గుర్తుచేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో ఆత్మనిర్భర్ భారత్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో రామచంద్రరావు, బీజేపీ నేతలు చంద్రశేఖర్ తివారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడారు. యాంటీ ఇండియా ఐడియాలజీ ఉన్నవారికి కాంగ్రెస్ నిన్న ఇందిరా గాంధీ అవార్డులు ఇవ్వడం దుర్మార్గమని మండిపడ్డారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా మనమందరం ముందుకెళ్లాలని సూచించారు. చైనా, అమెరికా తమ ఉత్పత్తులను పెంచి.. ప్రపంచ దేశాలను తమ గుప్పిట్లో పెట్టుకున్నాయని విమర్శించారు. గతంలో మాదిరిగా ఇప్పుడు ఎవరి మీద భారతదేశం ఆధారపడే పరిస్థితి లేదని తెలిపారు. ఆపరేషన్ సింధూర్ స్వదేశీ ఆయుధాలతో జరిగిందని.. అందుకే ఈ ఆపరేషన్ అంత సక్సెస్ అయ్యిందని రామచంద్రరావు పేర్కొన్నారు.

# సమ్మక్క- సారలమ్మ మహా జాతరకు విచ్చేయండి

- రాష్ట్రపతికి ఆహ్వానం అందచేసిన మంత్రి సీతక్క



హైదరాబాద్ (జనంసాక్షి) : జనవరిలో జరిగే సమ్మక్క, సారాలమ్మ మహా జాతరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంత్రి సీతక్క ఆహ్వానం పలికారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆదివాసీ జాతరకు రావాలని ఆహ్వానించారు. తెలంగాణ ప్రభుత్వం, ఆదివాసీ సమాజం తరఫున ఆహ్వానిస్తు న్నట్లు పేర్కొన్నారు. బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో శుక్రవారం జరిగిన భారతీయ కళామహొత్సవ్- 2025 వేదికగా రాష్ట్రపతిని ప్రత్యేకంగా ఆహ్వానించారు. భారతీయ కళామహొత్సవ్-2025 కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం తరుపున పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ది, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు. దేశ వైవిధ్యపు గొప్పదానాన్ని ప్రతిబిం బించేలా ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క గారు మాట్లాడుతూ, భారతీయ కళా, వంటకాల, ప్రజా సంప్రదాయాల వైభవాన్ని ఆరు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు కలిసి అందిస్తున్న ఈ మహొత్సవం 'భిన్నత్వంలో ఏకత్వం' అనే భారత ఆత్మను ప్రతిఫలిస్తుందన్నారు. తెలంగాణ నేలపై జరుగుతున్న ఈ వేడుక.. దేశవ్యాప్తంగా ఉన్న సాంస్కృతిక వైవిధ్యాన్ని ఒకే వేదికపై తీసుకువస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంలో జనవరిలో జరగబోయే సమ్మక్క సారతమ్మ జాతరకు రాష్ట్రపతి ని తెలంగాణ ప్రభుత్వం, ఆదివాసీ సమాజం తరఫున ఆహ్వానించారు. రాష్ట్రపతి మహాజాతరకు విచ్చేస్తే..గిరిజన సమాజానికి మహత్తర ప్రోత్సాహకంగా ఉంటుందని అన్నారు. భారతీయ కళామహొత్సవం ద్వారా భారత దేశం ఒకే స్వరంతో, ఒకే భావంతో ప్రతిధ్వనిస్తోందని సీతక్క పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్రపతి భవన్‌కు, సంబంధిత శాఖలకు మంత్రి అభినందనలు తెలియజేశారు.

# అమెరికా సాంకేతిక విప్లవం - గ్లోబల్ క్యాపిటల్ జానికి నాంది!

యుద్ధానంతర కాలంలో ప్రపంచవ్యాప్తంగా జరిగిన రాజకీయ పరిణామాలు, ఆర్థిక మార్పులు, సాంకేతిక పురోగతులు పెట్టుబడి దారీ వ్యవస్థను అసాధారణమైన మార్గంలో తీర్చిదిద్దాయి. రెండో ప్రపంచ యుద్ధం తరువాత సోషలిస్టు శక్తులు రాజకీయ సైద్ధాంతిక ఆర్థిక రంగాలలో ఊహించని స్థాయిలో ఎదగగా, మరోవైపు పాత యూరప్ సామ్రాజ్యవాద శక్తులు అదుపు కోల్పోయి అమెరికా ఆధిపత్యాన్ని అంగీకరించక తప్పలేదు. ఈ రెండు శీతల ధోరణులు ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై లోతైన ముద్ర మిగిల్చాయి.

1945 నుంచి 1970 వరకు అమెరికా నాయకత్వంలో జరిగిన శాస్త్ర సాంకేతిక విప్లవయిఅంతరిక్ష శాస్త్రం ఎలెక్ట్రానిక్స్ ఆటోమేషన్ పెట్రో-కెమికల్ పరిశ్రమల వ్యాప్తిగ్లోబల్ క్యాపిటలిజాన్ని విశేషంగా విస్తరించిన కాలం. ఈ పురోగతికి సమాంతరంగా సోషలిస్టు ప్రపంచంలో అంతర్గత విభేదాలు ఎక్కువయ్యాయి. అయినప్పటికీ ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థలో ఆర్థిక ధోరణులు మరింత స్పష్టంగా బయటపడ్డాయి.

1970ల నాటికి లెనిన్ వివరించిన "ఫైనాన్స్ క్యాపిటల్" రూపం మరింత గాఢంగా మారింది. బ్యాంకింగ్ మూలధనం పారిశ్రామిక పెట్టుబడితో కలిసిపోవడం భారీ కార్పొరేషన్ల ఎదుగుదలకు దారి తీసింది. 1971లో అమెరికాలో కేవలం 0.5% తయారీ సంస్థలే దేశంలోని అర్ధానికి పైగా ఆస్తులను నియంత్రించడం, 60%కు పైగా లాభాలను స్వాధీనం చేసుకోవడం ఈ ధోరణి తీవ్రమైన ఉదాహరణ. ఇదే ధోరణి ఉపాధి గణాంకాలలోనూ, ఇతర అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాల డేటాలోనూ అచ్చం అలాగే కనిపించింది. యుద్ధానంతర రెండు దశాబ్దాలు విలీనాల వలయంతో పరిశ్రమ గనులు వ్యవసాయ వాణిజ్య రంగాలు భారీ సమ్మేళనాల ఆధీనంలోకి వెళ్ళాయి. మూలధన కేంద్రీకరణ చరిత్రలో



ఎప్పుడూ లేనంత స్థాయికి చేరింది.

గుత్తాధిపత్యం 'పోటీని నశింపజేస్తుంది' అనే రివిజనిస్టు వాదనను లెనిన్ ఇప్పటికే ఖండించిన విషయం ఇక్కడ మరింత స్పష్టమవుతుంది. వాస్తవానికి గుత్తాధిపత్యాల మధ్య పోటీ మరింత తీవ్రమవుతుంది. దేశాల లోపల పెద్ద కార్పొరేషన్లు చిన్న కంపెనీలను కొని వేస్తూ ఆధిపత్యం సాధిస్తాయి. అంతర్జాతీయంగా మార్కెట్ల కోసం ముడిసరకుల కోసం పెట్టుబడుల అవకాశాల కోసం పెట్టుబడిదారుల పోటీ ప్రత్యక్షంగా రాష్ట్ర యంత్రాంగం ద్వారా మద్దతు పొందుతుంది. ఇక్కడ నుండే ఆధునిక పెట్టుబడిదారీ ప్రపంచవ్యవస్థ యొక్క అత్యంత ప్రత్యేక లక్షణం బయల్పడుతుంది ఆర్థిక జీవితంపై అపూర్వమైన రాష్ట్ర జోక్యం. పెట్టుబడిదారీ వర్గం చారిత్రకంగా ఎప్పుడూ రాష్ట్రాన్ని లాభాల భద్రత కోసం పనిలో పెట్టుకుంది. కానీ 1929-39 మహామాంద్యం, కీన్స్ ఆలోచనల ప్రభావం తరువాత ఈ జోక్యం అత్యంత వ్యూహాత్మక ఆర్థిక సాధనంగా మారింది. కార్మికోద్యమం బలపడి, సోషలిజం ప్రత్యామ్నాయంగా ఎదిగిన నేపథ్యంలో, సామూహిక నిరుద్యోగం మాంద్యం వంటి సంక్షోభాలు తిరిగి రాకుండా నివారించడం పెట్టుబడిదారీ దేశాలకు అత్యవసరమైంది. మరోవైపు సోషలిస్టు శక్తులను చుట్టుముట్టేందుకు అమెరికా నాయకత్వంలో సామ్రాజ్యవాద బ్లాక్ నిరంతరంగా రాష్ట్ర వ్యయాలను పెంచాల్సి వచ్చింది.

ఇప్పటికి ఈ ధోరణులు గ్లోబలైజేషన్ రూపంలో మరింత విస్తరించాయి. పెట్టుబడిదారీ కేంద్రీకరణ, కార్పొరేట్ శక్తి పెరుగుదల, రాష్ట్ర ఆర్థిక పాలన వ్యాప్తి, అంతర్జాతీయ పోటీ తీవ్రతుఇవన్నీ ఆధునిక మూలధన వ్యవస్థ స్వభావంగా మారాయి. అభివృద్ధి చెందిన దేశాల నుంచీ వెనుకబడిన పెట్టుబడిదారీ దేశాల వరకు ఈ ధోరణి సర్వసాధారణం.నేటి ప్రపంచంలో రాష్టాలు మరింత పెద్ద కార్పొరేట్ బ్లాక్‌లకు భరోసా కలిగించే విధంగా అప్పు పథకాలు పన్ను రాయితీలు ధర నియంత్రణలు సైనిక వ్యయాలు వాణిజ్య ఒప్పందాలు ఉపయోగిస్తూ ఆర్థిక జీవనాన్ని మార్గనిర్ధేశం చేస్తున్నాయి. దీంతో పెట్టుబడిదారీ వ్యవస్థ స్వరూపం పూర్తిగా రాష్ట్ర ఆధారిత మార్కెట్ ఆర్థికతగా మారింది.ఇలా ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థ శాస్త్ర సాంకేతిక విప్లవాలకూ, కార్పొరేట్ ఏకాధిపత్యాలకూ, భౌగోళిక రాజకీయం మార్పులకూ, రాష్ట్ర ఆధిపత్య ఆర్థిక జోక్యాలకూ లోనై ఒక కొత్త దశలోకి ప్రవేశించింది. ఇది కేవలం ఆర్థిక మార్పు కాదుబీ ప్రపంచ శక్తి సమీకరణాలను మౌలికంగా పునఃవ్యవస్థీకరించే చారిత్రక పరిణామం.



డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి
కాకతీయ విశ్వవిద్యాలయం

# బడుగు గొంతు ఎప్పటికీ నొక్కేయడానికే మోదీ ప్రైవేటీకరణ కుట్ర!

భారత బ్యాంకింగ్ రంగం ఇప్పుడు తన చరిత్రలోనే అత్యంత ప్రమాదకరమైన, అత్యంత నిర్ణయాత్మకమైన దశలో నిలిచింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇటీవలి ప్రకటనలో దేశానికి ప్రపంచ స్థాయి బ్యాంకులు కావాలని, దానికి విలీనాలు, ప్రైవేటీకరణలు అనివార్యమని చెప్పారు. ఈ మాటల వెనుక దాగి ఉన్నది ప్రభుత్వ రంగ బ్యాంకులను క్రమక్రమంగా కార్పొరేట్ దోపిడీకి అప్పగించే దీర్ఘకాలిక కుట్ర మాత్రమే. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో బ్యాంక్ ఆఫ్ ఇండియాను విలీనం చేసి రెండో అతిపెద్ద ప్రభుత్వ బ్యాంకు సృష్టించడం మొదలు పెట్టారు. ఇది కేవలం మొదటి అడుగు మాత్రమే. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్ విలీనం తర్వాత పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూకో బ్యాంక్ వంటి బ్యాంకులను నేరుగా ప్రైవేటు చేతుల్లో పెట్టే ప్రణాళికలు ఇప్పటికే రహస్య గదుల్లో పూర్తి స్థాయిలో సాగుతున్నాయి. ఇప్పటికే 2017 నుంచి 2020 మధ్య జరిగిన విలీనాలతో 27 ప్రభుత్వ బ్యాంకుల సంఖ్య 12కి తగ్గింది. ఇప్పుడు మిగిలిన వాటిని కూడా క్రమంగా తుడిచిపెట్టి దేశ ఆర్థిక రక్తనాళాలను పూర్తిగా కార్పొరేట్ ఆధిపత్యంలోకి తీసుకురావడమే ఈ ప్రభుత్వం యొక్క ఏకైక లక్ష్యంగా కనిపిస్తోంది.

ప్రస్తుతం మిగిలిన పన్నెండు ప్రభుత్వ రంగ బ్యాంకుల మొత్తం ఆస్తులు రూ.171 లక్షల కోట్లు. ఇది దేశ మొత్తం బ్యాంకింగ్ రంగంలో దాదాపు 55 శాతం. ఈ బ్యాంకులు లాభం కోసం పనిచేయడం లేదు, సామాజిక న్యాయం కోసం, దేశ ఆర్థిక సమానత్వం కోసం పనిచేస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో శాఖలు నడపడం, వెనుకబడిన ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలు అందించడం, చిన్న రైతులకు రుణాలు ఇవ్వడం, చిన్న వ్యాపారులకు, మహిళలకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సామాజిక వర్గాలకు ప్రాధాన్యతా రుణాలు అందించడం, ప్రభుత్వ పథకాలను భూమి మీదికి తేవడం, ఆర్థికంగా బలహీనమైన వర్గాలకు ఆర్థిక ఊపిరి అందించడం, ఇవన్నీ ఈ ప్రభుత్వ బ్యాంకులే చేస్తున్నాయి. ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన కింద ఇప్పటివరకు 52.81 కోట్ల ఖాతాలు తెరవగా, వాటిలో 29 కోట్లు మహిళలవి, 35 కోట్లు గ్రామీణ మరియు సెమీ అర్బన్ ప్రాంతాలవి. ముద్రా యోజన కింద 45 కోట్లకు పైగా చిన్న రుణాలు, ప్రధాన మంత్రి ఆవాస్ యోజనలో లక్షలాది గృహ రుణాలు, స్టాండప్ ఇండియా, స్టార్టప్ ఇండియా, పీఎం స్వనిధి వంటి పథకాలు ప్రధానంగా ప్రభుత్వ బ్యాంకుల ద్వారానే అమలవుతున్నాయి. ప్రైవేటు బ్యాంకులు ఎప్పుడూ ఈ బాధ్యతలను తీసుకోలేదు, భవిష్యత్తులో తీసుకోవు కూడా.

కేంద్ర ప్రభుత్వం చెబుతున్న ఒకే ఒక్క వాదన ఏమిటంటే పెద్ద బ్యాంకులు లేకుండా ప్రపంచంతో పోటీ పడలేమని. దీని కోసం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో బ్యాంక్ ఆఫ్ ఇండియా



విలీనం తర్వాత రూ.25.67 లక్షల కోట్ల ఆస్తులతో రెండో అతిపెద్ద ప్రభుత్వ బ్యాంకు తయారవుతుందని చెబుతున్నారు. అదే సమయంలో ప్రభుత్వ బ్యాంకుల్లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి పరిమితిని ఇరవై శాతం నుంచి నలభై తొమ్మిది శాతానికి పెంచే ప్రతిపాదన సిద్ధంగా ఉంది. ప్రైవేటు బ్యాంకుల్లో ఇప్పటికే డెబ్బై నాలుగు శాతం విదేశీ పెట్టుబడికి అనుమతి ఉంది. ఈ మార్పు ద్వారా ప్రభుత్వ వాటా క్రమంగా తగ్గించి, చివరికి పూర్తి ప్రైవేటీకరణకు రోడ్డు వేయడమే నిజమైన లక్ష్యం. ప్రపంచ స్థాయి బ్యాంకులు అనే ముసుగులో కార్పొరేట్ స్నేహితులకు దేశ ఆర్థిక వ్యవస్థను అప్పగించే కుట్ర ఇది.

**అయినా మళ్లీ అదే పొరపాటు ఎందుకు?**

**ప్రైవేటీకరణ జరిగితే ఏమవుతుంది?**

- గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల్లో బ్యాంకు శాఖలు భారీగా మూతపడతాయి
- చిన్న రైతులు, చిన్న వ్యాపారులు, మహిళలు, బలహీన వర్గాలు రుణాలు పొందలేరు
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ప్రాధాన్యతా రుణాలు పూర్తిగా ఆగిపోతాయి
- జన్‌ధన్, ముద్రా, ఆవాస్, స్టాండప్ ఇండియా లాంటి పథకాలు మధ్యలోనే నిలిచిపోతాయి
- లక్షలాది ఉద్యోగులు ఉద్యోగాలు కోల్పోతారు – వీరిలో ఎక్కువమంది రిజర్వేషన్ కోటాలో వచ్చిన బడుగు, బలహీన వర్గాలవారే
- బ్యాంకు ఉద్యోగుల కార్మిక హక్కులు, పెన్షన్ హామీలు దెబ్బతింటాయి

2017 నుంచి 2020 మధ్య జరిగిన పది ప్రభుత్వ బ్యాంకుల విలీనాలు ఏం నేర్పాయి? ఆంధ్ర బ్యాంక్, కార్పొరేషన్ బ్యాంక్‌ను యూనియన్ బ్యాంక్‌లో, ఒరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్, యూనైటెడ్ బ్యాంక్‌ను పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో, సిండికేట్ బ్యాంక్‌ను కెనరా బ్యాంక్‌లో విలీనం చేశారు. ఫలితం ఏమిటి? గ్రామీణ శాఖల సంఖ్య వేగంగా తగ్గిపోయింది, దివాలా రుణాలు మరింత పెరిగాయి, ఉద్యోగులపై ఒత్తిడి పెరిగి సేవల నాణ్యత దిగజారింది, ప్రాధాన్యతా రంగ రుణాలు గణనీయంగా తగ్గాయి, బడుగు బలహీన వర్గాలకు రుణాలు అందడం కష్టమైంది. ఇప్పటికే రుజువైన ఈ పాఠాలను పూర్తిగా కాదని మళ్లీ అదే మార్గంలో అడుగులు వేయడం దేశ ఆర్థిక వ్యవస్థకు ఆత్మహత్యతో సమానం.

ప్రైవేటీకరణ జరిగితే ఏమవుతుంది? గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల్లో బ్యాంకు శాఖలు భారీగా మూతపడతాయి, చిన్న రైతులు, చిన్న వ్యాపారులు, మహిళలు, బలహీన వర్గాలు రుణాలు పొందలేరు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ప్రాధాన్యతా రుణాలు పూర్తిగా ఆగిపోతాయి, జన్‌ధన్, ముద్రా, ఆవాస్, స్టాండప్ ఇండియా, స్వనిధి వంటి పథకాలు మధ్యలోనే నిలిచిపోతాయి, లక్షలాది ఉద్యోగులు ఉద్యోగాలు కోల్పోతారు, వీరిలో ఎక్కువమంది రిజర్వేషన్ కోటాలో వచ్చిన బడుగు బలహీన వర్గాలవారే, బ్యాంకు ఉద్యోగుల కార్మిక హక్కులు, పెన్షన్ హామీలు దెబ్బతింటాయి. బ్యాంకు యూనియన్లు, కార్మిక సంఘాలు గళం విప్పి హెచ్చరిస్తున్నా కేంద్ర ప్రభుత్వం చెవిగొట్టంగా ఉంది.

గడిచిన పదకొండు ఏళ్లలో మోదీ ప్రభుత్వం రూ.11.2 లక్షల కోట్ల పెట్టుబడి వ్యయం చేసిందంటోంది. కానీ ఆ డబ్బు విద్యకు, ఆరోగ్యానికి, గ్రామీణాభివృద్ధికి, సామాజిక సంక్షేమానికి కాకుండా కార్పొరేట్ ప్రాజెక్టులకే వెళ్లింది. పీఎల్ఐ పేరుతో ప్రైవేటు సంస్థలకు లక్షల కోట్ల సబ్సిడీలు, బ్యాంకు రుణాలు రాసివేయడం, పన్ను మినహాయింపులు, భూములు ఇవ్వడం, ఇవన్నీ కార్పొరేట్ స్నేహితులకే. ఇప్పుడు ప్రభుత్వ బ్యాంకుల ఆస్తులను తక్కువ ధరకు వారికే అమ్మే కుట్ర సాగుతోంది. దేశంలో ఆర్థిక అసమానతలు మరింత విస్తరిస్తాయి, సామాన్యుడి ఆర్థిక స్వాతంత్ర్యం పూర్తిగా కార్పొరేట్ దాస్యంలో చిక్కుకుంటుంది.

ప్రభుత్వ రంగ బ్యాంకులు దేశ ఆర్థిక స్వాతంత్ర్యానికి, సామాజిక న్యాయానికి, ఆర్థిక సమానత్వానికి ప్రతీకలు. ఈ బ్యాంకులు లేకపోతే బడుగు బలహీన వర్గాలకు ఆర్థిక ఊపిరి ఆగిపోతుంది. ప్రైవేటీకరణ అంటే ఆ ఊపిరిని ఆపేయడమే. ఇది ఆర్థిక సంస్కరణ కాదు, ఆర్థిక ద్రోహం. ఇది ఆర్థిక పోరాటం మాత్రమే కాదు, దేశభక్తి పోరాటం, బడుగు బలహీన వర్గాల జీవన పోరాటం. బ్యాంకు యూనియన్లతో పాటు ప్రతి ప్రజానీకమూ రోడ్డెక్కాలి, కార్పొరేట్ దోపిడీని అడ్డుకోవాలి. లేకపోతే మన ఆర్థిక భవిష్యత్తు కార్పొరేట్ గుప్పెట్లో చిక్కుకుంటుంది. ఇప్పుడే మేలుకోకపోతే ఎప్పటికీ మేలుకోలేం. ప్రభుత్వ బ్యాంకులను కాపాడుకోవడం మన బాధ్యత, మన హక్కు, మన భవిష్యత్తు. ఈ దేశం మనది, ఈ బ్యాంకులు మనవి, వీటిని రక్షించుకోవడం మన కర్తవ్యం.



డాక్టర్ కోలాహలం
రామ్ కిశోర్
9849328496.



# గ్రంథాలయ వారోత్సవాలు

## జ్ఞాన శిఖరాలకు దారితీసే పుస్తకాల మహోత్సవం

మానవుడు సృష్టించిన అద్భుతాలలో అగ్రగణ్యమైనది పుస్తకం. ఆదిమానవ దశ నుంచి ఆధునిక నాగరికత శిఖరాల వరకూ మనిషి చేసిన ప్రతి ఆవిష్కరణ, ప్రతి సంస్కృతి వికాసం, ప్రతి జ్ఞాన సంపత్తి పుస్తకాల రూపంలో నిలిచిపోయింది.లోకాలునశించినా,విద్య నశించదు.ఆలోచనలు మసకబారినా, ఆలోచనల యుద్ధంలో పుస్తకాలే నిజమైన ఆయుధాలు. పుస్తకాలు మనం ఏమి నేర్చుకున్నామన్నది కాకుండా, మనలోని ఏ జ్ఞానాన్ని వెలికితీస్తున్నాయన్నది పుస్తక పఠనంలోని అసలైన ప్రాముఖ్యత.

చదవడం తెలిసినవాడు ఆధునిక టెక్నాలజీ భ్రమలో పఠనాన్ని వదిలేస్తే, ఆయన చదువుకే సార్థకత ఎక్కడ? కాలం మారుతుంది, మానవ సంబంధాలు మారతాయి. నేటి మిత్రులు రేపటి శత్రువులు కావొచ్చుబీ తన సొంత పిల్లలు తనను కాదనవచ్చుబీ నమ్మినవారు మోసం చేయవచ్చు. కానీ ఈ లౌకిక లోకంలో నిజమైన, నమ్మదగిన, శాశ్వతమైన మిత్రులుపుస్తకాలే.

"పుస్తకంలో మునిగిన మనిషి పుట్టలో మునిగిన ముని లాంటివాడు" అనే నానుడి యాదృచ్ఛికంగా పుట్టలేదు. గతంలో ప్రతి విద్యావంతుడి ఇంట్లో పుస్తకాల గది తప్పనిసరి. తాళపత్ర గ్రంథాలను తులసిదళాలంత పవిత్రంగా భావించిన తరాలు మన తాతలది. కానీ ఇప్పుడు ఆ పుస్తకాభిరుచి 'పిచ్చి పుస్తకాలు' అనే స్థాయికి అవమానించబడటం బాధాకరం.టెక్నాలజీ వచ్చినా పుస్తకం స్థానాన్ని భర్తీ చేయలేదు.

స్మార్ట్‌ఫోన్‌లు, ట్యాబ్‌లు, ఈ%-%పుస్తకాలు, ఆడియో పుస్తకాలు.. ఇవన్నీ పఠనాన్ని సులభతరం చేశాయి. కానీ పుస్తకాన్ని ముమ్మాటికి మరుగున పడవేయలేవు.మానసిక ఏకాగ్రతను పెంచడానికి, విమర్శనాత్మకమైన ఆలోచనలను ప్రేరేపించడానికి ప్రత్యామ్నాయం కావు.ఇదే విషయానికి అంతర్జాతీయ పరిశోధనల్లో బలమైన ఆధారాలు ఉన్నాయి. అమెరికా, స్వీడన్ వంటి అధిక టెక్నాలజీ వినియోగ దేశాల్లో చిన్నారుల మేధోపరిమళం, ఏకాగ్రత, చదువు అలవాట్లలో బలహీనత పెరుగుతున్నట్లు అధ్యయనాలు చూపాయి. ఇదే సమయంలో ఇటలీ, హంగేరీ వంటి పుస్తక పఠనాన్ని ప్రధానంగా పరిగణించే దేశాల విద్యార్థులు ప్రజ్ఞా పరంగా ముందంజలో ఉన్నారు.

టెక్నాలజీ ఎంత అభివృద్ధి చెందినా, మన మెదడు లోతుగా నేర్చుకునే శక్తి కాగితం మీద చదివినప్పుడే అత్యధికంగా పనిచేస్తుంది. అక్షరాల స్పర్శ, పేజీ మలుపు, దర్శనయిఇవి మనసులో జ్ఞానాన్ని చెక్కుతాయి.ఈ%-%పుస్తకాలు వేగాన్ని ఇస్తాయి, కానీ లోతును ఇవ్వలేవు.గ్రంథాలయాలు %-% మనోవికాస కేంద్రాలు. ఈ నేపథ్యంలో గ్రంథాలయాల ప్రాధాన్యం మరింత పెరిగింది. గ్రంథాలయం అనేది కేవలం పుస్తకాల సమాహారం కాదుబీ అది ఆలోచనల సముద్రం.సాహిత్యం, విజ్ఞానం, చరిత్ర, ఆర్థిక శాస్త్రం, నైతిక భావజాలయిప్రతి రంగాన్ని మన కళ్ల ముందుకు తెచ్చే వేదిక.

ఒక మంచి గ్రంథాలయం సమాజంలోని ప్రతి వర్గానికి సమానంగా చేరువై, విద్య లోపాలను తొలగించి, జ్ఞాన సామాజికతను పెంచుతుంది. గ్రంథాలయం మనిషిని స్వయం విద్యార్థిని చేస్తుంది. క్లాసులు, గురువులు లేకున్నా, ఒక పుస్తకం మనకు మార్గదర్శి అవుతుంది.

**గ్రంథాలయాల్లో గడిపిన గంటలు, జీవితాన్ని మార్చే శక్తి కలిగినవి.**

ప్రపంచ ప్రముఖ శాస్త్రవేత్తలు, రచయితలు, తత్త్వవేత్తలుఅందరి వెనక ఒక గ్రంథాలయ కథ తప్పనిసరిగా ఉంటుంది. డిజిటల్ పుస్తకాల వినియోగం పెరగడం మంచి సంకేతమే. కానీ డిజిటల్ పుస్తకాలతో పోలిస్తే ప్రత్యక్ష పుస్తకాల పఠనం ఇచ్చే ఆలోచనా శక్తి, ఏకాగ్రత, స్పష్టతఈ పుస్తకాల్లో దొరకదు. ఇ-పుస్తకాలు ప్రయాణంలో సౌకర్యం కలిగించవచ్చుబీ కానీ పుస్తకపు పుటల్లో దాగిన ఆత్మీయత మాత్రం భర్తీ కాదు.

**గ్రంథాలయ వారోత్సవాల సందర్భంలో చేయాల్సినవి..**

ఈ రోజుల్లో విద్యార్థులు, యువత టెక్నాలజీ ఆకర్షణలో పుస్తక పఠనాన్ని వదిలేస్తున్నారు. ఎన్నికలు, ఉద్యోగాలు, సోషల్ మీడియా లాంటి వాటిలో విలవిలలాడుతున్న ఈ సందర్భంలో గ్రంథాలయాల వారోత్సవాలు పుస్తకాల పట్ల మళ్లీ ఆరాధనను తిరిగి పుస్తకు పాఠకులకు తోడ్పడుతుంది.

**ప్రభుత్వం చేయాల్సిన చర్యలు:..**

- గ్రామ, పట్టణ, నగర స్థాయిల్లో గ్రంథాలయాలను ఆధునీకరించాలి.
- తాజా పుస్తకాల కొనుగోలు కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి.
- పిల్లలు-యువత కోసం పఠన కార్యక్రమాలు, పుస్తక ఉత్సవాలు నిర్వహించాలి.
- డిజిటల్ గ్రంథాలయాల్ని ఏర్పాటుచేసి, పుస్తకాలనందరికీ చేరువచేయాలి. సమాజం చేయాల్సినవి
- పిల్లలకి చిన్ననాటి నుంచే పుస్తకాల అలవాటు వేయాలి.కుటుంబాల్లో 'పుస్తక మూల' ఏర్పాటు చేయాలి.
- చదువుతున్న పిల్లను ప్రశంసించాలి, ప్రోత్సహించాలి.
- పుస్తకం అనేది కేవలం అక్షరాల సమాహారం కాదు,అది ఆత్మవికాసానికి దారితీసే వెలుగుదారి.గ్రంథాలయాలు ఆ వెలుగుదారిని సమాజానికి విస్తరించే మనోవికాస కేంద్రాలు.

టెక్నాలజీ ఎంత ముందుకు దూసుకెళ్లినా, పుస్తకపు పుటలు తెరవకుండా నిజమైన జ్ఞానం సంపాదించలేం.అందుకే గ్రంథాలయాలు మన జ్ఞాన సంస్కృతికి ప్రాణం.పుస్తక పఠనం మన వ్యక్తిత్వ వికాసానికి మూలాధారం. అందుకే పుస్తకాన్ని పక్కన పెట్టకండి,చేతిలోకి తీసుకోండి.గ్రంథాలయాన్ని మరచిపోవద్దు, అక్కడికి వెళ్లి జ్ఞానాన్ని సేకరించండి.



మేకిరి దామోదర్
సామాజిక విశ్లేషకులు
వరంగల్ 9573666650

# చరిత్ర మరిచిన ఝల్కారీ బాయి పరాక్రమం

**(ఝల్కారీ బాయి జయంతి నవంబర్ 22)**

భారతీయ చరిత్రలో వక్రీకరణ, వివక్షతల జాఢ్యం వలన బహుజనుల వీరత్వం, పోరాటాలకు స్థానం ఇవ్వలేదు. ఈ దేశ సంఘసంస్కర్తలుగా, విప్లవ పోరాట యోధులుగా ఆధిపత్య కులాల వాళ్లే బ్రాండ్ వేసుకున్నారు. వారి చరిత్రనే మన విద్యా వ్యవస్థలో చదువుకుంటున్నాం. చరిత్ర ఎరుగనీ అసమాన్యులుగా ఎంతో మంది దళిత పీడిత వర్గాల నుంచి ఉన్నారు. ఇందులో ప్రధానంగా చెప్పుకోవాల్సిన గొప్ప పోరాట వీరనారి ఝల్కారీ బాయి గురించి. భారతదేశ చరిత్రలు తిరగేస్తే అణగారిన కులాల మహిళలు, పురుషులు కనిపించరు. వివక్షత కారణంగా అణగారిన కులాల మహిళల త్యాగాలు, బలిదానాలు, చరిత్ర అంచుల్ని కూడా తాకలేదు. ఆంగ్లేయులతో వీరోచిత పోరాటం చేసిన వీరవనిత ఝల్కారీ బాయి 1857 తిరుగుబాటు చరిత్రకు అందకుండా పోయింది. భారత ప్రథమ స్వాతంత్ర్య యుద్ధంలో ఆ తిరుగుబాటులో రాణి లక్ష్మీ బాయి, నానాసాహెబ్, తాంతియాతోపే, బహదూర్ శా జఫర్,మంగళ్ పాండే, బేగం హజ్రత్ మహల్, కున్వర్ సింగ్ వంటి కొందరు ముఖ్యులనే చరిత్రలో ప్రస్తావించారు. అగ్రకుల ఆధిపత్యం కారణంగా%-% బ్రిటీష్ సైన్యంతో తలపడని, ఎదుర్కొని ఝాన్సీరాణి లక్ష్మీబాయి వీరవనితగా చరిత్రలో నిలిస్తే, ప్రాణాలు పణంగా పెట్టి యుద్ధం చేసిన వీరనారి ఝల్కారీబాయి దళిత కులానికి చెందిన కారణంగా చరిత్రలో లేకుండా పోయింది. ఆమె 1857నాటి స్వతంత్ర సమరంలో జాన్సీ రాణి లక్ష్మీబాయి సైన్యంలో పనిచేసింది. కానీ సావర్కార్ తన పుస్తకంలో ఝల్కారి బాయి ఝాన్సీరాణికి దాసిగా ప్రస్తావించారు. వాస్తవంగా ఝల్కారీబాయి ఝాన్సీలక్ష్మీభాయి ఏర్పాటు చేసిన మహిళా సైన్యంలో కమాండర్. ఆమె 1857 స్వాతంత్ర్య సంగ్రామంలో ఝాన్సీ రాణి లక్ష్మీబాయికి సమానంగా సాహసంగా రాణి రూపంలో బ్రిటిష్ సైనికులతో పోరాడిన వీర యోధురాలు. యుద్ధంలో, ఝల్కారీ బాయి తనని రాణిగా మోసగించి బ్రిటిష్ సైన్యాన్ని గందరగోళానికి గురిచేసి రాణి లక్ష్మీబాయికి సురక్షితంగా తప్పించుకునే అవకాశాన్ని కల్పించింది. ఇక్కడ నిజమైన యుద్ధాన్ని చేసిన మహిళ ఝల్కారీ బాయి కదా. ఇప్పటికీ అనేక మంది సాహిత్యకారులు తమ రచనల్లో రాణి లక్ష్మీ బాయి వీరత్వాన్ని కొనియాడారు. పాఠ్య పుస్తకాల్లో, చరిత్ర పుస్తకాల్లో, అకాడమీల్లో ఆమెను వీర పోరాట వనితగా చిత్రీకరించడం గమనార్హం.



**బాల్యం నుంచే సాహసం**


ఝల్కారీబాయి 22 నవంబర్ 1830లో బుందేల్ ఖండ్ ఝాన్సీలోని భోజలా గ్రామంలో పుట్టింది. తల్లి దనియా, తండ్రి మాల్ చంద్ కోరి కులానికి చెందినవారు. చిన్ననాడే ఝల్కారీ బాయిలో వీరత్వం, సాహసం, ధైర్యం ప్రతిధ్వనించింది. పన్నెండేండ్ల వయస్సులో అడివిలో పశువులు కాస్తున్నప్పుడు పులి పశువుల మీద పడితే వాటిని కాపాడేందుకు పులితో తలపడి చంపింది. ఈ వార్త ఝాన్సీరాణి లక్ష్మీబాయి దాకా చేరింది. ఆమె సైన్యంలో సైనికుడిగా ఉన్న పూరన్ కుటుంబానికీ చేరింది. అట్లాంటి వీరత్వం ఉన్న అమ్మాయిని కోడలుగా చేసుకోవాలి అని పూరన్ తల్లి ఇష్టపడింది. ఝల్కారీబాయి వివాహము సైనికుడు పూరన్‌తో జరిగింది. పూరన్ కుటుంబం ఝాన్సీ కోటకు దగ్గరగా ఉన్న 'నయాపూరా' బస్తీలో నివసించేది. ఆ కుటుంబం బట్టలు నేసే పేదరిక 'కోరి' కులానికి చెందినది. పూరన్ సైన్యంలో చేరి కుస్తీ, కత్తిసాము, తుపాకీ, ఫిరంగులు పేల్చడం, గుర్రపు స్వారీ నేర్చుకున్నాడు. ఝల్కారీ రూపురేఖలు చూసిన ఝాన్సీ లక్ష్మీబాయి ఆమెను ఎట్లయినా మహిళా సైనిక దళంలో చేర్చుకోవాలనుకున్నది. భర్త పూరన్ ప్రోత్సాహం, ఆమెకు స్వతహాగా ఉన్న ఆసక్తితో ఝల్కారీ బాయి భర్త దగ్గర గుర్రపు స్వారీ, కత్తియుద్ధం, మల్లాయుద్ధం, ఫిరంగులు పేల్చడం, బాణ విద్యలు నేర్చుకున్నది. సైనికుడైన భర్త పూరన్, ఝాన్సీరాణి లక్ష్మీబాయి ప్రోత్సాహంతో యుద్ధ నైపుణ్యాలు ఒంటబట్టించుకున్న ధీర వనిత ఝల్కారీ బాయి. ఒక అంటరాని 'కోరి' కులం దళిత మహిళ మహిళా సైనిక దళానికి నాయకురాలుగా ఎదిగింది. దళిత సమాజంలో ఆమె ఘనతను స్ఫూర్తిదాయకంగా భావించి, జాన్సీ, బుందెల్ ఖండ్ ప్రాంతాల్లో ఆమె కథలు, గీతాలు ఇంకా ప్రజా సంస్కృతిలో విస్తరిస్తున్నాయి. బ్రిటిష్ జనరల్ కూడా ఆమె సాహసం అభినందించారు. ఝల్కారీ బాయి గాథ దళితుల చరిత్రలో ఎంతో గౌరవప్రదమైనది. భోపాల్‌లో 2017లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఝల్కారీ బాయి విగ్రహాన్ని ఆవిష్కరించారు.

**పోరాట వీరుల చరిత్రనే విముక్తి పాఠం.**

భారతదేశ చరిత్ర అంతా గెలిచిన వారిదే. పూలే, అంబేద్కర్ సామాజిక, సాంస్కృతిక, రాజకీయ పోరాటంతో వాస్తవ చరిత్ర బయటకు వచ్చింది. ఇప్పుడు ఓడిపోయిన వారు కూడా చరిత్ర రాసుకునే అవకాశం లభించింది. చరిత్ర కోణంలో పరిశీలిస్తే... బహుజనులు అసలైన చరిత్ర తెలుసుకోలేకపోయారు. దీంతో వారికి చరిత్రలేని వారసులుగా మిగిలారు. చరిత్ర తెలియని వాడు చరిత్ర సృష్టించలేరని అంబేద్కర్ అన్నాడు. అనగా తమ జాతి తాలూకు చరిత్ర, సాంస్కృతిక జ్ఞానాన్ని తెలుసుకున్నప్పుడే ప్రేరణ పొంది తమ విముక్తి కోసం యుద్ధం చేస్తారు. ఈ క్రమంలో అంబేద్కర్ ఉద్యమ రథాన్ని ముందుకు నడిపించిన విప్లవ సారథి మాన్యవార్ కాన్సిరాం ఝల్కారీ బాయి నిలువెత్తు విగ్రహాన్ని ఝాన్సీ పట్టణంలో రాణి లక్ష్మీబాయి విగ్రహానికి అభిముఖంగా ఏర్పాటు చేశారు. దీంతో ఆమె చరిత్ర కాంతి రేఖల బయట సమాజానికి తెలిసింది. తెలంగాణ ప్రాంతంలో కూడా చాకలి ఐలమ్మ చరిత్ర, పోరాటాన్ని సైతం తప్పుదారి పట్టించారు. ఆమె పాలకుర్తి మండలంలోని విస్నూర్ దేశ్‌ముఖ్ రామచంద్రారెడ్డికి వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వీరనారి. భూస్వాములకు, దొరలకు వ్యతిరేకంగా పోరాడినది. ఆమె పోరాటం కేవలం భూమి కోసమే కాదు, ఆత్మగౌరవం, సామాజిక సమానత్వం కోసం జరిగిన మహాసంగ్రామం. కానీ ఆమె తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నిజాంకు వ్యతిరేకంగా పోరాడిన యోధురాలుగా కీర్తిస్తూ చరిత్రలో లిఖించారు. ఆమె పోరాటాన్ని తెలంగాణ సాయుధ పోరాటానికి అంటగట్టి వాస్తవికతను కనుమరుగు చేశారు. దీంతో ఆమె పోరాటానికి అసలైన శత్రువును చూపించలేకపోయారు. దేశంలో ఇలాంటి తప్పుడు చరిత్రలతో బహుజన వర్గాల పోరాట వీరులను బహిర్గతం చేయలేకపోయారు. దీంతో బహుజన వర్గాల విప్లవ చైతన్యం తప్పుదారి పట్టింది. కావునదేశంలో బడుగు బలహీన వర్గాల పోరాట వీరుల జీవిత గాథలను, విప్లవ స్ఫూర్తిని సరిగ్గా తెలుసుకునేందుకు చరిత్రను ఆధునిక దృష్టికోణంలో విశ్లేషణ అవసరం. చరిత్రలో అట్టడుగు వర్గాల కోసం పోరాడిన వీరుల గాథాలే నేటి సామాజిక సమరానికి దిక్సూచి. కావున విముక్తి మార్గం వైపు ప్రయాణించాలంటే చరిత్ర అంచున, చరిత్రకు తెలియని ఝల్కారీ బాయి వంటి వీర వనితలను తెలుసుకొని ముందుకెళ్లాలి. ఇది మహిళా చైతన్యానికి మరియు అట్టడుగు వర్గాల విముక్తికి తోడ్పడుతుంది.



సంపతి రమేష్ మహారాజ్
సామాజిక విశ్లేషకులు
7988579428



## ఓటు విలువ

ఓటు సంతలో సరుకై
చక్కర్లు కొడుతుంటే
అధికారం అహంకారపు
కోటగోడలై ప్రజల్ని బంధిస్తాయి.

ఆత్మాభిమానం అణుచుకుని
అవసరాలకు ఆరాట పడితే
బతుకు బానిసత్వానికి
అలవాటై అణిగి ఉంటుంది.

పథకాలకు అలవాటు పడి
పనులు మానుకుంటే
బతుకు అతుకుల బొంతై
అడుగు కింద తొక్క పడుతుంది.

తాత్కాలిక అవసరాలకు
తలవంచినప్పుడల్లా
తరతరాల ఆధిపత్యం
పడగ విప్పి బుస కొడుతుంది.

ఓటు అవసరంగా మారితే
పాలకులకు ప్రజలు బానిసలు
ఓటు హక్కుగా మారుతే
పాలకులు ప్రజలకు సేవకులు.

-నెరువట్ల చైతన్య
9491470746

# రోడ్డు ప్రమాదాలు జరగకుండా విస్తరణ పనుల వేగవంతం

- 20 కోట్లతో మహిళలకు వడ్డీ లేని రుణాలు
- కోటి మందిని కోటీశ్వరులుగా చేస్తాం
- తెలంగాణ శాసనసభ పతి గడ్డం ప్రసాద్ కుమార్



**వికారాబాద్ జిల్లా బ్యూరో, నవంబర్ 21 (జనం సాక్షి) :** రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు రోడ్డు విస్తరణ పనులను వేగవంతంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శుక్రవారం దారూర్ మండలంలో చేవెళ్ల సమీపాన జరిగిన బస్సు ప్రమాదంలో క్షతగాత్రులైన కేరెల్లి గ్రామానికి చెందిన బేగరి జయసుధ, కొండాపూర్ కుర్దుకు చెందిన యశ్వంత్ రెడ్డి, దారూర్ కు చెందిన బేగరి నాగలక్ష్మి, చెంగోల్ నందిని లకు సభాపతి స్వయాన వారి ఇళ్ల వద్దకు వెళ్లి 2 లక్షల రూపాయల చొప్పున నష్టపరిహారాన్ని అందజేసి మనోధైర్యంగా ఉండాలని సూచించారు.అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో సభాపతి గడ్డ ప్రసాద్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభాపతి మాట్లాడుతూ... పండుగలకు, మన ఇళ్ళలో జరిగే శుభ కార్యక్రమాలకు ఇంటి ఆడబిడ్డకు చీర పెట్టడం మన ఆచారమున్నారు.రాష్ట్ర మహిళలందరికి అన్నగా మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీకు ఇందిరమ్మ చీరలను పెడుతున్నారని ఆయన తెలిపారు.గత ప్రభుత్వంలో బతుకమ్మ పేరుతో నాసిరకం చీరలు ఇచ్చారని, ఇంటి ఆడబిడ్డకు ఇచ్చే చీరలలో కూడా కక్కుర్తితో అవకతవకలకు పాల్పడి పనికిరాని చీరలను ఇచ్చారని కానీ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం అలా కాకుండా కట్టుకునేవి, మంచి నాణ్యమైన చీరలనే ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు.ఇందిరమ్మ రాజ్యం అంటేనే పేదల రాజ్యమని, ప్రధానమంత్రిగా ఇందిరమ్మ పేదల కోసం సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందని, ఇందిరమ్మను ఆదర్శంగా తీసుకొని ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో మహిళల కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారని ఆయన తెలిపారు.సమాజంలో సగ భాగంగా ఉన్న మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే కుటుంబాలతో పాటుగా, రాష్ట్రం, దేశం కూడా అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు.మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, పేదలకు 200 యూనిట్ల వరకు విద్యుత్తు ఉచితంగా అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లను కూడా మహిళల పేరు మీదనే మంజూరు చేస్తున్నామని,రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్నదే ప్రభుత్వం లక్ష్యమని అందుకే అనేక పథకాలు మహిళలకు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు.మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు ఇప్పించడం, పెట్రోల్ పంపుల నిర్వాహణ, ధాన్యం కొనుగోలు, రైస్ మిల్లుల ఏర్పాటు వంటి అనేక వ్యాపారాలను ఏర్పాటు చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఇందిరా శక్తి క్యాంటీన్ల ఏర్పాటు, పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటివి మహిళలకు ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.కోటీ మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని ఉద్దేశంతో సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయలు మహిళలకు వడ్డి లేకుండా రుణాలను అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కన్న కలలను రేవంత్ రెడ్డి నిజం చేస్తున్నారని సభాపతి పేర్కొన్నారు.మహిళలు చిన్న చిన్న వ్యాపారాలు చేసి ఆర్థికంగా ఎదగడంతో పాటుగా పది మందికి ఉపాధి కల్పించాలని ఆయన ఆకాంక్షించారు.మహిళా సంఘాల్లో ఉన్న సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయల భీమా అందుతుందని అదే మహిళ సభ్యులు సాధారణంగా మరణిస్తే 2 లక్షల రూపాయల వరకు ఉన్న లోన్ బీమా మాఫీ అమలు అవుతుందని ఆయన అన్నారు.మహిళా స్వయం సహాయక సంఘాలకు రుణమాఫీలో భాగంగా వికారాబాద్ జిల్లాలో మొత్తం 32.70 కోట్లు రుణమాఫీ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. వికారాబాద్ నియోజకవర్గానికి చెందిన 2987 సంఘాల లోని 30 వేల మంది మహిళా సభ్యులకు 9 కోట్ల 12 లక్షల రూపాయల వడ్డీ రుణమాఫీ జరిగిందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంచి మనసుతో అర్హులైన వారందరికి తెల్ల రేషన్ కార్డులు ఇస్తున్నారని, అందరూ కడుపు నిండా తృప్తిగా అన్నం తినాలని సన్న బియ్యాన్ని ఇస్తున్నారని ఆయన తెలిపారు.పేదలకు మంచి చేయాలంటే పదవులే కాదు మంచి మనసు కూడా ఉండాలని ఆయన అన్నారు.గత ప్రభుత్వ అక్షరాల ఎనిమిది లక్షల కోట్లకు పైగా అప్పులు చేసి రాష్ట్ర ప్రజల నెత్తిమీద వేయడం వలన నెలకు 6 వేల 500 కోట్లు వడ్డీ చెల్లిస్తున్నట్లు అని తెలిపారు.ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ప్రభుత్వం కచ్చితంగా నెరవేరుస్తుందని సభాపతి ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ ఎం.సుధీర్, డిఆర్డిఓ శ్రీనివాస్, ఆర్డీఓ వాసు చంద్ర, తహసిల్దార్ సాజిదా బేగం, ఎంపీడీవో %శ్రీ% నర్సింలు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైతుకు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం



**తలకొండపల్లి, నవంబర్ 21 (జనంసాక్షి) :** రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా పాలనలో రైతుకు గిట్టుబాటు ధర కల్పించి,అన్ని విధాలుగా తమ ప్రభుత్వం అండగా ఉంటుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అధికారులు,నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..రైతులు పండించిన పంటను అమ్ముకోవడానికి కావలసిన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

### హాక ఫార్మర్స్ సర్వీస్ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే

మండల పరిధిలోని వెల్జాల్ గ్రామానికి వ్యవసాయ శాఖ సహకారంతో మంజూరైన హక ఫార్మర్స్ సర్వీస్ సెంటర్ ను యజమాని సింగల్ విండో మాజీ చైర్మన్ అంజయ్య గౌడ్,ఏఎంసి చైర్ పర్సన్ యాట గీత,పిఎసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి,లతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించారు.రైతులకు నాణ్యమైన ఎరువులు,విత్తనాలను అందించేందుకు హక ఫార్మర్స్ సర్వీస్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నరసింహా,సింగల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి,ఏఎంసీ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు రమాదేవి,రాంపూర్ సింగల్ విండో డైరెక్టర్ నయుముద్దీన్,ఏఎంసి డైరెక్టర్ అంజయ్య గుప్తా,సింగల్ విండో మాజీ చైర్మన్ ఆయిల్ అంజయ్య గౌడ్,మాజీ సర్పంచులు శ్యాంసుందర్ రెడ్డి,పయ్యావుల రమేష్ యాదవ్,మాజీ ఎంపీటీసీ వెంకటయ్య,సీనియర్ నాయకులు కాకి కృష్ణ,కాంగ్రెస్ నాయకులు మోహన్ రెడ్డి,భగవాన్ రెడ్డి శ్రీనివాసమూర్తి,అశోక్ గుప్తా,ఎండి ఆరిఫ్,డేవిడ్,శ్రీశైలం,ఆవంచ నరసింహారెడ్డి,చిన్న హరి మోహన్ రెడ్డి,ప్రదీప్ రెడ్డి,తిక్కల శివ,కాకి శివ,వ్యవసాయ శాఖ అధికారులు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్‌ను మారుస్తున్నారు

- జాగృతి అధ్యక్షురాలు కవిత



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 21 (జనంసాక్షి) :** సీఎం రేవంత్ రెడ్డి లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ ను రద్దుచేసి కొడంగల్ – నారాయణపేట్ ప్రాజెక్ట్ ను కడతానని అనడం విడ్డూరంగా ఉందన్నారు జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఇప్పటి వరకూ కనీసం శిలాఫలకం కూడా వేయలేదని జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు జనంబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మహేశ్వరం,ఇబ్రహీంపట్నం, ఎల్బీనగర్ నియోజకవర్గాలల్లో కవిత పర్యటించారు.ఈ సందర్భంగా జాగృతి అధ్యక్షురాలు కవిత మాట్లాడుతూ...రంగారెడ్డి జిల్లాలో జరిగిన భూకబ్జాల గురించి మాట్లాడితే కొంతమంది బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లేందుకు చర్చలు జరుపుతున్నారన్నారు.ఆర్ ర్ఆర్ అలైన్ మెంట్ ను సీఎం రేవంత్ రెడ్డి తన సోదరుల కోసం,కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల ఎమ్మెల్యేల కోసం మారుస్తున్నారన్నారు.ఆర్ఆర్ఆర్ అలైన్ మెంట్ గురించి త్వరలోనే కేంద్రమంత్రి నితిన్ గడ్కరికీ లేఖ రాస్తానన్నారు.రంగారెడ్డి జిల్లాలో భారీ భారీ కంపెనీలు ఉన్న స్థానిక యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లేవన్నారు.మహేశ్వరం నియోజకవర్గంలో చెరువులు, భూములు కబ్జాలు అవుతున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఎందుకు స్పందించడం లేదన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో జరిగే కబ్జాలపై సబితా ఇంద్రారెడ్డి నోరు విప్పాలన్నారు. చెరువుల పరిరక్షణలో హైడ్రా విఫలం చెందిందన్నారు.కబ్జాలకు గురైన చెరువుల వివరాలను హైడ్రాకు ఇస్తామన్నారు. హైడ్రా అధికారులు పెద్దవాళ్ళను,అక్రమార్కులను రక్షించి పేదవాళ్లను ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఇబ్రహీంపట్నం,మహేశ్వరం నియోజకవర్గంలో ప్రభుత్వ, భూదాన్ భూముల చెర విడిపించాలన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఉన్న సిటీని అభివృద్ధి చేయకుండా ఏం లేనిచోట అభివృద్ధి చేస్తున్నారన్నారు.ఫార్మసిటీలో ఫార్మా కంపెనీలు పెట్టకపోతే రైతులకు భూముల తిరిగి ఇవ్వాలన్నారు.బతుకమ్మ చీరలకు ఇందిరమ్మ చీరలు అని పేరు పెట్టడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు.ఢిల్లీ పెద్దల మెప్పు కోసమే తెలంగాణ సంస్కృతిని తాకట్టు పెట్టడం సరికాదన్నారు. బతుకమ్మ తెలంగాణ సంస్కృతి అన్నారు. ఆడబిడ్డలు బతుకమ్మ సెంటిమెంట్‌గా భావిస్తారన్నారు. జనం బాటను విజయవంతం చేసిన జాగృతి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ముందస్తు నిఘా

- శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పగడ్బందీ చర్యలు
- ప్రజలకు పోలీస్ అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి
- జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి

**వికారాబాద్ జిల్లా బ్యూరో, నవంబర్ 21 (జనం సాక్షి) :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా ఏర్పాటు చేయాలని వికారాబాద్ ఎస్పీ నారాయణరెడ్డి పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ ఉన్నతాధికారి నారాయణ రెడ్డి, ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని సబ్-డివిజన్ల పోలీస్ అధికారులు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు. సమావేశం ప్రారంభంలోఎస్పీ జిల్లాలో ఇప్పటివరకు నమోదైన కేసుల వివరాలు దర్యాప్తు పురోగతి అలాగే వివిధ పోలీస్ స్టేషన్‌లలో పెండింగ్‌లో ఉన్న కేసుల స్థితి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.కేసుల పరిష్కారంలో జాప్యం జరగకుండా చూడాలని, త్వరితగతిన పూర్తి చేయాల్సిన కేసులను వెంటనే ముగించాలని ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా, సామాన్యులకు న్యాయం అందించడంలో ఆలస్యం జరగకూడదని, ప్రతి ఫిర్యాదుపై చట్టపరమైన విచారణ వేగంగా పూర్తి కావాలని ఎస్పీ తెలిపినారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల నేపథ్యంలో తమ తమ పోలీస్ స్టేషన్ల పరిధిలలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ముందుగానే పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు.అంతేకాక, రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, ముఖ్యంగా హైవేలపై ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలలో ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేయాలని ఎస్పీ తెలిపారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల విషయంలో సున్నితంగా వ్యవహరించి, దర్యాప్తును వేగవంతం చేయాలని, వారికి తక్షణ న్యాయం అందేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు.అధికారులు అందరూ ప్రజలకు పోలీస్ సేవలు అందుబాటులో ఉండేలా పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో మరింత నమ్మకం పెరిగేలా పనిచేయాలని ఆయన కోరారు. ముఖ్యంగా, ప్రతి కేసు దర్యాప్తులో శిక్షా శాతం (కన్విక్షన్ రేటు) పెరిగే విధంగా పకడ్బందీగా ఇన్వెస్టిగేషన్ చేయాలని, ఆన్‌లైన్ మోసాలు (సైబర్ నేరాలు) నేరాలు జరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ నారాయణ రెడ్డి అధికారులకు స్పష్టం చేశారు.ఇట్టి కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ రాములు నాయక్ వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, తాండూర్ డీఎస్పీ యాదయ్య, డి సి ఆర్ బి డీఎస్పీ జానయ్య జిల్లాలోని ఇన్స్పెక్టర్ లు, సర్కిల్ ఇన్స్పెక్టర్ లు, ఆర్ ఐ లు, ఎస్.ఐ లు సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.




## నియోజకవర్గ అభివృద్ధి నిరంతర ప్రక్రియ

**కుత్బుల్లాపూర్, నవంబర్ 21 (జనం సాక్షి) :** నియోజకవర్గ అభివృద్ధి నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ అన్నారు. శుక్రవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మగ్దుమ్ నగర్ మసీదు నుండి బీరప్ప నగర్ మీదగా పైప్ లైన్ రోడ్డు వరకు నూతనంగా నిర్మించు తలపెట్టిన రోడ్డు పనులను డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్, అధికారుల తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు నిర్మాణం వలన ఎవరికి ఆటంకం కలగకుండా నిర్మాణం పనులు చేపట్టాలని సూచించారు. ఈ రోడ్డును నిర్మించడం వలన రద్దీ తగ్గుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ డివిజన్ అధ్యక్షులు రుద్రా అశోక్, వెంకటేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, స్థానిక నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## శాస్త్రీయ దృక్పథమే సమాజ ప్రగతికి పునాది




**హైదరాబాద్, నవంబర్ 21 (జనంసాక్షి) :** జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి మండల స్థాయి టాలెంట్ టెస్ట్‌లో పాల్గొన్న వరంగల్ ఎన్ఐటి రిటైర్డ్ ప్రొఫెసర్ రామచంద్రయ్య విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, ప్రశ్నించే అలవాటు, పరిశోధనా మైండ్‌సెట్ తప్పనిసరిగా పెంపొందించుకోవాలని సూచించారు. కీసర మండల జనవిజ్ఞాన వేదిక కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నాగారం ప్రభుత్వ పాఠశాలలో ఈ పరీక్షను నిర్వహించారు. పరీక్ష ప్రారంభానికి ముందు ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రాములు ప్రశ్నాపత్రాలను విడుదల చేశారు. అనంతరం జరిగిన ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జన విజ్ఞాన వేదిక సైన్స్ కమ్యూనికేషన్ సబ్ కమిటీ కన్వీనర్ రిటైర్డ్ ప్రొఫెసర్ రామచంద్రయ్య మాట్లాడుతూ.. ఇప్పటి యువతలో శాస్త్రీయ దృక్పథం అత్యంత కీలకం. 8, 9, 10వ తరగతుల్లో మీరు పొందుతున్న విద్య భవిష్యత్తుకు బలమైన పునాది. ప్రశ్నించే స్వభావం, నిజానిజాలను తార్కికంగా విశ్లేషించే అలవాటు, పరిశోధనా దృష్టి, ఇవి ప్రతి విద్యార్థిలో పెరగాలి అని పిలుపునిచ్చారు. సందేహం వచ్చిన ప్రతిసారీ గురువులను, పుస్తకాలను, విజ్ఞాన వనరులను ఆశ్రయించాలని, అంగీకరించే ముందు ఆలోచించాలి, నమ్మే ముందు పరిశీలించాలన్నారు. కేవలం మార్కులు కోసం కాదు, విజ్ఞానాన్ని ప్రేమించే అలవాటు పెంపొందించడం కోసం చెకుముకి పరీక్షలు కీలకమని చెప్పారు. ఎందుకు..? ఎలా..? అనే ప్రశ్నలు ఎప్పటికప్పుడు విద్యార్థుల్లో జీవించి ఉండాలని సూచించారు. తరువాత విద్యార్థులకు బహుమతులు, ప్రశంస పత్రాలు అందజేశారు. జిల్లాస్థాయి చెకుముకి పరీక్షలు నవంబర్ 28న కొంపల్లి సుందర అకాడమీ ఇన్స్టిట్యూషన్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయికి ఎంపికైన పాఠశాలలు తెలుగు మీడియం నాగారం, కీసర, దమ్మాయిగూడ ప్రభుత్వ పాఠశాలలు. ఇంగ్లీష్ మీడియం నాగారం, కీసర, చీర్యాల్ ప్రభుత్వ పాఠశాలలు. ప్రైవేట్ పాఠశాలలు సెరినిటీ మోడల్ హై స్కూల్ నాగారం, సెరినిటీ మోడల్ హై స్కూల్ కీసర, వివంఆర్ గ్రామర్ హై స్కూల్ బండ్లగూడ. అలాగే సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ నుండి కుత్బుల్లాపూర్, మల్కాజిగిరి, చార్మినార్, పాఠశాలలు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక కీసర మండల నాయకులు శేషగిరిరావు, ఎంఎల్ చౌదరి, కృష్ణ, రాజన్ సింగ్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు కాంగ్రెస్ పెద్దపీట

- మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**వనపర్తి బ్యూరో, నవంబర్ 21 (జనంసాక్షి) :** వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి శుక్రవారం పెద్దమందడి మండల పరిధిలోని జగత్పల్లి, మనిగిళ్ళ, పెద్దమందడి, అనకాయపల్లి దొడగుంటపల్లి, మోజ ర్ల మద్దిగట్ల, అమ్మపల్లి, చిలకటోనుపల్లి, వెల్టూర్, గట్ల కానాపురం, స్కూల్ తండా , మంగంపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మహిళలకు చీరలను పంపించేశారు.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే దిశగా అనేక పనులు చేపట్టిందన్నారు,ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, ఇందిర మైండ్లు రేషన్ కార్డులు, ఆదర్శ పాఠశాలలో మహిళా అధ్యక్షురాలు, పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టడం, ఆర్టిసి బస్సుల కొనుగోలులో మహిళా సమాఖ్యల భాగస్వామ్యం,వడ్డీ లేని రుణాలు, విద్యార్థులకు వసతి మెస్ చార్జీల పెంపు లాంటి అనేక పథకాలను మహిళలకు ఉపయోగపడే విధంగా అనునిత్యం మహిళా అభ్యున్నతి కోసం ప్రభుత్వం పాటుపడి ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఈ క్రమంలోనే ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టిందన్నారు.మరో 15 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీని అధికారంలో ఉంటుందని ప్రతిపక్షాల మాయమాటలు నమ్మి ఎవరు మోసపోకూడదని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు అధికారులతో కలిసి మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టారు. కార్యక్రమంలో పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు నూతన వస్త్రాల అందించిన ఎమ్మెల్యే

పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామా తండాకు చెందిన ఉన్స్ వాత్ దేవి, ఉన్సా వత్ శంకరమ్మ ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే వారికి నూతన వస్త్రాలను అందించి అభినందించారు.మంగంపల్లి గ్రామానికి చెందిన గుజ్జుల చెన్నమ్మ నూతన గృహప్రవేశానికి సైతం ఎమ్మెల్యే గారు హాజరై నూతన వస్త్రాలను అందించి ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి మనిషి జీవితంలో సొంతింటి కల నెరవేర్చుకునేందుకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటాడని అలాంటి ఇబ్బందులను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు రూ. ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇంటి గృహ నిర్మాణాలకు సంబంధించి దళారుల నమ్మి మోసపోకూడదని ఎవరికి ఒక్క రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరం లేకుండా మీకు రూ 5 లక్షల రూపాయల బిల్లును ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఎమ్మెల్యే సూచించారు.

### గ్రామీణ రహదారులకు మహర్దశ

5 కోట్ల రూపాయలతో పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామం నుంచి అల్వాల గ్రామం వరకు, 5 కోట్ల రూపాయలతో గట్ల కానాపురం నుంచి అల్వాల క్రాస్ రోడ్డు వరకు రోడ్డు నిర్మాణం పనులకు, 5 కోట్ల రూపాయలతో అమ్మపల్లి నుంచి అల్వాల గ్రామం వరకు రోడ్డు నిర్మాణానికి శుక్రవారం ఈ వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామ గ్రామానికి పక్కా రోడ్ల నిర్మాణం జరుగుతుందని దీంతో గ్రామీణ రవాణా వ్యవస్థ మెరుగుపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.



మంగంపల్లి గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీల నిర్మాణంతో గ్రామాలలో పరిపాలన వ్యవస్థ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని గ్రామ పరిపాలన బాగున్నప్పుడే గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో గ్రామంలోని మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
22 నవంబర్ 2025

# మైదాన ప్రాంత గిరిజనులకు ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు కేటాయించాలి



**సంగారెడ్డి టౌన్, నవంబర్ 21 (జనం సాక్షి) :** అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల్లో మైదాన ప్రాంత గిరిజనులకు సీట్లు కేటాయించాలని గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్,సంగారెడ్డి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గోవర్ధన్ నాయక్ లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం సంగారెడ్డి లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం రాష్ట్రంలో ఉండే మొత్తం గిరిజనులు జనాభా దామాస ప్రకారం రిజర్వేషన్లు బడ్జెట్లు ఇతర సౌకర్యాలు లభిస్తాయన్నారు 2014 సమైక్యాంధ్రప్రదేశ్ లో గిరిజనులకు 6% లభించే రిజర్వేషన్లు తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తదుపరి పెరిగిన జనాభా ప్రకారం గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు పెరిగాయి పూర్వం సమైక్యాంధ్ర ప్రదేశ్ గిరిజనులకు (6) ఆరు శాతం లభించే రిజర్వేషన్లు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తదుపరి పెరిగిన జనాభా ప్రకారం గిరిజనులకు 10 పది శాతం రిజర్వేషన్లు పెరిగాయి. కానీ, తెలంగాణ రాష్ట్ర గిరిజన జనాభాలో కేవలం మూడు జిల్లాల్లో రెండు నుండి మూడు శాతం జనాభా కలిగిన ఏజెన్సీ ప్రాంతాల గిరిజనులకే అసెంబ్లీలో 12, పార్లమెంటులో 2 స్థానాలు కేటాయించి, రాష్ట్ర గిరిజన జనాభాలో ఏడు నుండి ఎనిమిది శాతం గిరిజనులు ఉండే 7 మైదాన ప్రాంత జిల్లాల గిరిజనులకు అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల్లో ఒక్క స్థానాన్ని కేటాయించకుండా ప్రభుత్వ తీరని అన్యాయం చేశారు దీనిప్రకారం తెలంగాణ రాష్ట్రంలోని పది జిల్లాల్లోని కేవలం మూడు ఏజెన్సీ జిల్లాల గిరిజనులకే అసెంబ్లీ, పార్లమెంట్ చట్టసభల్లో అవకాశం కల్పించి మైదాన ప్రాంతంలోని 7 జిల్లాల మైదాన ప్రాంత గిరిజనులకు చట్టసభలకు రాకుండా నిరోధించారన్నారు రాజ్యాంగం స్పిరిట్ ప్రకారం ఏజెన్సీ ఏరియాలో మైదాన ప్రాంత గిరిజనేతరులు చట్టసభలో కానీ లోకల్ బాడీ ఎన్నికల్లో గాని పోటీ చేసే అవకాశం ఉండదు కనుక ఆయా చట్టసభల్లో స్థానాలు ఆటోమేటిగ్గా గిరిజనులకే దక్కుతాయి కానీ మొత్తం పది శాతం గిరిజన జనాభాలో ఏడు శాతం గిరిజన జనాభా కలిగిన మైదాన ప్రాంత జిల్లాల గిరిజనులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏజెన్సీ ప్రాంత గిరిజనులకు లభించే రిజర్వేషన్లకు అదనంగా వారి జనాభా ప్రకారం మిగతా మైదాన ప్రాంత జిల్లాల గిరిజనులకు వారికి లభించవలసిన ఏడు శాతం రిజర్వేషన్లు కల్పించి అసెంబ్లీ మరియు స్థానాల యందు మైదాన ప్రాంతాలు నివసించే గిరిజనులకు రిజర్వేషన్ ఇవ్వకుండా ఘోరమైన అన్యాయం చేశారు కావున రాష్ట్ర గిరిజన జనాభాలో 70 శాతం మైదాన ప్రాంత జిల్లాలు మహబూబ్ నగర్, మెదక్, రంగారెడ్డి, నిజామాబాద్, కరీంనగర్, నల్లగొండ హైదరాబాద్ అసెంబ్లీ పార్లమెంట్ లో మైదాన ప్రాంత గిరిజనులకు సీట్లు కేటాయించాలన్నారు ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి నరేష్ నాయక్, జోగిపేట మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మోహన్ లాల్, మాంజ్య నాయక్, మాజీ ఎంపీటీసీ సుదర్శన్ , మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, సురేష్, లు పాల్గొన్నారు.

## వెయిట్ లిఫ్టింగ్‌లో సత్తా చాటిన ఏకలవ్య మోడల్ స్కూల్ విద్యార్థి



**వెల్దండ, నవంబర్ 21 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ తరఫున ఒడిస్సాలో జరిగిన, నేషనల్ ఆసియన్ గేమ్స్ వెయిట్ లిఫ్టింగ్ 70 కేజీ విభాగంలో గుండాల మోడల్ స్కూల్ ఏకలవ్య విద్యార్థి గోల్డ్ మెడల్ సాధించాడు. ఈనెల 11 నుంచి 15 వరకు జరిగిన వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో 28 రాష్ట్రాల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. అందులో తెలంగాణ రాష్ట్రానికి చెందిన గుండాల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ కళాశాల ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థి వెల్దండ మండల పరిధిలోని ఉప్పలగట్టు తండాకు చెందిన వడ్త్యావత్ వరుణ్ గోల్డ్ మెడల్ సాధించారు. శుక్రవారం రోజు హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా బహుమతిని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఎంతో పాటు మంత్రి అడ్లూరి లక్ష్మణ్, వ్యాయామ ఉపాధ్యాయురాలు రాణి తదితరులు పాల్గొన్నారు.

## దుందిబి నదిపై కాజువే పనులు వెంటనే చేపట్టాలి

● ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**ఉప్పునుంతల, నవంబర్ 21 (జనం సాక్షి) :** దుందుభి నదిపై ఉన్న కాజువే పనులను వెంటనే చేపట్టాలని నల్లమల్ల ముద్దుబిడ్డ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు మండల పరిధిలోని మొల్గర గ్రామ సమీపంలో ఉన్న దుందుభి నదిపై ఉన్న కాజువేను శుక్రవారం ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొల్గర వంగూరు మండలం ఉల్పర గ్రామాల మధ్య దుందుభి వాగు పై ఉన్న కాజువే భారీ వర్షాల కారణంగా దెబ్బతినడం జరిగింది అని సమీప గ్రామ ప్రజలు మా దృష్టికి తీసుకురావడం జరిగిందని వారన్నారు ఆయా గ్రామాల ప్రజలుకు రాకపోకలు ఇబ్బందిగా మారిందని ఈ కాజువే కుంగి పోవడం ద్వారా అనేక గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయని ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని వెంటనే అధికారులకు మరమతు పనులు చేపట్టాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో వారితో పాటు మండల పార్టీ అధ్యక్షులు కట్ట అనంత రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాస్, మామిళ్ళపల్లి దేవస్థాన చైర్మన్ వేముల నరసింహారావు, మాజీ జడ్పిటిసి అనంత ప్రతాపరెడ్డి, ఎస్సై వెంకట్ రెడ్డి, అధికారులు యువనాయకులు తోటపల్లి మహేష్,, మధు, ఆయా గ్రామాల రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

● జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 21 (జనం సాక్షి) :** యువత, విద్యార్థులు సహా ప్రతీ ఒక్కరి భవిష్యత్తు బంగారు భవిష్యత్తు కావాలంటే మత్తు పదార్థాలు, డ్రగ్స్‌కు పూర్తిగా దూరంగా ఉండాలనీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పిలుపునిచ్చారు. స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో శుక్రవారం డ్రగ్స్ నిర్మూలన అధికారులు పోలీసు సిబ్బందితో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రస్తుతం డ్రగ్స్, మత్తు పదార్థాల వాడకం పెరిగిపోతూ, మహమ్మారి లా సమాజాన్ని , యువతను చెడు మార్గం వైపు నడిపిస్తుందన్నారు. వీటిని అలవాటు చేసుకోవడం వల్ల దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు కలుగుతాయనీ,అనేక సందర్భాల్లో మానసిక, శారీరక, సామాజిక పరమైన సమస్యలకు లోను కావాల్సి వస్తుందన్నారు. విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు బానిసగా మారడం వల్ల వారి కుటుంబాలు, దేశ సమాజం ప్రభావితం అవుతుందనీ తెలిపారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ మత్తుపదార్థాల వినియోగం వల్ల:ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావాలు చూపుతాయనీనేర ప్రవర్తన,తో భవిష్యత్తు అవకాశాలను కోల్పోవాల్సి వస్తుందన్నారు. తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. వృత్తి పరంగా, వ్యక్తిగతంగా, ఆరోగ్యంగా అభివృద్ధి చెందాలంటే మంచి అలవాట్లు అలవర్చుకుని, చెడు వ్యసనాలకు పూర్తిగా దూరంగా ఉండాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డ్రగ్స్ నిర్మూలన అధికారులు, పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి

● చేర్యాల ఎంఈఓ రచ్చ కిష్టయ్య




**చేర్యాల, నవంబర్ 21 (జనంసాక్షి) :** నేడు సమాజంలో వేగంగా మారుతున్న శాస్త్ర సాంకేతిక రంగాల పరిమాణ క్రమాన్ని విద్యార్థులు పాఠశాల దశలోనే అర్థం చేసుకొని నేర్చుకోవడానికి ప్రయత్నం చేయాలని చేర్యాల మండల విద్యాశాఖ అధికారి రచ్చ కిష్టయ్య అన్నారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం మండల స్థాయి చెకుముకి సైన్స్ టెస్ట్ చేర్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల యందు నిర్వహించారు. చేర్యాల మండల యంఈఓ రచ్చ కిష్టయ్య ,కడవేర్గు, ఆకునూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజమణి, వీరస్వామి, సంధ్యారాణి పరీక్ష పత్రాన్ని విడుదల చేసిన అనంతరం పరీక్ష నిర్వహించారు. తదనంతరం పాఠశాల ఆవరణలో జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి కొడిపల్లి ప్రశాంత్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల విద్యాధికారి రచ్చ కిష్టయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ ప్రయోగాత్మకంగా నేర్చుకోవడం, చదవడం వరకే పరిమితమై ఉన్నారని,ఆచరణలో సైన్స్ ఉపయోగాలను గుర్తిస్తేనే శాస్త్రీయ దృక్పథానికి మార్గం సుగమం అవుతుందని, తన చుట్టూ ఉన్న సమాజంలోని నిజాలు, వాస్తవాలు గ్రహించడం ద్వారానే శాస్త్రీయ దృక్పథం అలవాటవుతుందని అన్నారు. జెవివి రాష్ట్ర కార్యదర్శి పి.మహేంద్రం మాట్లాడుతూ.. ఈ సంవత్సరం రాష్ట్రంలో 4లక్షల మంది విద్యార్థులు పాఠశాల స్థాయిలో చెకుముకి సైన్స్ టాలెంట్ పరీక్ష రాయడం జరిగిందని, చేర్యాల మండలంలో దాదాపు 1500 మంది విద్యార్థులు ఈ పరీక్షలలో పాల్గొనడం అభినందనీయమని, మూఢనమ్మకాలు, పర్యావరణ పరిరక్షణ పట్ల ప్రజల్లో శాస్త్రీయమైన చైతన్యం తీసుకురావడానికి జన విజ్ఞాన వేదిక నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. చేర్యాల మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ విజేతలుగా ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం విభాగంలో జడ్.పి.హెచ్.ఎస్ వీరన్నపేట విద్యార్థులు పి.వరుణ్, యండి.జుబీర్, పి.సాత్విక్ కుమార్, ప్రైవేటు ఇంగ్లీష్ మీడియం విభాగంలో శ్రీచైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు యం.రమ్యశ్రీ,పి.సింధు, డి.హర్షిణి విజేతలుగా నిలవడం జరిగింది. ఈ సందర్భంగా మండల స్థాయి విజేతలకు మెమెంటో ప్రశంసా పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు తలారి కనకయ్య, టి పి టి ఎఫ్ జిల్లా నాయకులు పి.కొండల్ రెడ్డి, జెవివి మండల బాధ్యులు బి.బిక్షపతి, ఎస్.టీ.యూ నాయకులు కె.స్వర్ణకుమార్, బీ.సంతోష్, మమత వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కొల్లాపూర్‌లో మత్స్యకార దినోత్సవం



**పటాన్‌చెరు, నవంబర్ 21 (జనంసాక్షి) :** మత్స్యకారుల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. శుక్రవారం ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా కొల్లాపూర్ నియోజకవర్గ కేంద్రంలోనీ రాజా వారి బంగ్లా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మహాసభ కార్యక్రమానికి మంత్రులు జూపల్లి కృష్ణారావు,వాకిటి శ్రీహరి, పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, మల్లు రవితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు, నీలం మధు మాట్లాడుతూ మత్స్యకారుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశం ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు పెబ్బేటి మల్లికార్జున్, కాంగ్రెస్ నాయకులు పగిడాల శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ భయ్యా వెంకటస్వామి, నాయకులు సుంకరబోయిన మహేష్, వాకిటి ఆంజనేయులు, చెన్న రాములు, కృష్ణయ్య, కేతురి వెంకటేష్, గాలెన్న, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా మత్స్యకారుల సంఘాలు, వేలాది మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

## చిత్తడి నేలల జాబితాను సిద్ధం చేయాలి



**నారాయణపేట జిల్లా బ్యూరో, నవంబర్ 21 (జనం సాక్షి) :** నారాయణ పేట జిల్లాలో చిత్తడి నేలల (వెట్ ల్యాండ్స్) జాబితాను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో చిత్తడి నేలల (సంరక్షణ మరియు నిర్వహణ) నియమాలు, 2017 ప్రకారం తడి భూముల నోటిఫికేషన్ - రాష్ట్ర ఉత్తర్వులలో చిత్తడి నేలల సర్వే, సరిహద్దులు మరియు నోటిఫికేషన్ కోసం జిల్లా తడి భూముల కమిటీ ఏర్పాటు చేశారు.ఆ కమిటీకి చైర్మన్ గా అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నోటిఫికేషన్ ప్రచురించబడిన తేదీ నుండి 3 నెలల్లోపు జిల్లాలోని అన్ని చిత్తడి నేలల జాబితాను సిద్ధం చేయాలని, 6 నెలల్లోపు తెలియజేయవలసిన చిత్తడి నేలల జాబితాను సిద్ధం చేయాలని ఆమె తెలిపారు. నోటిఫై చేయబడిన ప్రతి తడి భూములకు సమగ్ర నిర్వహణ ప్రణాళికను సమీక్షించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు.చిత్తడి నేలలు (సంరక్షణ మరియు నిర్వహణ) నియమాలు, 2017 ప్రకారం నిర్దేశించిన విధంగా తడి భూముల నోటిఫికేషన్ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడానికి ప్రతి జిల్లాలో ఒక జిల్లా తడి భూముల కమిటీని ఏర్పాటు చేయాలని తెలంగాణ హైదరాబాద్ ప్రధాన అటవీ సంరక్షణాధికారి అభ్యర్థన మేరకు నారాయణ పేట జిల్లా చిత్తడి నేలల కమిటిని ఏర్పాటు చేసినట్లు ఆమె వెల్లడించారు. కాగా ఈ కమిటీకి చైర్మన్‌గా జిల్లా కలెక్టర్, కన్వీనర్ మెంబర్‌గా జిల్లా అటవీ శాఖ అధికారితో పాటు స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్లతో కూడిన 7 మంది సంబంధిత శాఖల అధికారుల బృందం కమిటీ ఉండనుంది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, జిల్లా అటవీ శాఖ అధికారి ప్రసాద్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, జిల్లా మత్స్యశాఖ అధికారి రహమాన్, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి, నీటి పారుదల శాఖ అధికారి బ్రహ్మ నంద రెడ్డి పాల్గొన్నారు.

## హెూంగార్డ్ సిబ్బందికి ఆరోగ్య, ఆర్థిక భద్రత కోసం భీమా



**సంగారెడ్డి టౌన్, నవంబర్ 21 (జనం సాక్షి) :** హెూంగార్డ్ సిబ్బందికి ఆరోగ్య, ఆర్థిక భద్రత కొరకు అదనపు డిజి-హెూంగార్డ్ స్వాతి లక్రా ఆదేశానుసారం శుక్రవారం సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో హెచ్.డి.ఎఫ్.సి, యాక్సిస్ బ్యాంక్, బజాజ్ జనరల్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో హెూంగార్డ్ సిబ్బందికి ప్రమాద, ఆరోగ్య భీమా పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిజేశారు. ఈ కార్యక్రమలో సంబంధిత బ్యాంక్ అధికారులు మాట్లాడుతూ.. తమ బ్యాంకలలో హెూంగార్డ్ శాలరీ అకౌంట్ కలిగి ఉండి, అకౌంట్ హెూల్డర్స్ ఏదైనా ప్రమాదం జరిగి మరణిస్తే వారిపై ఆధారపడిన కుటుంబసభ్యులకు 40 లక్షల రూపాయల భీమా లభిస్తుందని అన్నారు. బజాజ్ జనరల్ ఇన్సూరెన్స్ లో సంవత్సరాలనికి హెూమ్ గార్డ్స్ 11650 రూపాయలు హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లిస్తే, కుటుంబంలోని నలుగురు (భార్య/భర్తతో పాటు ఇద్దరు పిల్లలకు) సభ్యులకు భీమా వర్తిస్తుందని, ఏదైనా ప్రమాదం జరిగితే నలుగురు సభ్యులకు కలిసి సంవత్సరానికి 33 లక్షల రూపాయల వరకు ఆరోగ్య భీమా, చికిత్సకు ముందు 3-నెలలు, చికిత్స అనంతరం 6-నెలల వరకు చెల్లించిన మెడికల్ బిల్లుల తిరిగి చెల్లించెల భీమా సదుపాయం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అరితోష్ పంకజ్ మాట్లాడుతూ పోలీసు వ్యవస్థలో హెూంగార్డ్స్ కీలక పాత్ర పోషిస్తారని, వారి ఆరోగ్యం, ఆర్థిక భద్రత మా భాద్యత అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు.ఎస్పీ సిహెచ్. రఘునందన్ రావ్, ఆర్ఐ లు డానియెల్, రాజశేఖర్ రెడ్డి, హెచ్.డి.ఎఫ్.సి, యాక్సిస్ బ్యాంక్ మేనేజర్స్, బజాజ్ జనరల్ ఇన్సూరెన్స్ రిజినల్ మేనేజర్ హెూంగార్డ్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అధిక మార్కులు సాధించడానికి ప్రత్యేక బోధనలు చేయాలి



**తూప్రాన్, నవంబర్ 21 (జనం సాక్షి) :** విద్యార్థులు అధిక మార్కులు సాధించడానికి ప్రత్యేక బోధనలు చేయాలని జిల్లా విద్యాధికారి విజయ తెలిపారు. మెదక్ జిల్లా నూతన విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తూప్రాన్ జిల్లా పరిషత్ పాఠశాల (బాలురు) ను సందర్శించి సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పాఠశాలలో జరుగుతున్న ప్రాథమిక పాఠశాల స్థాయి కాంప్లెక్స్ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. 100 రోజుల ప్రణాళిక ప్రకారం విద్యార్థులకు బోధించాలని సూచించారు. పరీక్ష తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమం ల మండల విద్యాధికారి పర్వతి సత్యనారాయణ కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్స్ గాంధీ,యాదగిరి ,ప్రకాష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

**అమీన్పూర్, నవంబర్ 21 (జనం సాక్షి) :** సమాజం కోసం పని చేసే ప్రతి జర్నలిస్ట్ ఆరోగ్యం పై శ్రద్ధ పెట్టాలని వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం రామచంద్రాపురం లోని లక్ష్మి గార్డెన్ లో జర్నలిస్టు గిరిప్రసాద్ సంస్మరణ సభ పటాన్చెరువు నియోజకవర్గ జర్నలిస్టు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు రాజకీయ నాయకులు, అధికారులు, నియోజకవర్గస్థాయి జర్నలిస్టులు, జిల్లా స్థాయి జర్నలిస్టులు, గిరి ప్రసాద్ మిత్రులు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ గిరిప్రసాద్ తో నాకు 20 ఏళ్ల అనుబంధం ఉన్నదని, తను ఎప్పుడు ఏ బాధ ఉన్న తన ముఖంలో కనిపించకుండా చిరునవ్వుతో పలకరించేవాడని, జర్నలిస్టు వృత్తిలో అలాంటి వారు అరుదుగా ఉంటారని అన్నారు. గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు అంటే కత్తి మీద సాము లాంటి పని అని, వారికి అనేకనేక ఒత్తిడీలు, బెదిరింపులు ఉంటాయని అన్నిటినీ అధిగమించి అందరి మనుషులను గెలుచుకున్న గిరి గొప్ప మనస్తత్వం కలవారని అన్నారు. డీఎస్పీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో పోలీసుల వృత్తి, జర్నలిస్టుల వృత్తి




ఒకటేనని తమ ఆరోగ్యాలను లెక్కచేయకుండా కవరేజ్ కోసం ఉరుకులు పరుగులు పెడుతుంటారని ఎప్పుడు తింటారో తెలియదు అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు సమాజం కోసమే కాకుండా తమ తమ ఆరోగ్యాలను కూడా చూసుకోవాలని, అప్పుడే తన కుటుంబం కూడా మంచిగా ఉంటుందని అన్నారు. ప్రతి ఒక జర్నలిస్టు తమ ఆరోగ్యం కోసం పట్టించుకోని రోజులో ఒక గంట సమయం యోగ ఎక్సర్సైజ్ లాంటివి చేసి ఫిట్నెస్ గా ఉండాలని యోగ గురు, సీనియర్ జర్నలిస్ట్ విట్టల్ పేర్కొన్నారు. పలువురు జర్నలిస్టు నాయకులు మాట్లాడుతూ గిరి తో 20 సంవత్సరాల అనుబంధాన్ని జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. చిన్న వయసులో గుండె నొప్పితో చనిపోవడం చాలా కలించి వేసిందని అన్నారు. తను 2008 నుండి ఎమ్మెల్సీ, డీజీకేబుల్, మోజో టీవీ మొదలుకొని హెచ్ఎంటీవీ లాంటి చానల్లో పనిచేసిన అనుభవాలను పంచుకున్నారు. తను అందరితో కలివిడిగా ఉండేవాడని, ఎవరితో వృత్తిపరంగా కానీ వ్యక్తిగతంగా కానీ విభేదాలు పెట్టుకోకుండా మెదులుకునేవాడని అన్నారు. జర్నలిస్ట్ గిరి మరణం నియోజకవర్గ స్థాయి జర్నలిస్టులకు తీరని లోటని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ రెడ్డి, తొంట అంజయ్య, టెంపుల్ చైర్మన్ సుధాకర్ యాదవ్, శశిధర్ రెడ్డి, నరసింహారెడ్డి మేరాజ్ ఖాన్, సీనియర్ పాత్రికేయులు సుధాకర్, ఖాన్, మెట్టు శ్రీధర్, బంధం కొమ్ము సాయి, ఓం ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ కనబరచాలి

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**వరంగల్ బ్యూరో, నవంబర్ 21 (జనం సాక్షి) :** శాంతి భద్రతల పరిరక్షణకై నిరంతరం శ్రమించే పోలీసులు తమ వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు తమ కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ మెడికవర్ హాస్పటల్ సహకారంతో వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ శుక్రవారం ప్రారంభించారు. నిరంతరం విధి నిర్వహణకై అంకితమైన పోలీసులతో పాటు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ ఉచిత వైద్య శిబిరంలో కార్డియాలజిస్ట్ ఆర్థోపెడిక్, గైనకాలజిస్ట్, నెఫ్రాలజిస్ట్, ఫిజిషియన్, న్యూరాలజిస్ట్ గాస్ట్రోఎంటరాలజిస్ట్ విభాగాలకు చెందిన వైద్య నిపుణులచే ఈ శిబిరానికి తరలి వచ్చిన పోలీసులు వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు చేపట్టడంతో పాటు వైద్యుల సూచనల మేరకు అవసరమైన వారికి బి ఎండి టెస్ట్ (బోన్ మినరల్ డెన్సిటీ),లిపిడ్ (ప్రొఫైల్), ఈసీజీ (ఎలక్ట్రోకార్డియోగ్రామ్), టు డి ఈకో, ఎల్ ఎఫ్ టి టెస్ట్ (లివర్ ఫంక్షన్ టెస్ట్), జి ఆర్ బి ఎస్ (రాండమ్ బ్లడ్ షుగర్), సి బి పి(కంప్లీట్ బ్లడ్ పిక్చర్)లాంటి వైద్య నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీసులు ఆరోగ్యంగా వున్నప్పుడే సమాజానికి మెరుగైన సేవలు అందించగలరని, ఆరోగ్య పరిరక్షణ కోసం పోలీసులు ఆరోగ్య పరీక్షలకై సమయాన్ని కేటాయించాలని. రెండు రోజుల పాటు నిర్వహించబడే ఈ శిబిరాన్ని పోలీసులు, వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని. ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసిన మెడికవర్ యాజమాన్యం తో పాటు ఇందులో పాల్గొన్న వైద్య నిపుణులు, సిబ్బంది కి పోలీస్ కమిషనర్ కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా హన్మకొండ సెంట్రల్ మెడిసిన్ స్టోర్స్ నుండి సుమారు 5 లక్షల విలువైన మందులను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్, అదనపు డిసిపిలు రవి, సురేష్ కుమార్, శ్రీనివాస్, ప్రభాకర్ రావు, బాల స్వామితో పాటు వైద్య ఆరోగ్య అధికారి అప్పయ్య,ఆర్. ఐ లు, ,మెడికవర్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి

- రాష్ట్ర సమాచార కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి
- హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా అధికారులు, ప్రభుత్వ కార్యాలయాల సమాచార అధికారులతో సమీక్ష..




హనుమకొండ ప్రతినిధి నవంబర్ 21 (జనం సాక్షి) :ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనమే సమాచార హక్కు చట్టం ముఖ్య ఉద్దేశం అని రాష్ట్ర సమాచార కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో సమాచార హక్కు చట్టం, అప్పీళ్ల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రభుత్వ కార్యాలయాల పౌర సమాచార అధికారులతో సమీక్షా సమావేశాన్ని రాష్ట్ర సమాచార కమిషనర్ నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రభుత్వ కార్యాలయాల పౌర సమాచార అధికారులు తమ తమ శాఖల పరిధిలో సమాచార హక్కు చట్టం కింద దాఖలైన వాటి సంఖ్య, పరిష్కరించిన దరఖాస్తులు, ఇంకా పరిష్కరించాల్సిన వాటి గురించి రాష్ట్ర సమాచార కమిషనర్ కు వివరించారు. సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించి ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశాలను ప్రభుత్వ కార్యాలయాల పౌర సమాచార అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సమాచార కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి మాట్లాడుతూ సమాచార కమిషన్ ప్రజలలో ఒక భాగమని పేర్కొన్నారు. ప్రజలు తమకు సమాచారం కావాలని ప్రభుత్వ కార్యాలయాల్లో పౌర సమాచార అధికారులు దరఖాస్తులు స్వీకరించాలని అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన కార్యక్రమంలో సమాచార కమిషనర్ అయోధ్య రెడ్డి పాల్గొనగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ రాథోడ్ రమేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలో సమాచార హక్కు చట్టం దరఖాస్తులు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

# ఇంటి పన్ను వసూల్లో భారీ అవకతవకలు

- చర్య తీసుకోవాలని డిపిఓ కు జిల్లా కేంద్రంలో ఫిర్యాదు
- గతంలో ఇచ్చిన ఫిర్యాదును ఎంపీడీవో పట్టించుకోలేదని
- కాటారం సింగల్ విండో చైర్మన్ ప్రశాంత్ రెడ్డి ఆరోపణ



**కాటారం నవంబర్ 21 (జనం సాక్షి):** కాటారం మండల పరిధిలోని గంగారం గ్రామపంచాయతీలో 2017-2021 మధ్య గ్రామపంచాయతీ కార్యదర్శి ఇంటి పన్ను వసూల్ లో ఒక్కొక్క ఇంటిదగ్గర నాలుగు ఐదు వేల పైన వసూలు చేసి రసీదులు చింపి ఇచ్చారు. ఇంటి పక్కలో ఉన్న వ్యవసాయ కాళీ భూమి లో కూడా ఇల్లు కట్టకుండా కట్టినట్లు ఇంటి నెంబర్ ఇచ్చి 15 వేల రూపాయలు వసూలు చేసినట్లు రైతులు ఆరోపిస్తున్నారు. ఈ మొత్తం దాదాపు 10 లక్షల పైనే వసూలు చేశారని అట్టి డబ్బులు ట్రెజరీలో జమ చేయకుండా వాడుకున్నారని ఆరోపించారు. ఒక రసీదు బుక్కు ను తయారుచేసి ఆ అరసీదు బుక్కులో జమైన మొత్తం ప్రభుత్వానికి లెక్క చెప్పకుండా ఆ బుక్ ను లేకుండా చేశారని దీనివలన అధికారులకు లెక్క దొరకకుండా జాగ్రత్తపడ్డారు . గతంలో పత్రికలో వచ్చిన ఆరోపణలకు ఎంపీడీవో కాటారం గంగారం గ్రామానికి వచ్చి ప్రజలకు తెలియకుండా ఉండి వెళ్లిపోయారని ఫిర్యాదు లో పేర్కొన్నారు. కానీ ప్రజల వద్ద కార్యదర్శి ఇచ్చిన రసీదులు అలాగే ఉన్నాయని వాటిని అధికారులు వస్తే చూపిస్తామని ప్రజలు పేర్కొంటున్నారు . వాటిని జమ చేసి డిపిఓ గారికి సింగిల్ విండో చైర్మన్ తోటపల్లి ప్రశాంత్ రెడ్డి ఫిర్యాదు చేశారు. దీనిపైన సమగ్రమైన దర్యాప్తు జరిపి ప్రజల దగ్గర వసూలు చేసిన డబ్బులను తిరిగి ఇచ్చే విధంగా చొరవ చూపాలని దరఖాస్తులో పేర్కొన్నారు. ఏదేమైనా ఖాళీ భూములు లకు పట్టాలు ఇస్తానని గ్రామ కార్యదర్శి రెవెన్యూ అవతారం ఎత్తి ప్రజలకు కుచ్చుటోపి పెట్టారని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. దీనిపైన స్పందించకుంటే రాష్ట్ర స్థాయి అధికారులకు దరఖాస్తు చేస్తామని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

# మత్స్యకారుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- మహబూబాబాద్ శాసనసభ్యులు మురళి నాయక్



**మహబూబాబాద్ బ్యూరో, నవంబర్ 21(జనం సాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుపరుస్తున్న ఉచిత చేప పిల్లల పంపిణీలో భాగంగా శుక్రవారం మహబూబాద్ జిల్లా కేంద్రంలోని కంబాల చెరువులో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి ముఖ్య అతిథిగా పాల్గొని చేప పిల్లల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో 17 చెరువులో గాను ఇప్పటికే కొన్ని కబ్జాదారుల కోరల్లో ఉన్నటువంటి వాటిని విడిపించి ఎఫ్ టి ఎల్ ఏర్పాటు చేసి బఫర్ జోన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. చెరువు శిఖాలలో ఎలాంటి నిర్మాణాలను ఇతరులు చేయకూడదని సభాముఖంగా కబ్జాదారులను హెచ్చరించారు. మా ప్రభుత్వం నాణ్యమైన చేపపిల్లను పంపిణీ చేస్తున్నదని అట్టి చేపలతో మత్యకారులు అభివృద్ధి బాటలో పయనించాలని వారు కోరారు ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా జిల్లా మత్స్యశాఖ అధికారి శివప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే ప్రారంభమైన చేప పిల్లల పంపిణీ కార్యక్రమం రెండు నియోజకవర్గాల్లో విజయవంతంగా పోయడం జరుగుతుందని నాణ్యమైన చేప పిల్లలు కొలత సరి చూసుకునే మేము ఈ చెరువులలో వదలడం జరుగుతుందని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం, చీఫ్ ప్రమోటార్ కొత్తూరు రమేష్ మాట్లాడుతూ 350 చెరువులు, 72 సొసైటీలు, 4099 మంది సభ్యులు ఉన్నటువంటి మహబూబాబాద్ నియోజక వర్గములో నేటి నుంచి ప్రారంభమైన ఉచిత చేప పిల్లల పంపిణి కార్యక్రమం సజావుగా జరగాలని సొసైటీ అధ్యక్షులు సభ్యులు చెరువు దగ్గరకు వచ్చినటువంటి చేప పిల్లలను సరిచూసుకొని కొలత ప్రకారం లెక్క ప్రకారం తీసుకొని చెరువులలో పోసుకోవాల్సిందిగా కోరారు. ఉచిత చేప పిల్లలు పోసుకొని అభివృద్ధి బాటలో ప్రయాణించాలని ప్రభుత్వము మత్స్యకారుల కోసం ఒక ప్రత్యేకమైన కార్యక్రమం మత్స్యకారుల కొరకే ప్రవేశపెట్టింది అట్టి పథకాన్ని మత్యకారులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ దామెర శ్రీనివాస్, సంఘ అధ్యక్షులు సింగాని అశోక్, కార్యదర్శి పిల్లి దశరథ నడిగడ్డ సంఘ అధ్యక్షులు అనుమతులు గడ్డ సంఘ అధ్యక్షులు గంగపుత్ర సంఘుల అధ్యక్షులు నడిగడ్డ అధ్యక్షులు కొప్పు వీరయ్య సెక్రెటరీ కోళ్ల నాగరాజు కోశాధికారి ఐలయ్య హనుమంతుని గడ్డ అధ్యక్షులు గుర్రం వెంకన్న సెక్రెటరీ ఉత్సవ బాలకృష్ణ కోశాధికారి తోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తే ఉపేక్షించం

- మిల్లర్లు నిర్వాహకులు అవకతవకలకు పాలు పడితే చర్యలు తీసుకోండి
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



**శాయంపేట, నవంబర్ 21 (జనం సాక్షి) :** శాయంపేట మండల కేంద్రంలోని నేరేడుపల్లి, ప్రగతి సింగారం, వసంతపూర్, కొప్పుల గ్రామాలలో భూపాల్ పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు తాలు లేకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకుతీసుకురావాలని, వరి కోసే సమయంలో వరి కోత మిషన్ 18 నుండి20 ఉండి బీ2 ఏ 1 బ్లోయర్ ఆన్ లో ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. దీనివల్ల తాలు అనేది రాకుండా ఉంటుందని తెలిపారు. వరి కోత మిషన్ వారితో, మిల్లర్లతో అధికారులు మీటింగ్ ఏర్పాటు చేసి రైతులకు న్యాయం చేసే విధంగా ఉండాలని తెలిపారు. మిల్లర్లు, సెంటర్ నిర్వాకులు ఎలాంటి అవకతవకలకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోమని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో నారాయణ, సీఐ రంజిత్ రావ్, ఎమ్మార్వో ప్రవీణ్ కుమార్, ఏఓ శ్రీనివాస్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బుచ్చిరెడ్డి, మారేపల్లి బుజ్జన్న, రఘుపతి రెడ్డి, సందీప్ రెడ్డి, కొసరి గోపాల్ ,హింగే భాస్కర్, ఏక శంకర్ మండల నాయకులు వరి ధాన్యం కొనుగోలు సెంటర్ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# వైద్య విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

- విద్యార్థులకు ఎంపీ ల్యాండ్ నిధుల నుండి బస్సు సర్వీసు
- పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**మంచిర్యాల ప్రతినిధి, నవంబర్ 21 (జనంసాక్షి) :** ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్య అభ్యసిస్తున్న వైద్య విద్యార్థులు చదువుకునేందుకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం మంచిర్యాల జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో గల ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థుల పరిచయ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ సులేమాన్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ... ప్రభుత్వ వైద్య కళాశాలలో పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించి నిష్ణాతులైన అధ్యాపకుల ద్వారా విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల అవసరమేరకు ఎం.పి. లాడ్స్ నిధుల నుండి బస్సు సర్వీసు కల్పించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు క్రీడలకు సంబంధించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులు ఏకాగ్రతతో ఇష్టపడి చదివి మంచిర్యాల జిల్లా పేరును రాష్ట్రంలోనే కాకుండా జాతీయస్థాయిలో వినిపించాలని తెలిపారు. తన తండ్రి, అక్క కూడా వైద్య విద్య అభ్యసించారని, విద్యార్థులు వైద్య రంగాన్ని ఎంపిక చేసుకోవడం అభినందనీయమని తెలిపారు. వైద్య విద్య పూర్తి చేసుకుని సమాజంలో ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఇటీవల కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి జల సంరక్షణ పురస్కారాలలో మంచిర్యాల జిల్లాలో జాతీయస్థాయిలో నిలబెట్టి జిల్లా కలెక్టర్ అవార్డు తీసుకోవడం అభినందనీయమని, విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని ఏకాగ్రతతో చదివి మంచిర్యాల జిల్లా పేరును జాతీయస్థాయిలో నిలపాలని ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని, వైద్య విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను సమకూర్చడం జరిగిందని తెలిపారు. 32 ఎకరాల విస్తీర్ణంలో దాదాపు 250 కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మాణం చేపట్టడం జరిగిందని, వైద్య కళాశాలకు అనుబంధంగా చేపట్టిన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులు 2 నెలలలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, జిల్లాలోని లక్షెట్టిపేట, చెన్నూర్, బెల్లంపల్లి ప్రాంతాలలో సామాజిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బందిపై అధికారులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలును వేగవంతం చేయాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ ప్రతినిధి నవంబర్ 21 (జనం సాక్షి) :పత్తి కొనుగోలును మరింత వేగవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మార్కెటింగ్, సీసీఐ అధికారులు, మిల్లుల యాజమాన్యంను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం ఇంద్రనగర్ పరిధిలో ఉన్న భవానీ కాటన్ ఇండస్ట్రీస్ లో పత్తి కొనుగోలు ప్రక్రియను జిల్లా కలెక్టర్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఇక్కడ ఉన్న వే బ్రిడ్జి కాంటా వద్ద కలెక్టర్ స్నేహ శబరీష్, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, ఎల్కతుర్తి మార్కెట్ కమిటీ ఛైర్మన్ సంతాజీ, వైస్ ఛైర్మన్ స్రవంతి, పత్తి రైతు శ్రీనివాస్ లు . పత్తి ని తీసుకువచ్చిన వాహనం వద్ద రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. భవానీ కాటన్ ఇండస్ట్రీస్ కు ఇప్పటి వరకు ఎంత పత్తి వచ్చింది, ఎన్ని క్వింటాల పత్తి వస్తుంది, పత్తి లో సగటుగా తేమ శాతం ఎంత ఉంటుందనే వివరాలను అధికారులు, జిన్నింగ్ మిల్లు యాజమాన్యం ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిన్నింగ్ మిల్లుకు పత్తిని విక్రయించేందుకు పత్తిని తీసుకువచ్చిన ఎల్కతుర్తి మండలం కేశవాపూరు గ్రామానికి చెందిన రైతు శ్రీనివాస్ తో కలెక్టర్ మాట్లాడారు. ఎన్ని ఎకరాల్లో పత్తి పంటను సాగు చేశారని, సాగుకు ఎంత ఖర్చు అయ్యిందని, ఎంత దిగుబడి వచ్చింది, పత్తి కి ఎంత మొత్తం రాబడి వస్తుందని పత్తి రైతు శ్రీనివాస్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రైతు శ్రీనివాస్ ను కలెక్టర్, మార్కెట్ కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పత్తి కొనుగోలులో ఆలస్యం చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ ప్రసాదరావు, ఎల్కతుర్తి మార్కెట్ కార్యదర్శి అశోక్, సీసీఐ అధికారి పంకజ్, ఇతర అధికారులతో పాటు స్థానిక రైతులు పాల్గొన్నారు.

# దుగ్గొండి ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ

- వైద్య ఆరోగ్యశాఖ రాష్ట్ర సంచాలకులు డాక్టర్ రవీందర్ నాయక్



**వరంగల్ ప్రతినిధి, నవంబర్ 21 (జనంసాక్షి):** రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ సంచాలకులు డాక్టర్ రవీందర్ నాయక్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దుగ్గొండికి ఆకస్మికంగా సందర్శించారు. శుక్రవారం దుగ్గొండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని అన్ని గదులు చూడడం జరిగింది. రిజిస్టర్లు రికార్డులు తనిఖీ చేశారు. ఆసుపత్రి సిబ్బందిని సమావేశపరిచి ఆరోగ్య కార్యక్రమాల గురించి సమీక్ష చేశారు. గర్భవతులు 102 సేవలను ఉపయోగించుకుని సాధారణ ప్రసవాలు సమీపంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులలో కావాలని తెలియజేసినారు గర్భవతుల నమోదును ఫస్ట్ ప్రైమ్ మినిస్టర్ లో నే చేయాలని సెకండ్ మిస్టర్ లో ప్రసూతి కావలసిన జాగ్రత్తల గురించి గర్భవతులకు తెలియపరచి సాధారణ ప్రసవాలు 100శాతం కావాలని, ప్రసూతి నిమిత్తం ప్లానింగ్ చేసుకునే విధంగా ప్రోత్సహించాలని దీనివలన తల్లి పాప ఆరోగ్యంగా ఉంటారని వైద్య సిబ్బందికి సూచించారు. వ్యాధి నిరోధక టీకాలు సకాలంలో వేయించాలని వాటి ప్రాముఖ్యతను ఆరోగ్య బోధన ద్వారా గర్భవతులకు సిస్టర్లు ఆశ కార్యకర్తలు సూపర్వైజర్ సిబ్బంది వివరించాలని కోరారు. టీవీ ముత్తు భారత్ అభియాన్ లో భాగంగా టీబి స్క్రీనింగ్ గురించి, ప్రతి శుక్రవారం మంగళవారం డ్రైడే కార్యక్రమం నిర్వహించాలని దోమల, ఈగల వల్ల వచ్చే వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ రవీందర్ నాయక్, లెప్రసీ అండ్ హెచ్ వి ప్రోగ్రాం అధికారి మోహన్ సింగ్, వైద్యాధికారి కిరణ్ రాజ్ సెకండ్ మెడికల్ ఆఫీసర్ రాకేష్ , హెచ్ ఈ ఓ సాంబయ్య, సి హెచ్ ఓ సలోమి , సాంబయ్య స్టాఫ్ నర్స్ సబితా ఎన్సిడీ స్టాఫ్ నర్స్ జ్యోతి, హెల్త్ అసిస్టెంట్ రెహమాన్, సాయికృష్ణ ఏఎన్ఎంలు ఆశాకార్యకర్తలు ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఆరోగ్యవైద్యాధికారి డాక్టర్ బి.సాంబశివరావు, డిప్యూటీ డిఎంహెచ్ఓ ప్రకాష్ కుటుంబ సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# వృద్ధుల సంక్షేమ చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి, నవంబర్ 21, (జనంసాక్షి) :** వయోవృద్ధుల పోషణ సంక్షేమ చట్టంపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, డిసిపి ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్,, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజావాణి కార్యక్రమంలో వయోవృద్ధులకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని, పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టంపై వృద్ధులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఫిర్యాదుదారులకు రక్షణ కల్పించడానికి ఎవరూ లేని పక్షంలో ఓల్డ్ ఏజ్ హోమ్స్/ స్వచ్ఛంధ సంస్థల సహాయంతో సంరక్షించడం జరుగుతుందని, తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం సంబంధించిన విధివిధానాలు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు.

పదవీ విరమణ పొందిన తర్వాత వచ్చే డబ్బులను ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ ఖర్చు చేయాలని రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా అన్నారు . ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం వయోవృద్ధుల సంరక్షణ కొరకు అనేక చర్యలు తీసుకుంటుందని, వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టంపై అందరూ అవగాహన కలిగి ఉండాలని, తద్వారా ప్రభుత్వ సేవలు వినియోగించుకోవచ్చు అని తెలిపారు. ఏదైనా సలహాలు సూచనల కొరకు అధికారులు ఎప్పుడు సిద్ధంగా ఉంటారని తెలిపారు. తల్లిదండ్రులను ఇబ్బంది పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జాతీయస్థాయిలో జల సంరక్షణలో భాగంగా అవార్డు పొందిన జిల్లా కలెక్టర్ ను తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రతినిధులు శాలువాతో సన్మానించారు. వయోవృద్ధులను సత్కరించారు. జిల్లా పౌర సంబంధాల అధికారి ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు జిల్లా కలెక్టర్ పై ప్రత్యేక పాట పాడి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వయోవృద్ధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
22 నవంబర్ 2025

# ప్రజలకు అందుబాటులో సర్కారు వైద్యం

- పేద రోగులకు టెలీ మెడిసిన్‌తో ప్రత్యేక వైద్య సేవలు
- ప్రయోజనం పొందుతున్న బాధిత రోగులు ప్రభుత్వ మల్కాజిగిరి ఆసుపత్రితో సీహెచ్‌సీలు, పీహెచ్‌సీలు అనుసంధానం
- ఉస్మానియా, గాంధీ, నిమ్స్ నుంచి కూడా రోగులకు సేవలు
- నగర శివారు మేడ్చల్ జిల్లాలో ఒక కేంద్ర,3 కమ్యూనిటీ, 38 పీహెచ్‌సీలు,112 బస్తీ,70 పల్లె దవాఖానాలు

**ప్రజలకు సర్కారు వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తోంది. ప్రభుత్వ వైద్య రంగంలో టెలీ మెడిసిన్‌ను ప్రవేశపెట్టడంతో ప్రత్యేక వైద్య సేవలు బస్తీ, పల్లెవాసుల ధరిచేరుతున్నాయి. టీవీ, కంప్యూటర్ విధానంలో రోగులను పరిశీలించి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే అల్పాదాయ వర్గాలకు ఇది వరంగా మారుతోంది.**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 21 (జనం సాక్షి) :** నగర శివారు మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లాలో మల్కాజిగిరిలోని జిల్లా ఆసుపత్రితో పాటు మూడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, 12 సీహెచ్ సీలు, 24 యూపీహెచ్‌సీలు అనుసంధానం చేశారు. వీటి పరిధిలో వందలాది మంది పేద ప్రజలు టెలీ మెడిసిన్ సేవలు పొందారు. జిల్లా వ్యాప్తంగా 24 యూపీహె చ్‌ఎస్. 4 పీహె చ్‌సీలు, ఒక ఏరియా ఆసుపత్రి,మూడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లను మల్కాజిగిరి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి అనుసంధానం చేశారు. అలాగే, హైదరాబాద్ లోని ఉస్మానియా, నిమ్స్, గాంధీ ప్రభుత్వ ఆసుపత్రులకు మల్కా జిగిరి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని అనుసందానం చేశారు. మేడ్చల్ జిల్లాకు చెందిన 40 ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాల నుంచి కూడా రోగులు ఇక్కడి సేవలు పొందేలా ఏర్పాటు చేశారు. అన్ని కేంద్రాల్లో టెలీ మెడిసిన్ సేవలు నిరంతరం కొనసాగుతున్నాయని జిల్లా వైద్యారోగ్య శాఖ డాక్టర్ .సి.ఉమాగౌరీ పేర్కొంటున్నారు.

### టెలీమెడిసిన్ సేవలు ఇక్కడ నుంచే..

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఘట్కేసర్, మేడ్చల్,శామీర్‌పేట కమ్యూనిటీహెల్త్ సెంటర్లు, మూడుచింతలపల్లి, కీసర, జవహర్‌నగర్, కుషాయిగూడ, శ్రీరంగవరం, నారపల్లి, ఉప్పల్, మల్కాజిగిరి, కుత్బుల్లాపూర్, బాలానగర్, అల్వాల్ పీహెచ్‌సీలతో పాటు మచ్చబొల్లారం, సుభాష్‌నగర్, పర్వతానగర్, మూసాపేట్, జగద్గిరిగుట్ట, ఎల్ల మ్మబండ హంసపేట్, కూకట్పల్లి, కుత్బుల్లాపూర్, షాపూర్‌నగర్, గాజులరామారం సూరారంకాలనీ, వినాయకనగర్, ఏకలవ్యనగర్, మౌలాలీ, సఫిల్‌గూడ, మల్లాపూర్, వెంకట్‌రెడ్డినగర్, నాగోల్, కొత్తపేట్, బోడుప్పల్, పీర్జాదిగూడ, చర్లపల్లి, పేట్‌బాషీరాబాద్ యూపీహెచ్‌సీలకు చెందిన రోగులు మల్కాజిగిరి జిల్లా ఆసుపత్రి సమన్వయంతో ప్రత్యేకసేవలను వినియోగించుకుంటున్నారు.

### సమన్వయంతో సేవలు..

అనారోగ్య సమస్యలతో ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాలను సంప్రదిస్తున్న బాధిత రోగులను అక్కడి వైద్యులు పరీక్షిస్తున్నారు. వారికి నిపుణుల సేవలు అవసరమైతే వెంటనే మల్కాజిగిరి జిల్లా ఆసుపత్రి టెలీ మెడిసిన్ వైద్యులను సంప్రదిస్తున్నారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం వైద్య నిపుణులు రోగుల సేవలకు అందుబాటులో ఉంటారు. ప్రతీ రోజు ఉదయం 9 గంటల నుంచి పేర్లు నమోదు చేస్తూ... మధ్యాహ్నం 2గంటల వరకు సేవలందిస్తున్నారు. ప్రధాన ఆస్పత్రి నుంచి నేరుగా ప్రత్యేక



వైద్యనిపుణులు టీవీ, కంప్యూటర్ ద్వారా పీహెచ్‌సీలకు అనుసంధానం చేసిన ట్యాబ్, టీవీ, కంప్యూటర్లో రోగితో మాట్లాడి సమస్యలు తెలుసుకుంటారు.తర్వాత స్థానిక వైద్యాధికారికి సలహాలు, సూచనలు అందిస్తూ చికిత్సలు అందిస్తున్నారు.శస్త్రచికిత్సలు అవసరమైన వారిని రీఫర్ చేయాలని సూచిస్తున్నారు.ఇలా ప్రాణాంతక రోగాలను ప్రాథమిక దశలో నియంత్రిస్తున్నారు.

### జిల్లాలో లేని సేవలకు హైదరాబాద్ నుంచి....

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో అవకాశం లేని ఎండోక్రై నాలజీ, కార్డ్యియాలజీ, న్యూరాలజీ, సైక్రియాటిక్ నెఫ్రాలజీ ఆంకాలజీ, పల్మనాలజీ, సైకో థెరపీ విభాగాలకు చెందిన నిపుణులు హైదరాబాద్‌లోని ఉస్మా నియా, నిమ్స్, గాంధీ ఆస్పత్రుల నుంచి టెలీ మెడిసన్ సేవలను అందిస్తున్నారు. టెలీ మెడిసిన్ ద్వారా సోమవారం-డెర్మటాలజీ, గైనకాలజీ, మంగళవారం-ఆప్తమాలజీ, ఈఎన్‌టీ,బుధవారం,-జనరల్, మెడిసిన్. గురువారం-పీడియాట్రిక్, జనరల్ సర్జన్,గైనకాలజీ,శుక్రవారం -గైనకాలజీ. శనివారం-ఆర్థోపెడిక్ వైద్య సేవలను బాధిత రోగులకు అందిస్తున్నారు.

### మేడ్చల్ జిల్లాలో సర్కారు ఆసుపత్రులివే..

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని ఇసీఐఎల్‌లో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటుతో జిల్లా ప్రజలకు వైద్య సేవలు మరింతగా పెరిగాయి. ప్రభుత్వ మెడికల్ కాలేజీకి అనుబంధంగా మల్కాజిగిరి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో 70 పడకల సంఖ్యను 220కి పెంచారు. దీంతో మల్కాజిగిరి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయి. ఈసీఐఎల్‌లో మెడికల్ కాలేజీకి అనుబంధంగా ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేశారు.దీంతో ప్రజలకు పూర్తి స్థాయిలో ప్రజలకు వైద్య సేవలు అందుతున్నాయి. జిల్లాలో ఘట్కేసర్, మేడ్చల్,శామీర్‌పేటల్లో కమ్యూటీ హెల్త్ సెంటర్(సీహెచ్‌సీ)లు, 28 యూపీహెచ్‌పీసీలు, 12 పీహెచ్‌పీలు, 112 బస్తీ దవాఖానాలు, 70 పల్లె దవాఖానాలు ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నాయి.

## నూతన సాంకేతికతతో కేసుల దర్యాప్తు వేగవంతం

- ఎస్పీ కె.నరసింహా




**సూర్యాపేట ప్రతినిధి, నవంబర్ 21 (జనంసాక్షి) :** ప్రజల భద్రత, రక్షణకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ కె.నరసింహ అన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారుల నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించారు.గత నెలలో జరిగిన నేరాల స్థితిగతులను సమీక్షించారు. అనంతరం కేసు దస్త్రాలను పరిశీలించి సిబ్బందికి సూచనలు సలహాలు అందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల భద్రత, రక్షణకు నిరంతరం కృషి చేయాలని సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు.తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ప్రవేశపెడుతున్న అత్యాధునిక సాంకేతికతను సద్వినియోగం చేసుకొని కేసుల దర్యాప్తులో వేగంగా పనిచేయాలని సూచించారు.నూతన సాంకేతికత గురించి అవగాహన కల్పించారు.నేర నిరూపణలో సిబ్బంది సాంకేతిక సామర్థ్యం కలిగి ఉండాలని, ఫిర్యాదులపై త్వరగా స్పందించి సంఘటన స్థలానికి త్వరగా చేరుకోవాలని అన్నారు. రాత్రిళ్ళు పెట్రోలింగ్ పటిష్టంగా ఉండాలని, కేసులు పెండింగ్ లేకుండా వేగంగా దర్యాప్తు చేయాలని సూచించారు.కేసుల్లో నేరస్తులకు త్వరగా శిక్షలు పడేలా పని చేయాలని, పోక్సో కేసుల్లో, మహిళా సంబంధ కేసుల్లో వేగంగా దర్యాప్తు చేసి కోర్టులతో సమన్వయంగా పని చేసి నేరస్తులకు శిక్షలు పడేలా కృషి చేయాలని పేర్కొన్నారు.పోలీస్ పని విభాగాల్లో సమర్ధవంతంగా పని చేయాలని, వేగవంతమైన సేవలు అందించినప్పుడే ప్రజల్లో నమ్మకం పెరుగుతుందని అన్నారు.ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించవద్దని,కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రోడ్డు ప్రమాదంలో ఒక్క ప్రాణం కూడా పోకుండా సిబ్బంది పని చేయాలని దిశా నిర్దేశం చేశారు.నిత్యం తనిఖీలు నిర్వహిస్తూ వాహనదారులను, ప్రజలను రోడ్డు భద్రత పట్ల అప్రమత్తం చేయాలని సూచించారు.నేరాల నివారణలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ఎక్కువ మొత్తంలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసేలా ప్రజలను, వ్యాపారులను ప్రోత్సహించాలని అన్నారు. ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలకు, అక్రమ రవాణాలకు పాల్పడితే అలాంటి వారిని ఉపేక్షించమని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఏఎస్పీ రవీందర్ రెడ్డి, డీఎస్పీలు ప్రసన్నకుమార్, శ్రీధర్ రెడ్డి, డిసిఆర్బి డిఎస్పి రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ హరిబాబు, ఇన్స్పెక్టర్లు ప్రతాప్ లింగం, రామకృష్ణా రెడ్డి, నాగేశ్వరరావు, నరసింహారావు, రాజశేఖర్, వెంకటయ్య, ఎస్ఐలు, ఐటి కోర్ సిబ్బంది, డిసిఆర్బి సిబ్బంది పాల్గొన్నారు.

## 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన



**కొండమల్లేపల్లి, నవంబర్ 21 (జనంసాక్షి) :** కొండమల్లేపల్లి మండల పరిధిలో గాజీనగర్ గ్రామంలో 3 కోట్లు 50 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించబోయే 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణానికి శుక్రవారం ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ భూమిపూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగం సుస్థిరంగా అభివృద్ధి చెందేందుకు స్థిరమైన విద్యుత్ సరఫరా అత్యంత కీలకం అని రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రజాప్రభుత్వ లక్ష్యమన్నారు. గాజీనగర్ ప్రాంతంలో ఉన్న లో వోల్టేజ్ సమస్యను పూర్తిగా నివారించి రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా చేయడం తమ ప్రథమ కర్తవ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ విద్యాసాగర్, ఏడి సైదులు, నేనావత్ లక్కిదాస్, సీనియర్ నాయకులు నాయిని మాధవరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహా, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఏ సిరాజ్ ఖాన్, పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, మాజీ ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి, మేకల శ్రీనివాస్ యాదవ్, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి, మాజీ జడ్పిటిసి సలహాదారులు పసునూరి యుగేందర్ రెడ్డి, బొడ్డుపల్లి సైదులు, మాడుగుల యాదగిరి, అబ్బనబోయిన శ్రీనివాస్ యాదవ్, పంచాయతీ సెక్రటరీ డాకు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణాల జోరు...ఇందిరమ్మ ఇండ్లు..

- మొదట విడతలో పూర్తిగా కావోస్తున్న ఇందిరమ్మ ఇళ్లు
- బిల్లుల చెల్లింపులలో జాప్యం లేకుండా అధికారుల పర్యవేక్షణ

**మణుగూరు, నవంబర్ 21 (జనం సాక్షి) :** తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు పథకం మణుగూరు మండలంలో పురోగతిలో ఉంది. పేదల సొంతింటి కలను నిజం చేయాలని ఉద్దేశంతో నిర్మాణాలు జోరందుకున్నాయి. నిర్మాణ బిల్లులు చెల్లింపును వారంలో ఒకరోజు అప్పటివరకు ఉన్న పురోగతి ప్రకారం పనులను లెక్కలోకి తీసుకొని బిల్లులు చెల్లింపుల ప్రక్రియ జరుగుతోంది. మొదటి విడతలో మంజూరైన లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించింది. దీంతో లబ్ధిదారులు వేగంగా పనులు చేపడుతున్నారు. పనులలో ఎలాంటి జాప్యం లేకుండా ప్రభుత్వ అధికారులు పర్యవేక్షణ చేపట్టారు. ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన కొలతల ప్రకారం నిర్మించాలని దానికంటే ఎక్కువ గదులు విస్తరించడం వల్ల బిల్లులు రావడం ఇబ్బందిగా ఉంటుందని అధికారులు సూచిస్తున్నారు.

### మంజూరైన ఇళ్లు 3500..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇల్లు 3500 మంజూరయ్యాయి. మణుగూరు మండలంలో మొదటి విడతగా 495 మంజూరు చేశారు. రెండో విడతలో 3005 మంది లబ్ధిదారులకు మంజూరు చేశారు. మొదటి విడుదల ప్రతి మండలానికి ఒక గ్రామ పంచాయతీ చొప్పున తొమ్మిది మండలాలకు తొమ్మిది గ్రామాలు ఎంపిక చేసి ఇల్లు కేటాయించారు. మణుగూరు మండలంలో మొత్తం 495 ఇల్లు మంజూరు కాదు అందులో బేస్మెంట్ లెవెల్ (బిఎల్) 305 గోడల నిర్మాణం (ఆర్ ఎల్) 151, స్లాబ్ లెవెల్ (ఆర్ సి) 56 నిర్మాణాలు జరుగుతున్నాయి ఇంకా మొదలు పెట్టనవి 90 ఇళ్లు ఉన్నాయి.



ఇచ్చిన గడువు ప్రకారం లబ్ధిదారులు పూర్తి చేయాలి.

### వేగంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం..



మణుగూరు మండలంలో ఇల్లు నిర్మాణాలు వేగంగా చేపడుతున్నారు బిల్లుల చెల్లింపులలో ఎలాంటి జాప్యం జరగటం లేదు వారంలో ఒకరోజు బిల్లును చెల్లింపు జరుగుతోంది లబ్ధిదారులకు ఇల్లు మంజూరైన తర్వాత లేటుగా మొదలు పెట్టడం వల్ల పూర్తి నిర్మాణం ఇంకా కాలేదు. అన్ని పూర్తి అయ్యేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

**గృహ నిర్మాణ శాఖ అధికారి డి. సంతోష్**

## మత్స్యకారులను ఆర్థికంగా అభివృద్ధి చేస్తాం

- పెండ్లిపాకల చెరువులో 9 లక్షల చేప పిల్లల విడుదల
- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**కొండమల్లేపల్లి, నవంబర్ 21 (జనంసాక్షి) :** మత్స్యకారులను ఆర్థికంగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పెండ్లిపాకల చెరువులో ఉచిత చేప పిల్లలను విడుదల చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ సందర్భంగా గంగపుత్రులకు, ప్రజలందరికీ మత్స్యకారుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాది భారీ వర్షాలు కురవడంతో జలాశయాలు, చెరువులు, నీటి వనరులన్నీ జలకల సంతరించుకున్నందున మత్స్యకారుల కుటుంబాల్లో సిరులు కురవాలన్నారు. మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చేప పిల్లల పెంపకంపై దృష్టి సారించింది అన్నారు. దేవరకొండ నియోజకవర్గంలో అన్ని చెరువులలో ఒక కోటి 30 లక్షల చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేస్తామని తెలిపారు. పెండ్లిపాకల చెరువులో రొయ్యల పెంపకానికి అనువైన ప్రాంతం కావడంతో ఈ ఏడాది రొయ్య పిల్లలను కూడా చెరువులో విడుదల చేశామన్నారు. చేపల ఉత్పత్తి



గణనీయంగా పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ ఏడి రాజారాం, డీఎఫ్ఓ మారయ్య, మత్స్య సహకార సంఘం చైర్మన్ నేనావత్ సక్రు నాయక్, సీనియర్ నాయకులు నాయిని మాధవ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఏ సిరాజ్ ఖాన్, పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీదర్ రెడ్డి, మేకల శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో సత్తాచాటిన ఎక్సలెంట్ విద్యార్థులు

- విద్యార్థులను అభినందించిన పాఠశాల యాజమాన్యం

**పినపాక, నవంబర్ 21 (జనం సాక్షి) :** పినపాక మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం జనవిజ్ఞాన వేదిక తెలంగాణ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ పోటీలలో ఎక్సలెంట్ భాషా హై స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ పోటీలలో మండలంలోని ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. మండల స్థాయిలో నిర్వహించిన ఈ పోటీలలో లో ఎక్సెంట్ భాష హై స్కూల్ బయ్యారంకు చెందిన విద్యార్థులు త్రిశాంత్, హేమ శ్రీ, శ్రీలేఖ చెకుముకి టాలెంట్ టెస్ట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచి ఔరా అనిపించారు. పోటీలో గెలుపొందిన ఎక్సలెంట్ భాష హై స్కూల్ కు చెందిన విద్యార్థులు పినపాక ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే .రమణ చేతుల మీదుగా ప్రథమ బహుమతిని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల స్థాయిలో ఇటువంటి చెకుముకి టాలెంట్ టెస్టులను నిర్వహించడం వలన




విద్యార్థుల యొక్క ప్రతిభను గుర్తించవచ్చని సూచించారు. చెకుముకి టాలెంట్ టెస్ట్ ల వలన విద్యార్థుల మేధాశక్తిని పెంపొందించవచ్చని ఈ టెస్టులు నిర్వహించిన జన విజ్ఞాన వేదిక తెలంగాణ నిర్వహకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.చెకుముకి టాలెంట్ పోటీలలో ప్రథమ బహుమతిని పొంది తల్లిదండ్రులకు పాఠశాల ఉపాధ్యాయులు యాజమాన్యం గర్వించే విధంగా విద్యార్థులు చక్కటి ప్రతిభ కనబరిచారని ఎక్సలెంట్ భాష హై స్కూల్ యాజమాన్యం విద్యార్థులను ప్రశంసించారు. చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వాహకులు జన విజ్ఞాన వేదిక తెలంగాణ పినపాక మండల కన్వీనర్ బి రాంబాబు పోటీ పరీక్షలో గెలుపొందిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## సమస్యలు పరిష్కరించడానికి చెంచుల వద్దకే కలెక్టర్, ఎమ్మెల్యేలు

- ఆదిలక్ష్మి అనే చెంచు మహిళ ఫిర్యాదుతో స్పందించిన కలెక్టర్
- చెంచు కాలనీ సందర్శించి సమస్యల పరిష్కారం చేసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

**తిరుమలగిరి (సాగర్), నవంబర్ 21 (జనంసాక్షి) :** చెంచుల సమస్యలు పరిష్కరించడానికి చెంచుల వద్దకు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేతో సహా జిల్లా యంత్రాంగం వచ్చి వారి సమస్యలను పరిష్కరించిన సంఘటన తిరుమలగిరి సాగర్ మండలంలోని చెంచు తండాలో జరిగింది . జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజా పాలనలో భాగంగా మహిళ ఉచిత బస్సు లో చేసి తన చిన్న బిడ్డతో కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి , రెండు గంటల సమయం లైనులో వేచి ఉండి తమ యొక్క సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళింది. ఈ సందర్భంగా ఆమె కలెక్టర్తో తాము చెంచులము ఎక్కడో అడవి ప్రాంతంలో మారుమూల ప్రాంతంలో జీవిస్తూ ఉంటామని, తమ ఆధారుకార్డులు సరిగా లేవని వాటిలో చిరునామాలు సరిగా ఉండకపోవటం ,చిన్నపిల్లలకు ఆధార్ కార్డులు లేకపోవడంతో ప్రభుత్వం నుండి



లభించవలసిన ఎటువంటి సంక్షేమ పథకాలు కూడా లభించడం లేదని, కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్ళింది. దీంతో కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డితో కలిసి,రెవిన్యూ యంత్రాంగం ద్వారా అక్కడి సమస్యల పై వివరాలు సేకరించారు. ప్రధానంగా అక్కడ ప్రజలు ఆధార్ కార్డులు, సరైన ధ్రువపత్రాలు లేకపోవడంతో ప్రభుత్వం ద్వారా ఎటువంటి సంక్షేమ పథకాలు అందడం లేదని గ్రహించారు. మూల సమస్యను పరిష్కరించేందుకు ఆమె జిల్లా అధికార యంత్రాంగాన్ని మొత్తాన్ని అక్కడకు తీసుకువచ్చి, వారి సమస్యలను అక్కడే పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకున్నారు. శుక్రవారం ఉదయం 8 గంటలకే ఆమె చెంచు తండాకు ఎమ్మెల్యేతో కలిసి చేరుకొని, అక్కడ ప్రజలతో మాట్లాడి ,వారి సమస్యలను తెలుసుకొని , సమస్యలన్నీ పరిష్కారం అయ్యే విధంగా అక్కడే అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా చెంచు తండాలోనే మీసేవ కేంద్రాన్ని ,ఆధారు నమోదు కేంద్రాలను ఏర్పాటు చేసి ఒకేరోజు అక్కడి ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకున్నారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠిలు మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వం ద్వారా లభించే అన్ని రకాల పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ఇది వారి యొక్క హక్కు అని, ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని వెంటనే పరిష్కరిస్తామని అక్కడ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా చెంచు కాలనీ ప్రజలు అధికార యంత్రాంగం మొత్తం తమ వద్దకే వచ్చి తమ సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకున్నందుకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ,ఎమ్మెల్యే జయవీర్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, పిడి రాజ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాస్, తహసీల్దార్ అనిల్ కుమార్ డిప్యూటీ తహసీల్దార్ నాగమణి ఈడీఎం దుర్గారావు, అధికారులు రెవెన్యూ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలలో వ్యర్థాల ద్వారా ఆదాయం పొందేలా ప్రణాళికలు రూపొందించాలి

- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




**సూర్యాపేట ప్రతినిధి, నవంబర్ 21 (జనంసాక్షి) :** వ్యర్థాల ద్వారా ఆదాయం చేకూర్చేలా మున్సిపల్ అధికారులు ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు,ఇంజనీరింగ్ అధికారులు,శానిటరీ ఇన్‌స్పెక్టర్లతో వ్యర్థాల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలలో సేకరించిన వ్యర్థాలను డంపింగ్ యార్డ్ లలో గానీ, వ్యర్థాలను వేరు చేసే కేంద్రాలలో గాని ఘన వ్యర్థ పదార్థాలలోని తడి, పొడి, ప్లాస్టిక్, రీ సైక్లింగ్ చేసే వాటిని వేరు చేసి మట్టిలో సహజంగా విచ్ఛిన్నమయ్యే పదార్థాల ద్వారా ఎరువులు తయారు చేసి ఆదాయం చేకూర్చుకోవాలని అన్నారు.అన్ని మున్సిపాలిటీలలో వ్యర్థాలను వేరు చేసే కేంద్రాల కార్యకలాపాలు నిర్వహించేలా చూడాలని సూచించారు.పర్యావరణానికి హాని కలిగించే విష పదార్థాలు , పారిశ్రామిక వ్యర్థాలు లాంటి కాలుష్యపు నీరు చెరువులలో, కాలువలలో కలవకుండా సరైనా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కె.సీతారామారావు,మున్సిపల్ కమిషనర్లు హన్మంత రెడ్డి, రమాదేవి, శ్రీనివాస రెడ్డి, మున్వర్ అలీ,ఇంజనీరింగ్ అధికారులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# విపణి

# ఆల్‌టైమ్ కనిష్టానికి రూపాయి

• నష్టాల్లో ముగిసిన సూచీలు..



**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు మన మార్కెట్ సూచీలపై ప్రభావం చూపాయి. దీంతో రెండు రోజుల వరుస లాభాల అనంతరం సూచీలు ఈ వారాన్ని నష్టాలతో ముగించాయి. రూపాయి బలహీనపడడమూ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎస్‌బీఐ బజాజ్ ఫైనాన్స్ షేర్లలో అమ్మకాలు సూచీలపై ఒత్తిడి పెంచాయి. సెన్సెక్స్ ఉదయం 85,347.40 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 85,632.68) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 85,187.84 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 400.76 పాయింట్ల నష్టంతో 85,231.92 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 124 పాయింట్ల నష్టంతో 26,068.15 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో మారుతీ టాటా స్టీల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, బీఈఎల్ షేర్లు నష్టాలు చవిచూశాయి. మారుతీ సుజుకీ, మహీంద్రా అండ్ మహీంద్రా, టీఎంపీవీ, ఐటీసీ, ఏషియన్ పెయింట్స్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 62 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4038 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. దేశీయ కరెన్సీ రూపాయి విలువ మరింత క్షీణించింది. డాలరుతో పోలిస్తే రూపాయి విలువ తొలిసారి 89 మార్కును చేరుకుంది. గురువారం 88.67గా ఉన్న రూపాయి విలువ ఒక్కరోజులోనే 87 పైసలు బలహీనపడి 89.55కు చేరింది. అంతర్జాతీయ మార్కెట్లతో పాటు మన మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు రూపాయి పతనానికి కారణమయ్యాయి. ఈ ఏడాది సెప్టెంబర్ 30న 88.85 వద్ద కనిష్ఠాన్ని తాకిన రూపాయి.. అక్టోబర్ 14న మరోసారి 88.81 వద్ద కనిష్ఠాన్ని తాకింది. మరోవైపు డాలర్ క్రమంగా బలపడుతోంది. డాలర్ ఇండెక్స్ ప్రస్తుతం 100.05 వద్ద ట్రేడవుతోంది.

## నెలకు. 11వేలు ఆదాతో రూ. కోటి!

### ఇదిగో ఫార్ములా

**న్యూఢిల్లీ:** సరైన ఆదాయం పొందాలంటే.. సిస్టమేటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ ఒక ఉత్తమమైన మార్గం. 11-12-20 ఫార్ములా ప్రకారం.. ఇందులో పెట్టుబడి పెడితే.. కోటీశ్వరులు అవుతారని నిపుణులు చెబుతున్నారు. ఇదెలా సాధ్యమో ఇక్కడ వివరంగా తెలుసుకుందాం. ఈ ఫార్ములా ప్రకారం.. నెలకు రూ. 11,000 రూపాయలు 20 ఏళ్లు పెట్టుబడిగా పెడితే, 12 శాతం రిటర్న్‌తో రూ. కోటి పొందవచ్చు. 20 సంవత్సరాలు.. నెలకు రూ. 11000 చొప్పున పెట్టుబడిగా పెడితే మొత్తం రూ. 26.40 లక్షలు అవుతుంది. 12 శాతం రిటర్న్ ఆశిస్తే.. మీరు చక్రవడ్డీ రూపంలో మరో రూ. 83.50 లక్షల ఆదాయం పొందవచ్చు. అప్పుడు మీరు ఇన్వెస్ట్ చేసిన అసలు + వచ్చిన చక్రవడ్డీ రెండూ కలిపితే.. కోటి రూపాయలు కంటే ఎక్కువ ఆదాయం వస్తుందన్నమాట. ఇక్కడ తప్పకుండా గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటంటే.. మీకు వచ్చే రిటర్న్ బాగున్నప్పుడే.. ఎక్కువ ఆదాయం వస్తుంది. మీ పెట్టుబడికి ఎక్కువ లాభం రావడానికి కారణం.. చక్రవడ్డీ. ఎందుకంటే మీ పెట్టుబడి కంటే.. ఎక్కువ వడ్డీ రూపంలోనే యాడ్ అవుతుంది. మీరు పెట్టిన పెట్టుబడి.. ఆ పెట్టుబడికి వచ్చిన వడ్డీపై కూడా మీరు రిటర్న్ ఆశించవచ్చు. ఈ కారణంగానే మీరు 20 ఏళ్లలో భారీ ఆదాయం ఆశించవచ్చు. ఇక్కడ గుర్తుంచుకోవాల్సిన విషయం ఏమిటంటే.. పెట్టుబడికి లాంగ్ టర్మ్ ఉత్తమమైన ఎంపిక.

## ఇక్కడ అద్దె కన్నా సొంతిల్లు చవక!

**న్యూఢిల్లీ:** రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో సాధారణంగాఇల్లు కొనడం కంటే అద్దెకు ఉండటం చవక. కానీ అమెరికా నగరం పిట్స్‌బర్గ్‌లో ఇందుకుభిన్నం. ఇక్కడ ఇల్లు కొనడం నిజంగా అద్దె కంటే చవకగా మారింది. అందుకే కొత్త గృహ కొనుగోలుదారులకు ఇది ఆకర్షణీయ గమ్యస్థానం అవుతోంది. రియల్టర్.కామ్ సీనియర్ ఎకనామిక్ రీసెర్చ్ విశ్లేషకురాలు హన్నా జోన్సవరం ప్రకారం.. అక్టోబర్‌లో పిట్స్‌బర్గ్, అమెరికాలో అత్యంత చవకైన ప్రధాన హౌసింగ్ మార్కెట్‌గా ర్యాంకుయింది. ఇక్కడ ఇళ్లసగటు లిస్టింగ్ ధర 2.5లక్షలడాలర్లు (దాదాపు రూ. 2కోట్లు) ఇది జాతీయ సగటుకంటే 1.5లక్షల (సుమారురూ. 1.25 కోట్లు) డాలర్లపైగానేతక్కువ. ఈనగరంలోఐదు సంవత్సరాల క్రితం ఇళ్లసగటు ధర 234,900 డాలర్లుఉండగా, ఇప్పటి ధరలు కేవలం 6శాతం మాత్రమే పెరిగాయి. మిగతా పెద్ద నగరాలతో పోలిస్తే ఇది చాలా స్థిరమైన పెరుగుదల. ఇంకాఆన్‌లైన్ రియల్ ఎస్టేట్ ప్లాట్‌ఫామ్ ఒకటి వేసవిలో ఇచ్చిన వివరాల ప్రకారం.. ప్రధాన యూఎస్ మెట్రో నగరాల్లోఅద్దె కంటే ఇల్లు కొనడం మరింత చవకగా ఉన్న ఏకైక నగరం పిట్స్‌బర్గ్. 30% స్తోమత నియమం ప్రకారం కూడామధ్యస్థ ఆదాయ కుటుంబాలు ఇక్కడ ఇల్లు కొనగలగడం చాలా సులభం. జూలైలో పిట్స్‌బర్గ్ మాత్రమే మధ్యస్థ ఆదాయ కుటుంబం మార్కెట్‌లో ఉన్న ఇళ్లలో 50% కంటే ఎక్కువను భరించగలమెట్రోగా నిలిచింది. యూఎస్వ్యాప్తంగా ఇళ్ల ధరలు అందుబాటులో లేకుండా పోతున్నా, పిట్స్‌బర్గ్ మాత్రం ఇప్పటికీ చాలా కుటుంబాలకు అద్భుతమైన అవకాశాన్ని అందిస్తోంది. రియల్టర్.కామ్ ప్రకారం.. ప్రస్తుతం ఇక్కడిమార్కెట్లో 5,842 ఇళ్లు ఉన్నాయి. అంటే ప్రతిఒక్కరిబడ్జెట్‌కి అనువుగాఇక్కడఇల్లులభిస్తుంది.



## ఖరీదైన కారును కొనుగోలు చేసిన నటాషా..

**న్యూఢిల్లీ:** టీమిండియా క్రికెటర్ హార్దిక్ పాండ్యా మాజీ భార్య, డ్యాన్సర్ నటాషా స్టాంకోవిచ్ ఖరీదైన కారును కొనుగోలు చేసింది. ప్రముఖ లగ్జరీ కార్ల కంపెనీ ల్యాండ్ రోవర్ డిఫెండర్‌ను సొంతం చేసుకుంది. ఈ కారు విలువ దాదాపు రూ. 3 కోట్లకు పైగానే ఉన్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కాగా.. నటాషా స్టాంకోవిచ్ గతంలో క్రికెటర్ హార్దిక్ పాండ్యాను వివాహం చేసుకుంది. దాదాపు నాలుగు సంవత్సరాల తర్వాత జూలై 2024లో అతనితో విడిపోయింది. ఈ మాజీ జంటకు అగస్త్య అనే కుమారుడు ఉన్నారు. విడిపోయినప్పటికీ బాబుకు తల్లిదండ్రులుగా కొనసాగుతున్నారు. నటాషాతో విడాకుల తర్వాత హార్దిక్ ప్రస్తుతం మోడల్ మహికా శర్మతో డేటింగ్‌లో ఉన్నారు. అయితే విడాకుల తర్వాత నటాషా తన వ్యక్తిగత జీవితాన్ని చాలా గోప్యంగా ఉంచుతోంది. తాను మళ్లీ ప్రేమలో పడేందుకు సిద్ధంగా ఉన్నానని ఇటీవలే ప్రకటించింది.

## గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 6.37 | ₹ 6.39 |

## బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

| ₹ 1,13,650 | ₹ 1,23,980 |
|---|---|
| (22 క్యారెట్లు) | (24 క్యారెట్లు) |

## వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹ 1,61,000

## అప్పుడు రూ.30 లక్షలు.. ఇప్పుడు లక్షల కోట్ల కంపెనీ!

### కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ విజయపథం





కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్, శుక్రవారంతో 40 సంవత్సరాల కార్యకలాపాలను పూర్తి చేసుకుంది. ఈ విషయాన్ని ఉదయ్ కోటక్ తన ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. "నేటికి సరిగ్గా సంవత్సరాల క్రితం, నేను ముంబైలోని ఫోర్ట్‌లో 300 చదరపు అడుగుల కార్యాలయంలో రూ. 30 లక్షల మూలధనంతో ఒక కంపెనీని ప్రారంభించాను. అదే కోటక్ మహీంద్రా బ్యాంక్. మారుతున్న కాలంతో పాటు ఇది కూడా వృద్ధి చెందింది. పుట్టినరోజు శుభాకాంక్షలు... తుమ్ జియో హజారో సాల్" అని ఉదయ్ కోటక్ తన ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు. కోటక్ మహీంద్రా బ్యాంక్ కథ 1985లో ప్రారంభమైంది. ఉదయ్ కోటక్ తన కుటుంబ వస్త్ర వ్యాపారంలో ముందుకు సాగడానికి ఆసక్తి చూపలేదు. కానీ తన కుటుంబ సంస్థ కోటక్ %ఈ% కో. అనుబంధంగా కోటక్ క్యాపిటల్ మేనేజ్‌మెంట్ ఫైనాన్స్ లిమిటెడ్‌ను రూ. 30 లక్షలతో ప్రారంభించారు. అదే సమయంలో హార్వర్డ్ విశ్వవిద్యాలయం నుంచి తిరిగి వచ్చిన మహీంద్రా గ్రూప్ వైర్మన్ ఆనంద్ మహీంద్రా కూడా సంస్థలో భాగం కావడానికి రూ. 4 లక్షలు పెట్టుబడి పెట్టారు. ఆ తరువాత కోటక్ మహీంద్రా బ్యాంకుగా మారింది. ఈ రోజు బ్యాంకు మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 4.2 లక్షల కోట్లుగా ఉన్నట్లు తెలుస్తోంది.

ఆనంద్ మహీంద్రా ట్వీట్

కోటక్ బ్యాంకు 40 ఏళ్ల ప్రయాణంలో ఆనంద్ మహీంద్రా కూడా అభినందనలు తెలిపారు. "నీ ప్రయాణం నిజంగా ఒక అద్భుతం, ఉదయ్" అని చెబుతూనే ఒక ఫోటోను షేర్ చేశారు. మీరు తదుపరి లక్ష్యాన్ని సాధించడానికి ప్రయత్నిస్తున్నప్పుడు.. నేను మిమ్మల్ని మీ బృందాన్ని ప్రోత్సహిస్తూనే ఉంటాను' అని అన్నారు.

**కోటక్ మహీంద్రా గ్రూప్ గురించి**

1985లో ప్రారంభమైన కోటక్ మహీంద్రా గ్రూప్ భారతదేశంలోని ప్రముఖ ఆర్థిక సేవల సంస్థలలో ఒకటి. ఫిబ్రవరి 2003లో, గ్రూప్ ప్రధాన సంస్థ అయిన కోటక్ మహీంద్రా ఫైనాన్స్ లిమిటెడ్, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి బ్యాంకింగ్ లైసెన్స్‌ను పొందింది, భారతదేశంలో బ్యాంకుగా మారిన మొట్టమొదటి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ 'కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్' అయింది. కోటక్ మహీంద్రా గ్రూప్ (గ్రూప్) ప్రతి రంగాన్ని కవర్ చేసే విస్తృత శ్రేణి ఆర్థిక సేవలను అందిస్తుంది. వాణిజ్య బ్యాంకింగ్ నుంచి స్టాక్ బ్రోకింగ్, మ్యూచువల్ ఫండ్స్, లైఫ్ అండ్ జనరల్ ఇన్సూరెన్స్ %ఈ% ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ వరకు విభిన్న ఆర్థిక అవసరాలను తీరుస్తుంది. కోటక్ మహీంద్రా గ్రూప్ గల్ఫ్ రీజియన్, సింగపూర్, మారిషస్‌లలోని అనుబంధ సంస్థల ద్వారా ప్రపంచవ్యాప్తంగా విస్తరించి ఉంది. లండన్, న్యూయార్క్, దుబాయ్, అబుదాబి, సింగపూర్, మారిషస్‌లలో దీని కార్యాలయాలు ఉన్నాయి. 31 మార్చి 2025 నాటికి, కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ జాతీయ స్థాయిలో 2,148 శాఖలు, 3,295లు (క్యాష్ రీసైక్లర్లు సహా) కలిగి ఉంది.



# పాకిస్థాన్ వ్యవస్థలకు డిజిటల్ షాక్!

**సరిహద్దుల్లో కవ్వింపులకు దిగుతూ, భారత్‌పై పదే పదే విషం చిమ్మే పాకిస్థాన్‌కు ఇప్పుడు దాని సొంత వ్యవస్థలోనే పెద్ద ఎదురుదెబ్బ తగులుతోంది. దేశంలోని కీలకమైన ప్రభుత్వ సంస్థల డేటా లీక్ అయినట్లు 'ఇండియన్ సైబర్ ఫోర్స్' అనే హ్యాకింగ్ గ్రూప్ ప్రకటించింది. ఈ హ్యాకింగ్‌కు సంబంధించిన వివరాలు కూడా బహిరంగంగా వెల్లడిస్తోంది.**

**ఇస్లామాబాద్:** పాకిస్థాన్ ప్రభుత్వ వ్యవస్థల్లో ఉన్న బలహీనతలు, నిర్లక్ష్య వైఖరిని ఈ ఘటన ఎత్తిచూపుతోంది. భారత సైబర్ నిపుణుల ధాటికి పాకిస్థాన్ ప్రభుత్వ సంస్థల గోప్యత అల్లకల్లోలం అవుతోంది. 'ఇండియన్ సైబర్ ఫోర్స్' అందించిన వివరాల ప్రకారం, ఈ హ్యాకింగ్ ఆపరేషన్‌లో పాకిస్థాన్‌కు చెందిన పలు కీలక విభాగాల నుంచి భారీ మొత్తంలో సమాచారం లీక్ అయింది. ఇది కేవలం ఒక సర్వర్ హ్యాక్ కావడం కాదు, ఆ దేశ వ్యవస్థాగత భద్రతపై జరిగిన డిజిటల్ దాడి. పోలీసు రికార్డులు, పాస్‌పోర్ట్ డేటా: పౌరుల వ్యక్తిగత, గోప్యమైన సమాచారం, పోలీసు రికార్డు వెరిఫికేషన్ డేటా (2.2 జీబీ), పాస్‌పోర్ట్ వివరాలు బహిర్గతమయ్యాయి. ఆర్థిక డేటా: ఫెడరల్ బోర్డ్ ఆఫ్ రెవెన్యూ ఐరిస్ పోర్టల్ నుంచి 150 జీబీకి పైగా డేటా లీక్ అయింది. ఇందులో పౌరుల %ఐఐ% (జాతీయ ఐడీలు), పేర్లు, ఫోన్ నంబర్లు, చిరునామాలు, అత్యంత గోప్యమైన ట్యాక్స్ రికార్డులు ఉన్నాయి. రైల్వే: పాకిస్థాన్ రైల్వే ఉద్యోగుల వివరాలు ల్యాండ్ మేనేజ్‌మెంట్ (భూమి నిర్వహణ) డేటా లీక్ అయ్యింది. విద్యుత్, ఫార్మసీ: విద్యుత్ బిల్లుల సమాచారం, నెక్స్ ఫార్మాస్యూటికల్స్ వంటి ఫార్మసీ కంపెనీల నుంచి 24 జీబీకి పైగా సున్నితమైన డేటా (బ్యాంకు ఖాతాలు, ప్రైవేట్ ఈమెయిల్స్, పాస్‌వర్డ్‌లు) బహిర్గతమైంది. విద్య: టెక్నికల్ ఎడ్యుకేషన్, ఒకేషనల్ ట్రైనింగ్ అథారిటీ సైట్ కూడా హ్యాక్ చేశారు. ఆపరేషన్ సింధూర్‌-ర్యాన్సమ్‌వేర్ దాడి: ఈ బృందం ఆపరేషన్ సింధూర్ సమయంలో పాకిస్థాన్ అధికారిక వెబ్‌సైట్ల సర్వర్లపై ర్యాన్సమ్‌వేర్ దాడిని కూడా నిర్వహించినట్లు ప్రకటించింది. సిస్టమ్‌లను ఎన్‌క్రిప్ట్ చేసినప్పటికీ దాని తీవ్రతను గోప్యంగా ఉంచింది. ఈ భారీ డేటా ఉల్లంఘన పాకిస్థాన్ ప్రభుత్వ సంస్థల డిజిటల్ భద్రతా వైఫల్యాన్ని స్పష్టం చేస్తోంది. జాతీయ ఐడీలు, పన్ను రికార్డులు, పోలీసు డేటా వంటి అత్యంత సున్నితమైన సమాచారాన్ని భద్రపరచడంలో పాకిస్థాన్ ప్రభుత్వ సంస్థలు కనీస భద్రతా ప్రమాణాలను పాటించలేదన్నది బహిరంగ రహస్యం.



**ఆర్థిక అనిశ్చితి ప్రభావం**

ఆర్థికంగా తీవ్ర ఒత్తిడిలో ఉన్న పాకిస్థాన్ సైబర్ భద్రతా మౌలిక సదుపాయాలపై తగినంత పెట్టుబడి పెట్టడం లేదు. వ్యవస్థలను అప్‌డేట్ చేయకపోవడం, నిపుణులను నియమించుకోకపోవడం వంటి నిర్లక్ష్యం కారణంగానే ఈ వ్యవస్థలు హ్యాకర్లకు లక్ష్యాలుగా మారుతున్నాయి. పౌరుల గోప్యతకు ప్రమాదం ఈ లీక్‌ల ద్వారా పాకిస్థాన్ పౌరుల వ్యక్తిగత వివరాలు, ఆర్థిక సమాచారం, వారి గుర్తింపు కార్డుల డేటా అంతా హ్యాకర్ల చేతుల్లోకి వెళ్లింది. ఇది ఐడెంటిటీ థెఫ్ట్, ఆర్థిక మోసాలు, పౌరుల పట్ల శత్రు దేశాల గూఢచర్య కార్యకలాపాలకు సులభతరం చేసే అవకాశం ఉంది. ఇండియన్ సైబర్ ఫోర్స్ జరిపిన ఈ దాడి భారత సైబర్ నిపుణుల బలం, సామర్థ్యాన్ని చాటుతోంది. భారత్ పట్ల పాకిస్థాన్ కవ్వింపులకు దీనితే సరిహద్దుల్లోనే కాకుండా డిజిటల్ వేదికపై కూడా దీటైన సమాధానం ఇవ్వగలదని ఈ సంఘటన రుజువు చేసింది. ఈ ఆపరేషన్ పాకిస్థాన్ వ్యవస్థాగత బలహీనతలకు హెచ్చరిక. నిత్యం భారత్‌పై ద్వేషాన్ని పెంచి పోషిస్తూ, ఉగ్రవాదానికి ఆశ్రయం ఇస్తున్న పాకిస్థాన్.. తమ సొంత దేశ పౌరుల అత్యంత గోప్యమైన డేటాను కూడా కాపాడుకోలేకపోవడం ఆ దేశ ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ఠ. భారత్ తనపై జరుగుతున్న ప్రతి దాడికి ధీటుగానే కాకుండా, డిజిటల్ రంగంలో కూడా గట్టి సమాధానం ఇవ్వగలదనే సంకేతాన్ని పంపుతుంది.




## ఏఐ ఇన్‌ఫ్రా కోసం ఫాక్స్‌కాన్‌తో ఓపెన్‌ఏఐ జట్టు

**న్యూఢిల్లీ:** ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న టెక్నాలజీ మౌలిక సదుపాయాల అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ఏఐ డేటా సెంటర్ల కోసం అత్యాధునిక హార్డ్‌వేర్‌ను రూపొందించడానికి ఓపెన్‌ఏఐ ఫాక్స్‌కాన్‌తో భాగస్వామ్యాన్ని ప్రకటించింది. ఈ సహకారం ద్వారా ఫాక్స్‌కాన్, ఓపెన్‌ఏఐలు కలిసి డేటా సెంటర్ సర్వర్ ర్యాక్‌లను అభివృద్ధి చేస్తాయి. ముఖ్యంగా ఈ ర్యాక్‌లను యూఎస్ అంతటా ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తుంది. ఇందులో భాగంగా దేశంలో డేటా సెంటర్ సౌకర్యాల కోసం అవసరమైన కేబులింగ్, పవర్ సిస్టమ్స్, ఇతర కీలక పరికరాలను ఉత్పత్తి చేయాలని ఫాక్స్‌కాన్ యోచిస్తోంది. అయితే, ఈ ఒప్పందంలో నిర్దిష్ట కొనుగోలు నిబంధనలు ఏవీ లేవని ఇరు సంస్థలు స్పష్టం చేశాయి. ప్రపంచంలో విలువైన ప్రైవేట్ సంస్థల్లో ఒకటైన ఓపెన్‌ఏఐ ఏఐ సరఫరా గొలుసుపై మరింత నియంత్రణ సాధించడానికి చురుగ్గా చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా గత కొన్ని నెలల్లో క్లౌడ్ కంప్యూటింగ్ ప్రొవైడర్లు, చిప్ తయారీదారులైన ఎన్‌వీడియా కార్ప్, అడ్వాన్స్‌డ్ మైక్రో డివైజెస్ ఇంక్(ఏఎండీ) వంటి కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. ఓపెన్‌ఏఐతో తాజా ఒప్పందం ఫాక్స్‌కాన్‌కు ఎంతో కలిసొస్తుందని కొందరు భావిస్తున్నారు. ఈ భాగస్వామ్యం ఏఐ పర్యావరణ వ్యవస్థలో తన కార్యకలాపాలను విస్తరించడానికి దీర్ఘకాలిక వ్యూహాన్ని సూచిస్తున్నాయి. కాగా, ఫాక్స్‌కాన్ విడిగా ఏఐ డేటా సెంటర్లను అన్వేషించడానికి ఇంట్రిన్సిక్‌తో ఉమ్మడి వెంచర్‌ను ప్రకటించింది.

## కీలక శాఖను వదులుకున్న నితీశ్

**పట్నా(జనంసాక్షి):** బిహార్‌లో సీఎం నీతీశ్ కుమార్ సారథ్యంలో కొలువుదీరిన కొత్త ప్రభుత్వంలో మంత్రులకు శాఖల కేటాయింపు చేపట్టారు. మంత్రిత్వశాఖల కేటాయింపుల్లో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. దాదాపు 20 ఏళ్ల పాటు తన వద్ద ఉన్న కీలకమైన హోంశాఖను సీఎం నీతీశ్ వదులుకున్నారు. అత్యంత కీలకమైన ఈ శాఖను ఈసారి భాజపా సీనియర్ నేత, డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌధరికి కేటాయించారు. మంత్రులకు శాఖల కేటాయింపునకు సంబంధించి శుక్రవారం అధికారిక నోటిఫికేషన్ విడుదలైంది. మరో డిప్యూటీ సీఎం, భాజపా నేత విజయ్ కుమార్ సిన్హాకు రెవెన్యూ, భూసంస్కరణలు, భూగర్భగనుల శాఖను అప్పగించారు. సీఎం నీతీశ్ వద్ద సాధారణ పరిపాలన విభాగం, క్యాబినెట్ సెక్రటేరియట్, విజిలెన్స్ తదితర శాఖలు మాత్రమే ఉన్నాయి. మరోవైపు, జేడీయూతో పొత్తు పెట్టుకున్న ప్రతిసారీ భాజపా చేతిలో ఉన్న ఆర్థిక శాఖను ఈసారి జేడీయూకి కేటాయించడం గమనార్హం. దీంతో ఆర్థిక, వాణిజ్య పన్నుల శాఖలను జేడీయూ సీనియర్ నేత బిజేంద్ర ప్రసాద్ యాదవ్‌కు అప్పగించారు. జేడీయూ సీనియర్ నేత శ్రావణ్ కుమార్‌కు గ్రామీణాభివృద్ధి, రవాణాశాఖ కేటాయించగా.. అదే పార్టీకి చెందిన అశోక్ చౌదరికి గ్రామీణ పనుల విభాగం శాఖను కేటాయించారు. జేడీయూ నేత విజయ్ చౌదరికి భవన నిర్మాణం, జలవనరులు, పార్లమెంటరీ వ్యవహారాల శాఖలు అప్పగించగా.. మదన్ సాహ్నీకి సాంఘిక సంక్షేమ మంత్రిత్వశాఖను కేటాయించారు. భాజపా నేత శ్రేయసి సింగ్‌కు క్రీడలు, ఐటీ శాఖ అప్పగించిన నీతీశ్.. ఆ పార్టీకి చెందిన నేతలు అరుణ్ శంకర్ ప్రసాద్‌కు పర్యాటక శాఖ, సంజయ్ టైగర్‌కు కార్మిక శాఖను అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

## ఉదయపూర్‌లో బిలియనీర్ కుమార్తె పెళ్లి

జైపూర్: లేక్ సిటీ, ప్రశాంతతకు నెలవైన ఉదయపూర్ (రాజస్థాన్) నగరం పలువురు సెలబ్రిటీల వివాహాలకు ఫేవరెట్ హాట్‌స్పాట్. ప్రస్తుతం ఈ రాజ నగరం మరో గొప్ప విలాసవంతమైన వివాహానికి వేదికగా మారనుంది. అమెరికన్ బిలియనీర్ వ్యాపారవేత్త రామరాజు మంతెన కుమార్తె నేత్ర మంతెన, అమెరికాకు చెందిన వరుడు వంశీ గదిరాజు వివాహ వేడుక జరుగనుంది. రాజస్థాన్ నడిబొడ్డున ఒక స్టార్-స్టడెడ్ ఈవెంట్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుమారుడు డొనాల్డ్ ట్రంప్ జూనియర్ కూడా వస్తారని అంచనా. దీంతో ఈ నగరం ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోంది. ఇక్కడ భద్రతను కట్టుదిట్టం చేశారు. దాదాపు 40 దేశాల నుండి 126 మంది ప్రత్యేక అతిథులుగా హాజరు కానున్నారు. నవంబర్ 21-22 తేదీలలో ఉదయపూర్‌లో రెండు రోజుల పాటు ఘనంగా డెస్టినేషన్ వెడ్డింగ్ జరుగనుంది. ఫార్మాస్యూటికల్ సీఈఓ రామరాజు మంతెన కుమార్తె నేత్ర మంతెన, వంశీ గదిరాజు కళ్యాణం అంగరంగ వైభవంగా జరుగనుంది. డొనాల్డ్ ట్రంప్ జూనియర్‌తోపాటు, జెన్నిఫర్ లోపెజ్, జస్టిన్ బీబర్ వంటి హాలీవుడ్ స్టార్‌లు, పలువురు సినీ, రాజకీయ రంగ ప్రముఖులు అతిథులుగా విచ్చేయనున్నారు. లీలా ప్యాలెస్‌లో వేడుకలు జరుగనున్నాయి. బాలీవుడ్ సెలబ్రిటీలు హృతిక్ రోషన్, రణవీర్ సింగ్, నోరా ఫతేహి, మాధురీ దీక్షిత్, దియా మీర్జా, షాహిద్ కపూర్ నోరా ఫతేహి, వరుణ్ ధావన్, కృతి సనన్, జాన్వీ కపూర్, జాక్వెలిన్ ఫెర్నాండెజ్ తదితరులు ప్రత్యేక ఆకర్షణగా ఉండనున్నారు.

## ఆ పెయింటింగ్ ధర ఏకంగా రూ.487 కోట్లు!

• అందులో ఇంత కథ ఉందా!

ఓ మహిళా కళాకారిణి చిత్రించిన పెయింటింగ్ వేలంలో రికార్డు స్థాయిలో ధర పలికింది. అది కూడా ఒక మహిళ ప్రాణంపోసిన కళాకృతికే ఈ ఘనత దక్కడం అందర్నీ ఆశ్చర్యానందంలో ముంచెత్తింది. పురుష కళాకారులను అందర్నీ వెనక్కినెట్టి మరీ ఇంత పెద్దమొత్తంలో ధర పలకడంతో ఆ చిత్రంలో దాగున్న విశేషం ఏంటని సర్వత్రా ఆసక్తి రెకెత్తించింది. అది ఆ కళాకారిణి స్వీయ చిత్రమట. అందులో పొందుపర్చిన భావం, దాని వెనుకున్న కథ వింటే..ఈ చిత్రంలో ఇంత అర్థవంతమైనదా అని ఆశ్చర్యం కలుగక మానదు. మరి ఆ పెయింటింగ్ కథ కమామీషు ఏంటో చకచక చదివేద్దామా.! ఆ అపురూపమైన కళాఖండాన్ని చిత్రించింది మెక్సికన్ కళాకారిణి ఫ్రిడా కహ్లో. దీన్ని ఎల్ సుయెనో (లా కామా)" అనే పేరుతో 1940లో చిత్రించింది. "ది డ్రీమ్ (ది బెడ్)" అనే ఆర్ట్‌వర్క్ విభాగంలో భాగంగా ఇది వేలంలో ఏకంగా రూ. 487 కోట్లకు అమ్ముడుపోయింది. అది కూడా ఒక్క నాలుగు నిమిషాల్లోనే ఈ రేంజ్‌లో పలకడం విశేషం. మునుపటి రికార్డుని బ్రేక్ చేసింది ఈ ఆర్ట్. గతంలో అమెరికాకు చెందిన మరో మహిళా కళాకారిణి జార్జియా ఓ'కీఫ్ పేరు మీదున్న రికార్డును ఈ పెయింటింగ్ బ్రేక్ చేసింది. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా అంతర్జాతీయ వేలం సంస్థ సోథెబైస్ పేర్కొంది. ఈ చిత్రం కళాకారిణి కహ్లో కెరీర్‌లో కీలకమైన దశాబ్దంలో చిత్రించిన పెయింటింగ్ అట ఇది. కహ్లో మాజీ ప్రేమికుడు హత్యకు గురైన ఏడాది, ఆ తర్వాత ఆమె విడాకులు పునర్వివాహం పరిణామాల మధ్య ఆమె మనసులో చెలరేగిన భావోద్వేగాన్ని వివరిస్తుంది. సింపుల్‌గా చెప్పాలంటే.. పూర్తిగా ఇది ఆమె వ్యక్తిగత చిత్రం. ఆకాశంలో మేఘాల మధ్య తేలియాడుతున్నట్లు కనిపించే మంచంలో, డైనమైట్ కర్రలతో చుట్టబడిన కాళ్లతో కూడిన అస్థిపంజరం పడుకుని ఉంటుంది. అలాగే దానికింద ఉన్న మరో బెడ్‌పై పూల పందిరిలో హాయిగా నిద్రిస్తున్నట్లు కళాకారిణి కనిపిస్తుంది. పై బెడ్‌లో డైనమైట్‌తోప్పబడిన అస్థిపంజరం



శారీరకంగా, మానసికంగా కష్ట సమయాల్లో ఆమె స్థితిస్థాపకతను సూచిస్తుంది. అలాగే కింద బెడ్‌పై సర్వాంగ సుందరంగా ఆకుల పందిరిలో పడుకున్నట్లు కనిపిస్తున్న చిత్రం..ఆమె సంబంధాలు, అనారోగ్యంతో చేస్తున్న పోరాటాన్ని తెలుపుతుంది. అంతేగాదు మెక్సికన్ సంస్కృతి, జానపద మూలాంశాలు, యూరోపియన్ సర్రియలిజం(మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత ఐరోపాలో ఉద్భవించిన ఒక కళాత్మక ఉద్యమం) వంటివి ప్రస్ఫుటంగా కనిపిస్తాయి. ఈ పెయింటింగ్ కంటే 1932 నాటి పెయింటింగ్ "జిమ్సన్ వీడ్/వైట్ ఫ్లవర్ నంబర్ 1" 2014లో 44.4 మిలియన్లు (రూ. 391 కోట్లు) పలకడం విశేషం. దీన్ని ఆమె భర్త, కుడ్యచిత్రకారుడు డియెగో రివెరాతో కలిసి చిత్రించింది. కాగా, 1954లో మరణించిన ఫ్రిడా కహ్లో, గొప్ప చిత్రకారులలో ఒకరిగా మంచి గుర్తింపు పొందిన కళాకారిణి. ముఖ్యంగా సెల్ఫ్(వ్యక్తిగత చిత్రాలకు) పెయింటింగ్‌లకు పేరుగాంచిన కళాకారిణి. ఆ పెయింటింగ్స్ అన్నీ తరచుగా ఆమెకున్న శారీరక మానసిక బాధల్ని వ్యక్తపరుస్తాయి. ఆమె బాల్యంలో పోలియోతో బాధపడింది. ఆ తర్వాత బస్సు ప్రమాదం తర్వాత తీవ్ర గాయాలపాలైంది. ఆయా కష్ట సమయాల్లో తన మానసిక స్థితిని ప్రతిబింబించేలా చిత్రిస్తుందామె. నిజంగా ఒక చిత్రం ఇన్ని విషయాలను వెల్లడిస్తుందా..అని ఆశ్చర్యంగా అనిపిస్తోంది.

# జర్నలిస్టుల పెండింగ్ సమస్యలు

## కలెక్టర్‌కు టిడబ్ల్యుజెఎఫ్ వినతి

- ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు తక్షణ కేటాయింపు
- అక్రిడిటేషన్ కార్డుల జారీని సత్వరం పూర్తి చేయాలి
- ఆరోగ్య బీమా క్లెయిమ్‌లు, హెల్త్ స్కీమ్‌ను బలోపేతం చేయాలి
- సంక్షేమ పథకాలు అర్హ జర్నలిస్టులకు వేగంగా అందించాలి



**కోరుట్ల, నవంబర్ 21 (జనంసాక్షి) :** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యుజెఎఫ్) రాష్ట్ర అడ్‌హాక్ కమిటీ పిలుపుమేరకు భారీ బృందం సోమవారం కలెక్టరేట్‌ను ముంగిట్లో దిగింది. జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి కరుణాకర్ రావు, కార్యదర్శి తరల్ల అతిక్ నేతృత్వంలో పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు కలెక్టర్ బి.సత్యప్రసాద్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. విధి నిర్వహణలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పనిచేసే జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఆర్థిక, సామాజిక ఇక్కట్లను కార్యదర్శి తరల్ల అతిక్ సవివరంగా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు తక్షణం కేటాయించాలని, అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియను సరళీకరించి జాప్యం తొలగించాలని, పెండింగ్‌లో ఉన్న ఆరోగ్య బీమా క్లెయిమ్‌లను వేగవంతం చేయాలని, రిస్క్ ఉన్న వృత్తికి ప్రత్యేక హెల్త్ స్కీమ్‌ను మరింత బలోపేతం చేయాలని లిఖితపూర్వకంగా కోరారు. అలాగే ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇళ్లు, ఇతర సంక్షేమ పథకాలు సత్వరం అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఈ అంశాలన్నింటినీ సానుకూలంగా పరిగణనలోకి తీసుకున్నారు. జర్నలిస్టుల సంక్షేమంపై ప్రభుత్వానికి పూర్తి చిత్తశుద్ధి ఉందని, పెండింగ్ సమస్యలను సంబంధిత శాఖాధికారులతో చర్చించి త్వరలోనే సానుకూల ఫలితాలు సాధించే దిశగా అడుగులు వేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యుడు సోమ జీవన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పైడిమల్ల రాజు, కుశనపెల్లి రాజేందర్, జిల్లా నాయకులు అక్కినపెల్లి బాబు, అల్లకొండ సుధాకర్, కంటే ప్రశాంత్, గజాబింకర్ నవీన్, బెజ్జరపు శివరాం, బత్తిని అంజయ్య తదితరులతోపాటు జిల్లావ్యాప్తంగా పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## కిచిడి ఇలానే వుంటుందా..?: ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి నవంబర్ 21 (జనంసాక్షి) :** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంస్కృత పాఠశాలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఉమేష్ తో కలిసి శుక్రవారం పరిశీలించారు.వారు పాఠశాలలోని తరగతి గదులను, విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన వసతులు,భోజనం మరియు ఫలహారాల నాణ్యత, ఉపయోగిస్తున్న సామాగ్రి తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు మరింత మెరుగైన విద్యా వాతావరణం,నాణ్యమైన భోజనం మరియు అవసరమైన సౌకర్యాలు కల్పించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. విద్యార్థులకు తయారు చేసిన కిచిడీని పరిశీలించి ఇది కిచిడేనా ఇలాగే ఉంటుందా విద్యార్థులు ఎలా తింటారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు.గురుకుల పాఠశాలలోని మెను,వేద పాఠశాలలోని మేను పరిశీలన చేసి ఆ విధంగా మీ వద్ద మెను తయారు చేసి వారం రోజుల్లోగా నాకు అందజేయాలన్నారు. పాఠశాలలో విద్యార్థులతో ఒక కమిటీని వేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు.అయన వెంట ఆలయ ఈఈ రాజేష్, డీఈలు రఘునందన్,మైపాల్ రెడ్డి, ఏఈఓ జయకుమారి, సూపరింటెంట్ శ్రీనివాస్ శర్మ, కళాశాల ప్రిన్సిపాల్ మల్లారెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.





# మహిళలు ఆరోగ్యంపై మరింత శ్రద్ధ వహించాలి

## పెద్దపెల్లి జిల్లా వైద్యాధికారి శ్రీవాణి

**ముత్తారం నవంబర్ 21(జనంసాక్షి ) :** మహిళలు తమ ఆరోగ్యం పై మరింత శ్రద్ధ వహించాలని క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకుంటూ అనారోగ్యాల బారిన పడకుండా చూసుకోవాలని పెద్దపెల్లి జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణి అన్నారు.మహిళా ఆరోగ్య వికాస్ తరంగిణి ఆధ్వర్యంలో శుక్రవారం ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత మహిళా ఆరోగ్య శిబిరాన్ని ఆమె సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవలి కాలంలో మహిళలు క్యాన్సర్ వ్యాధి బారిన పడుతున్నారని ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా తగు సమయంలో గుర్తించలేక పోతుండడంతో ప్రమాదం బారిన పడుతున్నారని అని అన్నారు.గ్రామీణ ప్రాంత మహిళలు ప్రజలు ఎప్పటికప్పుడు క్యాన్సర్ నిర్ధారణ వైద్య పరీక్షలు చేయించుకొని వాటి బారిన పడకుండా ఉండాలని తెలిపారు.ఈ వ్యాధిపై గ్రామీణ ప్రాంత మహిళలలో మరింత అవగాహన కల్పించేలా స్వచ్ఛంద సంస్థల కృషి అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ కోశాధికారి అశోక్ రావు,మహిళా ఆరోగ్య సమన్వయకర్త సుజాత,లీలావతి,మాధురి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ,పిఏసిఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరి రావు తోపాటు తదితరులు పాల్గొన్నారు

## స్థానిక ఎన్నికల్లో బీసీలకు పార్టీ కోటా కాదు

# రాజ్యాంగ బద్ధంగా కోటా ఇవ్వాలి

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి నవంబర్ 21 (జనం సాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం పార్టీ గుర్తులు లేని పంచాయతీ ఎన్నికలను పార్టీ పర రిజర్వేషన్లతో జరిపిస్తామనడం విడ్డూరమని శుక్రవారం బీసీ సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బిసి సంఘ నాయకులు మాట్లాడుతూ రిజర్వేషన్లకు తూట్లు పొడిచే విధంగా,పార్టీ పరంగా రిజర్వేషన్లతో పంచాయతీ ఎన్నికలు జరిపిస్తామంటే, ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడేదిలేదన్నారు.స్థానిక ఎన్నికల్లో బీసీలకు పార్టీ కోటా కాదని,రాజ్యాంగ బద్ధంగా, చట్టబద్ధంగా వాటాయిచ్చి తీరాలన్నారు. పార్టీ పరంగా రిజర్వేషన్లతో ఎన్నికలను జరిపే నిర్ణయాన్ని విరమించుకోవాలని, లేదంటే డిసెంబర్ 1 నుండి 9 వరకు జరుగు ప్రజాపాలన వేడుకలను బీసీ సంఘాలతో అడ్డుకుంటమన్నారు.బీఫారాలు,పార్టీ గుర్తులు లేని పంచాయతీ ఎన్నికలను 42 శాతం బీసీలకు పార్టీ పరంగా రిజర్వేషన్లు కల్పిస్తామని కేబినెట్లో నిర్ణయం తీసుకొవడాని నిరాసిస్తూ వేములవాడలో బీసీ సంఘం కార్యాలయం ముందున వివిధ బీసీ సంఘాల నేతలు నల్ల రిబ్బల్లను ధరించి భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మరియు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా



జ్యోతిభా పులే గార్ల చిత్ర పటాలకు వినతి పత్రాలను సమర్పించామన్నారు. కామారెడ్డి బహిరంగ సభలో స్థానిక ఎన్నికల్లో, విద్య,ఉపాధి,ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించి తీరుతామని బీసీ డిక్లరేషన్ చేసి,అధికారంలోకి వచ్చాక కేంద్రం మేడలు వంచైన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా, శాస్త్రీయంగా,రాజ్యాంగ బద్ధంగా కల్పించి తీరుతామని పదే పదే చెప్పిన ప్రభుత్వం ఇప్పుడేమో కేంద్రానికి పంపిన బీసీ బిల్లులు పెండింగ్లో ఉన్నాయని,కోర్టులు అంగీకరించడం లేదని సిఎం చేతులెత్తేసి, పార్టీ గుర్తులు, బీఫారాలు లేని పంచాయతీ ఎన్నికలను 42 శాతం పార్టీ పరంగా రిజర్వేషనల్లు కల్పిఇస్తామని మొన్నటి కేబినెట్లో నిర్ణయం తీసుకొని ఎన్నికల ఏర్పాట్లను ముమ్మరం చేస్తుండడం విడ్డూరంగా ఉందన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో బీసీ ఉద్యమాన్ని ప్రొఫెసర్ జయశంకర్, బిందేశ్వరి ప్రసాద్ మండల్ కమీషన్ స్పూర్తితో ఉద్యమించి, ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగసి పడేలా చేస్తామన్నారు.

అసెంబ్లీ సాక్షిగా అఖిలపక్షాన్ని డిల్లీకి తీసుకవెళ్తామన్న సిఎం డిల్లీకి తీసుకెళ్ళి ప్రధానిని,రాష్ట్రపతిని కల్పించి కేంద్రంపై ఒత్తిడి పెంచి,అవసరమైతే ఢిల్లీని దిగ్బంచాలన్నారు,తమిళనాడులో నాటి ముఖ్యమంత్రి జయలలిత తరహాలో చట్టబద్ధంగా రిజర్వేషన్లను సాధించాలని,వెనుకడుగు వేయవద్దని,బీసీలకు ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చాలని, కోర్టులతో న్యాయపోరాటం,కేంద్రంతో రాజకీయ పోరాటం చేసి రిజర్వేషన్లను చట్టబద్ధంగా సాధించాలని సిఎంను కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పొలాస నరేందర్, సీనియర్ న్యాయవాది నేరేళ్ళ తిరుమల్ గౌడ్, పట్టణ బీసీ సాధికారిత సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అరాచకాలను చట్టం ముందు ఉంచుతాం

- తమాషాలు చేస్తే ఈ ప్రాంత ప్రజలు తోలుతీస్తారు
- రామగుండం నీ జాగిరి కాదు..ఎమ్మెల్యేకు పరిపాలన చేతకాదు
- రాత్రికి రాత్రే 42 దారిమైసమ్మ ఆలయాలు కూల్చివేశారు
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్‌రెడ్డి



**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం నీజాగిరి కాదని..రాత్రికి రాత్రే నలభై రెండు పోచమ్మ గుడులను కూల్చడం అవివేకమని టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరిష్‌రెడ్డి అన్నారు.గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో హరిష్‌రెడ్డి మాట్లాడారు.రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఇష్టం వచ్చినట్టు కూలగొట్టడం తప్పు.. అభివృద్ధి జరగలేదన్నారు.రామగుండం ఎమ్మెల్యే అరాచకాలను చట్టం ముందు ఉంచుతామని, తమాషాలు చేస్తే ఈ ప్రాంత ప్రజలు తోలుతీస్తారన్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే బెదిరించడం,పేద ప్రజలను ఇబ్బందులకు గురిచేయడంలాంటి పద్ధతి మార్చుకోవాలన్నారు.ఇకముందు అరాచక పనులు చేస్తే ప్రజలు తగిన బుద్ధిచెప్తారని హెచ్చరించారు.డబ్బులు దండుకోవడం,స్కాములు చేయడం,ఇండ్లను కూల్చడం, గుడులను కూల్చడం పరిపాలనకాదన్నారు.ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలన్నారు. అక్రమాలు చేసి తప్పించుకోలేరన్నారు.రానున్న రోజుల్లో మీరు, మీ అనుచరులు, మిమ్ములను, మీకు సహకరిస్తున్న పోలీసులు ఎవరు తప్పించుకోలేరన్నారు.అన్యాయాలు చేసినవారు ఎక్కడున్నా చట్టం ముందు దోషులుగా నిలబడతారన్నారు.రామగుండం నియోజకవర్గంలో మూడు లక్షల మంది ఉన్నారని వారికి ఉపయోగపడే పనులు చేయాలని హితవు పలికారు.ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్ ఐత శివకుమార్, మెరుగు చంద్రమొగిలి, కృష్ణస్వామి, పొలాడి శ్రీనివాస్ రావు,అనుముల కళావతి,పర్స స్వాతి, మడిశెట్టి రవీందర్,అల్లి గణేష్, బూరుగు వంశీక్రిష్ణ, బొట్ల పోషం, రొడ్డ సంపత్, నడిపల్లి సాయి, గొర్రె శంకర్, గొర్రె నర్సింగ్, పోయిల రవి, అంగోత్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమం.. అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

- కుల వృత్తులను ప్రోత్సహిస్తున్నాం .. ఎల్ఎండి జలాశయంలో చేప పిల్లల విడుదల
- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి.



**కరీంనగర్ జిల్లా బ్యూరో, నవంబర్ 21 (జనంసాక్షి):** అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని, ఇందు కోసం నిరంతరం కృషి చేస్తున్నామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో లోయర్ మానేరు జలాశయంలో 100% రాయితీతో ఉచిత చేప పిల్లల విడుదల కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో పాటు సుడా చైర్మన్ కోమటిరెడ్డి ఈ కార్యక్రమానికి హాజరై జలాశయంలో చేప పిల్లలు విడుదల చేశారు. అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా రూ. 2 కోట్ల 18 లక్షల వ్యయంతో 2 కోట్ల 20 లక్షల చేప పిల్లలను చెరువులు, కుంటలు జలాశయాల్లో విడుదల చేస్తున్నామని అన్నారు. 80 నుండి 100 ఎంఎం సైజు గల ఈ చేప పిల్లలను విడుదల చేయడం ద్వారా సుమారు 2500 మంది మత్స్యకారులు ప్రత్యక్షంగా, 1300 మంది పరోక్షంగా జీవనోపాధి పొందుతారని తెలిపారు. ఎల్ఎండిలో 30 లక్షల చేపలను విడుదల చేస్తున్నామని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ప్రభుత్వం కుల వృత్తులను ఆదరిస్తూనే ఉందని తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో మత్స్యశాఖ కాంట్రాక్టర్లకు సంబంధించి పెండింగ్లో ఉన్న బకాయిలను విడుదల చేసేలా కృషి చేస్తామని అన్నారు. మత్స్యకారుల సొసైటీ కమ్యూనిటీ భవన నిర్మాణానికి నిధులు మంజూరయ్యేలా ప్రయత్నిస్తామని తెలిపారు. అనంతరం ప్రమాదవశాత్తు మరణించిన మత్స్య కార్మికుని కుటుంబానికి రూ. 5 లక్షల బీమా చెక్కును అందజేశారు. జిల్లాలో మొట్టమొదటగా మహిళా మత్స్యకార్మిక సహకార సంఘం ఏర్పాటు చేసినందున వారికి రిజిస్ట్రేషన్ పత్రాన్ని అందజేశారు. మత్స్య కార్మిక సంఘంలో సభ్యత్వం తీసుకున్న వారికి సభ్యత్వ నమోదు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య కార్మిక సంఘం చైర్మన్ పిట్టల రవీందర్, ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్, మత్స్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ విజయభారతి, మత్స్య కార్మిక సహకార సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక ఉన్నతితో రాష్ట్ర ప్రగతి సాధ్యం

### ముంపు గ్రామాల సమస్యల పరిష్కారానికి కృషి. :

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి నవంబర్ 21 (జనంసాక్షి):** మహిళల ఆర్థిక ఉన్నతితో రాష్ట్ర ప్రగతి సాధ్యమని ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం వేములవాడ అర్బన్ మండలంలో రుద్రావరం గ్రామంలో మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి పేరిట ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమములో అయన ముఖ్య అతిథిగా పాల్గొని మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి కింద సిఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారన్నారు.ఇందిరా గాంధీ జయంతి నుండి మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి పేరిట చీరలు పంపిణీ చేస్తున్నామన్నారు.ఆనాడు కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకు గరీబి హఠావో,బ్యాంకుల జాతీయకరణ లాంటి పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు మేలు చేశారన్నారు.రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి చీరలు ఇస్తామన్నారు. జిల్లాలో లక్ష 45 వేల మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామని,మహిళా సంఘాలలో లేని వారికి కూడా పంపిణీ చేస్తామన్నారు.

**ముంపు గ్రామాల సమస్యల పరిష్కారానికి కృషి..**

ముంపు గ్రామాల ప్రజలను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ప్రజా ప్రభుత్వంలో ముంపు గ్రామాల పరిధిలో 4696 ఇందిరమ్మ ఇళ్ల కింద 5 లక్షల మంజూరు పత్రాలు ప్రజలకు పంపిణీ చేశామన్నారు. ముంపు గ్రామాల ప్రజల బాధలు తెలిసిన వాడిగా ముంపు గ్రామాల సమస్యలకు పరిష్కారం చేస్తామన్నారు.రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పుల కుప్పగా మార్చారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఎక్కడ కూడా అభివృద్ధి సంక్షేమం ఎక్కడ కూడా ఆపలేదన్నారు.ఇందిరా మహిళా చీరల ఉత్పత్తి ఆర్డర్లతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సాధికారతకు ఉపయోగపడుతుందని,రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అర్హులైన మహిళలకు అందజేసే చీరలు జిల్లాలో ఉత్పత్తి కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మహిళా సంఘాలలో ప్రస్తుతం 18-59 ఏండ్ల వారికి అవకాశం ఉందని, ప్రభుత్వం ఇప్పుడు 15-18 ఏండ్ల కిశోర బాలికలకు, 60 ఏండ్ల వయసు పైబడిన వారికి కూడా సంఘాలు ఏర్పాటు చేసే అవకాశం కల్పించిందన్నారు. సంఘాల్లోని మహిళలకు రుణ బీమా, ప్రమాద బీమా అమలు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు,ప్యాక్స్ చైర్మెన్ రేగలపాటి కృష్ణదేవరావు,డీఆర్డీఓ శేషాద్రి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పిల్లి కనకయ్య,మాజీ సర్పంచ్లు,ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

# బీసీలను వంచిస్తున్న పాలకులకు బుద్ధి చెబుతాం

- కాంగ్రెస్ బిజెపిలకు బీసీలపై సిద్ధ శుద్ధి లేదా ?.
- మాటమీద నిలబడాల్సిందే లేకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తాం, రాష్ట్రాన్ని స్తంభింప చేస్తాం.
- 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయండి లేదంటే మీ కుర్చీలు ఖాళీ చేయండి.
- బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్



**హుజురాబాద్, నవంబర్ 21(జనం సాక్షి) :** ఎన్నికల సమయంలో బీసీల ఓట్ల కోసం కాంగ్రెస్ పార్టీ బీసీ జపం చేసి కామారెడ్డిలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసి బీసీ డిక్లరేషన్ పేరిట ఇచ్చిన హామీలను ఎట్టి పరిస్థితుల్లో అమలు చేయాల్సిందేనని బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. రిజర్వేషన్లు పెంచుతామని ఇచ్చిన మాటను పక్కనపెట్టి నేడు ఎన్నికలకు సిద్ధమవుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని బొంద పెడతామని, రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే బీసీల కు ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేని పక్షంలో కుర్చీ ఖాళీ చేయాలని డిమాండ్ చేశారు. బీసీలను మోసం చేసి ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు చేసిన సందర్భంలో గత సంవత్సరం ఆగస్టు 25వ తారీకు నుంచి 12 రోజులపాటు ఆమరణ నిరాహారదీక్ష చేసి రాష్ట్ర ప్రభుత్వాన్ని కదిలించిన సందర్భంలో మాత్రమే కుల గణన చేపట్టారని అట్టి కుల గణన తప్పులతడకగా చేశారని ప్రత్యేక స్వయంప్రతిపత్తి గల సంస్థతో చేయాల్సిన కుల గణన రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోని ప్రణాళిక శాఖ ద్వారా చేయడం, డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేయాలని అనేక డిమాండ్లు చేసినప్పటికీ నిర్లక్ష్యం చేసి కులగల ప్రారంభమైన తర్వాత ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేసి ఆ కమిషన్ చేత తప్పుడు రాతలు రాయించిన ఘనత ఈ రేవంత్ రెడ్డికే దక్కుతుందని ఓటు కేసులలో నిలబడిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం కక్షపూరితంగానే ఈ ప్రణాళిక మొత్తం చేసిందని బీసీలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్న రేవంత్ రెడ్డి పంతం పడతామని హెచ్చరించారు. ఈ దేశాన్ని వెళ్తున్న బిజెపి ఆనాటికి ఈనాటికి బీసీలపై కక్షపూరిత వైఖరితోనే వ్యవహరిస్తుందని పేరుకు మాత్రమే బీసీ ప్రధానిగా చెప్పుకుంటున్న నరేంద్ర మోడీ బీసీల విషయంలో కూసమెత్తు పని కూడా చేయలేకపోయినా అసమర్థులని విమర్శించారు. కాంగ్రెస్ బిజెపిలకు నిజంగా బీసీలపై ప్రేమ చిత్తశుద్ధి ఉంటే తప్పకుండా బీసీల రిజర్వేషన్లను పెంచి జనాభా ప్రాతిపదికన బీసీలకు విద్యా ఉద్యోగ వ్యాపార రాజకీయ రంగాలలో అవకాశాలు అందించాలని డిమాండ్ చేశారు, రాష్ట్ర ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో 42% రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని లేనిపక్షంలో రాష్ట్రాన్ని స్తంభింప చేస్తామని హెచ్చరించారు, అవసరమైతే ఆమరణ నిరాహార దీక్షకు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుడికాల భాస్కర్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చిలుకమారి శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి సంపత్ ముదిరాజ్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఇపకాయల సాగర్, బహుజన రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి బుర్ర కుమార్ గౌడ్, బిసి సంఘం నాయకులు పెరుమాండ్ల సదానందం, నాగరాజు, రాజు, మహేందర్, జూపక శివమణి, కందుకూరి భాస్కర్, స్థానిక నాయకులు సొల్లు బాబు, తునికి సమ్మయ్య, నాయి బ్రాహ్మణ సంఘం నడిగొట్టి రమేష్, ముదిరాజు సంఘం నాయకులు ఆళ్ల కేశవులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ డ్రామాలు ఆపండి

- కేటీఆర్‌పై కక్షసాధింపు కాదు చట్టం తన పని తాను చేస్తోంది
- టీపీసీసీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేష్ కాశిపాక ఫైర్



**కరీంనగర్ జిల్లా బ్యూరో, నవంబర్ 21 (జనంసాక్షి):** కేటీఆర్, బీఆర్ఎస్ లిమిట్ కంపెనీ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చేస్తున్న కక్షసాధింపు ఆరోపణలు నిరాధారం, పచ్చి అబద్ధం అని టీపీసీసీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేష్ కాశిపాక శుక్రవారం రోజు విడుదల చేసిన ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ప్రజాధనం దోచుకున్న దొంగలు ఇప్పుడు 'రాజ్యాంగం', 'ప్రజాస్వామ్యం' గురించి మాట్లాడటం హాస్యాస్పదమని ఆయన మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చట్టాన్ని గౌరవించే వ్యక్తి అని, ప్రశ్నించే గొంతులను అణచివేసే చరిత్ర కాంగ్రెస్ ది కాదని, పదేళ్లు ప్రశ్నించిన వారిని అణచివేసిన చరిత్ర బీఆర్ఎస్ దేనని రాజేష్ కాశిపాక గుర్తు చేశారు. ఫార్ములా ఈ రేస్ పై వస్తున్న ఆరోపణలను 'కోడిగుడ్డుపై ఈకలు' పీకడం కాదని, కోట్లాది రూపాయల ప్రజాధనం లూటీ జరిగిందనడానికి బలమైన ఆధారాలు ఉన్నందునే దర్యాప్తు జరుగుతోందని ఆయన స్పష్టం చేశారు. కేటీఆర్ నిజాయితీపరుడైతే, విచారణకు సహకరించి, తాము నిర్దోషులమని నిరూపించుకోవాలని, కానీ రాజకీయ ఆరోపణల వెనుక దాక్కోవడం మానుకోవాలని రాజేష్ కాశిపాక సూచించారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ గురించి మాట్లాడే నైతిక హక్కు కేటీఆర్‌కు లేదని, వారి హయాంలో జరిగిన అవినీతి మరకలను మా ప్రభుత్వం ఇప్పుడు శుభ్రం చేస్తోందని అన్నారు. కేసులు అక్రమం కాదు, బీఆర్ఎస్ నాయకుల చర్యలే అక్రమం అని, అక్రమ కేసులతో మనోస్థైర్యాన్ని దెబ్బతీయలేరని అనడంపై, చట్టాన్ని మీరే దెబ్బతీస్తుందని ఆయన హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డి కుట్రలు చేయడం లేదని, నిజం నిప్పులాంటిదని వారి పాత అవినీతి చరిత్ర ఇప్పుడు వారిని వెంటాడుతోందని రాజేష్ కాశిపాక అన్నారు. బీఆర్ఎస్ నాయకులు దర్యాప్తుకు సహకరించండి, లేదంటే ప్రజల దృష్టిలో దోషులుగా నిలబడటానికి సిద్ధంగా ఉండండని రాజేష్ కాశిపాక డిమాండ్ చేశారు.


# బీసీలకు అన్యాయం చేయవద్దు

- చట్టబద్ధత కల్పించిన తర్వాతే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలి
- పార్టీ పరంగా కాదు.. చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించండి
- గ్రామపంచాయతీ ఎన్నికల నిర్ణయాన్ని ఉపసంహరించుకోండి
- జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్
- సబ్-కలెక్టర్ కార్యాలయం ముట్టడి, ప్లకార్డులతో నిరసన



**తాండూరు నవంబర్ 21(జనంసాక్షి) :** బీసీ రిజర్వేషన్లకు 42శాతం చట్టబద్ధత కల్పించకుండానే రాష్ట్రంలో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు, తాండూర్ నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్ డిమాండ్ చేశారు.శుక్రవారం తాండూర్ బీసీ సంఘం ఆధ్వర్యంలో సబ్-కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించి, ప్లకార్డులతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్ల అంశం హైకోర్టులో పెండింగ్లో ఉన్న పరిస్థితుల్లో ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమవడం అన్యాయం అని అన్నారు,17వ తేదీ క్యాబినెట్ సమావేశంలో సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తామని, పార్టీ పరంగా బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పడం, అలాగే కేంద్రం నుండి నిధులు పొందడానికి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తున్నామని చెప్పడం బీసీలను మభ్యపెట్టే రాజకీయ మాటలు తప్ప మరేమీ కావని విమర్శించారు,రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు బీసీ జేఏసీ చైర్మన్ ఆర్. కృష్ణయ్య పిలుపు మేరకు తాండూర్ సబ్-కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టినట్లు రాజ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ రాష్ట్ర నాయకులు సయ్యద్ సుకుర్, జిల్లా నాయకులు గడ్డం వెంకటేష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు మధులత, శ్రీనివాస్ చారి, తాండూర్ మహిళా అధ్యక్షురాలు అనిత, ఉపాధ్యక్షు కార్యదర్శులు మంజుల, నరసమ్మ, జగదీశ్వరి, నాయి బ్రాహ్మణ సమాజ అధ్యక్షులు పరమేష్, రజక సంఘం అధ్యక్షుకార్యదర్శులు రమేష్, రవికుమార్, కురువ సంఘం సభ్యులు బసప్ప, గౌడ సంఘం నాయకులు పండు గౌడ్, హరి ప్రసాద్ గౌడ్, రవి గౌడ్, ముదిరాజ్ సంఘం నాయకులు రాము ముదిరాజ్, దుబాయ్ వెంకట్, హరి ప్రసాద్, శ్రీనివాస్, బహుజన నాయకులు అరుణ్ రాజ్, జోసఫ్, అంతారం ప్రవీణ్, సోషల్ మీడియా ఇంచార్జ్ బసవరాజ్, బీసీ సంఘం మండల అధ్యక్షులు నరేందర్, బసంత్ కుమార్, బీసీ సంఘం యువ నాయకులు యాసర్ ,పరమేష్ ,అశోక్, శ్రీనివాస్, పకీరప్ప, అంబాదాస్, రాజు, జగదీష్, కందినేని జగన్, కందనెల్లీ జగన్, జగదీశ్వరయ్య, శ్రీనివాస్, చిన్న కిరణ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్రిమెంట్ల పేరుతో రైతులకు కుచ్చుటోపి



## బయటపడుతున్న రియల్టర్ అక్బర్‌ఖాన్ బాగోతాలు

- నారాయణఖేడ్ ప్రాంతంలో సుమారు 400పైగా ఎకరాల భూమి కొనుగోలు
- పేద రైతుల నుండి అగ్రిమెంట్.. ఆపై కోర్టులో కేసులు
- తనకు అనుకూలంగా కోర్టు డ్యాకుమెంట్లను సైతం సృష్టించిన ఘనుడు
- న్యాయం కోసం లబోదిబోమంటున్న అన్నదాతలు

**చాడ వేణుగోపాల్ రెడ్డి (ప్రత్యేక ప్రతినిధి, జనంసాక్షి) :**



సంగారెడ్డి జిల్లా నారాయణ ఖేడ్ ప్రాంతం తెలంగాణ కర్ణాటక, మహారాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న విభిన్న సంస్కృతి సంప్రదాయలు కల్గి ఉన్న ప్రాంతం. రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా ఉన్నప్పుడు నారయణ ఖేడ్ ప్రాంతంలో పుట్టుగొడుగుల్లా రియల్ ఎస్టేట్, ఫామ్ ల్యాండ్స్ వెంచర్లు పుట్టుకువచ్చాయి. ఎంతలా కంటే మారుమూల ప్రాంతాల్లో సైతం రియల్ దందా జోరుగా సాగింది. తెలంగాణ రాష్ట్రంలోనే ఎక్కడ లేనన్ని ఫామ్ ల్యాండ్స్ వెంచర్ నారాయణ ఖేడ్ ప్రాంతంలో వెలిశాయి. లక్ష రూపాయలకే ప్లాట్ అని చెబుతూ రియల్ దందా మూడు అగ్రిమెంట్లు, అరు వెంచర్లు అన్నట్టు సాగింది. దింతో హైదరాబాద్ చెందిన రియల్టర్లు పెద్దఎత్తున నారయణ ఖేడ్ ప్రాంతంలో పెట్టుబడులు పెట్టారు. రైతుల అవసరాలను అసరాగా చేసుకోని.. వేలాది ఎకరాల భూములను కొనుగోలు చేసి వెంచర్లుగా మార్చి సొమ్ము చేసుకున్నారు. అలాంటి రియల్ వ్యాపారుల్లో హైదరాబాద్ కు చెందిన మహ్మద్ అక్బర్ అహ్మద్ ఖాన్ ఒకడు. అయితే అక్బర్ ఖాన్ స్టైల్ మాత్రం డిఫరెంట్. 2018 సంవత్సరం నుండి నారాయణఖేడ్ ప్రాంతంలోని మానూరు, కంగ్టి, పెద్ద శంకరంపేట మండలాల్లో సుమారు 400 ఎకరాల వరకు భూమికి రైతుల నుండి కొన్నాడు. వివిధ అవసరాల కోసం తమ భూములను అమ్ముకునే పేద రైతులే టార్గెట్‌గా అక్బర్ ఖాన్ భూములు కోనేవాడు. ముందుగా రైతుల దగ్గర భూమి కోనుగోలుకు సంబంధించి అగ్రిమెంట్లు చేసుకొవడం.. గడువులోపు రిజిస్ట్రేషన్ చేసుకోకుండా ఉండే వాడు. అగ్రిమెంట్ గడుపు ముసిగిన తర్వాత తన లాయర్ల ద్వార రైతులకు నోటిసులు పంపించేవాడు. కోర్టుల నుండి ఇంజక్షన్ ఆర్డర్ అని చూపించి, వారికి పూర్తి అమౌంట్ ఇవ్వకుండా కోర్టులు చుట్టు తిప్పి చివరికి వారిని భయభ్రంతులకు గురిచేసి, చౌకగా రైతుల నుండి భూములు రిజిస్ట్రేషన్ చేసుకునేవాడు. ఇలా అగ్రిమెంట్ చేసుకున్న తర్వాత సమయానికి రిజిస్ట్రేషన్ చేయకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తు తక్కువ ధరలకు భూములను కొనేవాడు. కోర్టుల చుట్టు తిరగలేక, అగ్రిమెంట్ ఉండటంతో వేరే వారికి తమ భూమికి అమ్ముకోలేక చివరికి అక్బర్ ఖాన్‌కి ముందు మాట్లడుకున్న దాని కంటే తక్కువకే తమ భూములును అమ్మేవారు.

**కోర్టు డాక్యుమెంట్ల ఫోర్జరీ**

అయితే అగ్రిమెంట్లతో రైతులను మోసం చేసి వందల ఎకరాల ల్యాండ్ బ్యాంకు తయారుచేసుకున్నాడు అక్బర్ ఖాన్. నిరుపేద రైతులను మోసం చేయడం అలవాటుగా మార్చుకున్న అక్బర్ ఖాన్ 2023 -24లో ఇదే తరహాలో నారయణ ఖేడ్ ప్రాంతంలో వివిధ గ్రామాలకు చెందిన 18 మంది రైతులను దగ్గర 42 ఎకరాలకు సంబంధించిన భూముల అగ్రిమెంట్ల చేసాడు. అక్బర్ ఖాన్ చుట్టు తిరిగి తిరిగి విసిగిపోయిన రైతులు అతనిపై కోర్టులో కేసులు వేశారు. సుమారు 15మంది రైతులు తమకు జరిగిన మోసంపై కలెక్టర్, ఎస్పీలను కలిసి అక్బర్ ఖాన్ పై ఫిర్యాదు చేశారు. తీగ లాగితే డొంక కదిలినట్టు అక్బర్ ఖాన్ చేసిన భూ బాగొతాలకు తోడు ఫోర్జరీ బాగోతాలు కుడా బయట పడ్డాయి. ఖాన్ కేవలం రైతులను మోసం చేయడమే కాకుండా తమకు అనుకూలంగా ఇంజక్షన్ ఆర్డర్, స్టేటస్ కో తీర్పులు వచ్చినట్లు కోర్టు పత్రాలను సృష్టించాడు. సంబంధిత న్యాయస్ధానలు వెలువరించని తీర్పులను తనకు అనుకూలంగా వచ్చినట్టు కోర్టు అర్డర్స్ సృష్టించాడు. జడ్జి వెల్లడించినట్టు సంతాకలను సైతం ఫోర్జరీ చేసి సంబంధించిన ఎమ్మార్వోలను పంపి రైతుల భూములను బ్లాక్ లిస్టులో పెట్టించాడు.

కేసు విచారణలో భాగంగా న్యాయస్ధానలకు సంబంధించిన పత్రాలను దుర్వినియోగం, ఫోర్జరీ చేసినట్టు తేలింది. దింతో సంగారెడ్డి జిల్లా కోర్టు సీనియార్ సూపరెండెట్ కోర్టు పత్రాలను దుర్వినియోగం చేయడం, ఫోర్జరీ డ్యాకుమెంట్లపై విచారణ చేయలని ఫిర్యాదు చేయడంతో అక్బర్ ఖాన్ పై ఎఫ్ఐఆర్ నమోదు చేసి, బిఎన్ఎస్ 318(4), 336(3), 340(2) సెక్షన్ల కింద సంగారెడ్డ టౌన్ పోలిసులు కేసులు నమోదు చేశాడు. ప్రసుత్తం అక్బర్ ఖాన్ పరారీలో ఉన్నాడు.

**ఉన్నది అమ్ముకునే అవకాశం లేకుండా..**

కంగ్టి మండలం కు చెందిన యూసుఫ్ బాబాకు చెందిన 10 ఎకరాల భూమికి సంబంధించి అగ్రిమెంట్ చేసి పత్తా లేకుండా పోయాడు అక్బర్ ఖాన్. గత రెండు సంవత్సరాలకు వారికి పూర్తి డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందుల పాల్జేశాడు. కోర్టు చుట్టు తిరగలేక, ఉన్న భూమికి అమ్ముకునే అవకాశం లేకుండా పోయిందని వాపోతున్నాడు. తమకు న్యాయం జరిగేలా చేయలని యూసుఫ్ బాబా డిమాండ్ చేస్తున్నాడు. కొందరి రైతుల ఫిర్యాదు మేరకు విచారణలో భాగం అక్బర్ ఖాన్ అసలు బాగోతం బయటపడింది. కానీ ఇలాంటివి నారయణ ఖేడ్ ప్రాంతంలో చాల ఉన్నాయి. అగ్రిమెంట్ల పేరుతో రైతులకు చుక్కలు చూపించడం రియల్ ఎస్టేట్ మాఫీయాకు అనవాయితీగా మారింది. ఒకవైపు భూములు అమ్ముతున్న రైతులను, మరోవైపు ఫామ్ ల్యాండ్ పేరుతో భూములు కొంటున్న ప్రజలను మోసం చేస్తున్నారు రియల్ ఎస్టేట్ కేటుగాళ్లు.

# శేరిలింగంపల్లిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించండి

## గ్రేటర్ కమిషనర్‌కు అరికపూడి సూచన



**శేరిలింగంపల్లి, నవంబర్ 21 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో నెలకొన్న సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని, పనుల ప్రాధాన్యతను బట్టి అదనపు నిధులను కూడా కేటాయించాలని కోరుతూ రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ శుక్రవారం గ్రేటర్ కమిషనర్ ఆర్వి కర్ణన్‌ని మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా అరికెపూడి శేరిలింగంపల్లిలో మాట్లాడుతూ నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై గ్రేటర్ కమిషనర్‌తో తాను మాట్లాడడం జరిగింద ని, కమిషనర్ కర్ణన్ కూడా సానుకూలంగా స్పందించారని తెలియజేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో జరుగుతున్న హెచ్-సిటి ప్రాజెక్ట్స్ పనులు, ఎస్ఎన్డిపి విభాగంలో జరుగుతున్న నాలల విస్తరణ పనులను వేగవంతం చేయాలని, నాలల విస్తరణ పనులలో వేగం పెంచాలని సూచించడం జరిగిందన్నారు. పెండింగ్ లోవున్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ప్రత్యేక ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని, అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అధిక మొత్తంలో నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని ఈ సందర్భంగా గ్రేటర్ కమిషనర్ కు హామీ ఇచ్చినట్లు తెలిపారు. పనులలో వేగం పెంచాలని, సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడలని, అభివృద్ధి పనులకు ఎటువంటి ఇబ్బందిలేకుండా చూడాలని కోరానన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషిచేయాలని, రోడ్ల పునరుద్ధరణకై నిధులు మంజూరు చేసి త్వరితగతిన పనులు పూర్తి అయ్యేలా ప్రత్యేక చర్వ చూపాల్సిన అవసరం ఉందన్నారు. మట్టిరోడ్లు ఉన్న ప్రాంతాలలో సిసి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, అభివృద్ధి పనులలో వేగం పెంచేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు. చెరువుల సుందరికరణ, పార్క్ ల అభివృద్ధి చేపట్టాలని, రోడ్ల మరమ్మతులు తక్షణమే పూర్తి చేయాలని, అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని కోరినట్లు వివరించారు. అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా కానీలలో మౌలిక వసతులు కల్పించాలని సూచించినట్లు, దానికి గ్రేటర్ కమిషనర్ కర్ణన్ సానుకూలంగా స్పందించడంతోపాటు మౌలిక వసతుల కల్పనలో భాగంగా రోడ్ల నిర్మాణం పూర్తి చేస్తామని ఆమెని ఇచ్చినట్లు తెలిపారు.

# జగన్ గూడలో వరి కొనుగోలు కేంద్రంను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ విజయెందర్ రెడ్డి



**శామీర్ పేట్ (జనంసాక్షి) :**శామీర్ పేట్ మండల కేంద్రంలోని దాన్యం కొనుగోలు కేం ద్రాన్ని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆకస్మిక తనికి చేశారు. ఈ సందర్భంగా సొసైటీ కేంద్రంలో నిర్వా హకులకు పలు సూచనలు చేశారు. రైతులకు వడ్లను తడి, తాలు, దుమ్ము లేకుండా తూర్పార బట్టి, ఆరబెట్టిన వడ్లను కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. వరికోత సమయంలో వరిమార్పిడి యంత్రాల వారితో మాట్లాడి ఒక క్రమపద్ధతిలో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి వచ్చేట్లు చుసుకోవాలని చెప్పారు. తగినంత హమాలీలను ఏర్పాటు చేసి దాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చెయ్యా లని, వడ్లు దింపే సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవా లన్నారు. అదేవిధంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చెయ్యా లని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొన్న వెంట నే ట్యాబ్ ఆన్లైన్ లో రైతు వివరాలు నమోదు చేయ్యాలన్నారు. రైతు తమ ధాన్యం అమ్మిన 48 గంటలలో నేరుగా వారి ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల జిల్లా మేనేజర్ సుగుణబాయి, డీఎస్ఓ శ్రీనివాస్ రెడ్డి, డిసిఓ వెంకట్ రెడ్డి, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఛలో హైదరాబాద్ సిడిఎంఎ కార్యాలయం ధర్నాను విజయవంతం చేద్దాం

**నిజాంపేట్ నవంబర్ 21( జనం సాక్షి) :** మున్సిపల్లో పని చేసే కార్మికులందరికీ కనీసం వేత్తనం 26000/- అమలు చేయాలని. ఈనెల 26వ తేదీ సిడిఎంఎ కార్యాలయంలో నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలి. ఏఐటీయూసీ మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఏసు రత్నం. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని మున్సిపల్ రంగంలో పని ఔట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం 26000/- అలాగే కార్మికుల సమస్యల పై నవంబర్ 26వ తేదీన ఛలో హైదరాబాద్ జయప్రదం చేయాలనీ, కార్మికులను కోరుతూ, అలాగే కనీస వేతనాలు అమలుకై ఈ నెల 26వ తేదీ నిర్వహించే ధర్నాకు సంబంధంచిన వినతిపత్రని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ షేబ్బీర్ అలీ కి వినతి పత్రం అందజేశారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుయ్ కోలన్ గోపాల్ రెడ్డి,ఈ కార్యక్రమనికి ఏఐటీయూసీ మున్సిపల్ స్టాఫ్, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఏసు రత్నం, ఏఐటీ యూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ



నవంబర్ 26వ తేదీన ఛలో హైదరాబాద్ లో భాగంగా సి.డి.ఎం.ఎ ఆఫీసు ముందు ధర్నా కార్యక్రమం ఉంది. అన్ని ఈ కార్యక్రమనికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ మున్సిపల్ లో పని చేసే కార్మికులు హాజరై వారి సమస్యలు పరిస్కారం కోసం పెద్ద ఎత్తున్న కార్మికులు తరలి వచ్చి విజయవంతం చేయాలని అన్నారు. ఈ ధర్నాల్లో ప్రధానంగా పని చేసే కార్మికులకు కనీస వేతనం 26000/- రూపాయలు చేయాలనీ, ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఇఎస్ఐ, పిఎఫ్ లేని వారికీ కల్పించాలని, క్యాజువల్ లివలు ఇవ్వాలని గత కెసిఆర్ ప్రభుత్వం గత ఎన్నికల సందర్భంగా మున్సిపల్ కార్మికులు దేవుళ్లు అన్ని కచ్చితంగా మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తానని తెలిపిన ప్రభుత్వాలు పాలకవర్గం అన్ని చేయలేదు అని గుర్తుచేశారు. కెసిఆర్ గతంలో ఓడదాటేదాకా ఓడ మల్లన్న, ఓడదాటినంక బోడమల్లయ్య అన్నట్లు ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయలేదని అన్నారు. కెసిఆర్ మోసం చేసిండు అన్ని కాంగ్రెస్ ను గెలిపిస్తే, ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు మర్చిపోయారని, మాకు వేతనాలు పెంచక సుమారుగా 6సంవత్సరాలు అయింది అన్ని అన్నారు. వేతనాల సవరణ కాలం జులై 22, 2022కు అయిపోయిందని, కానీ ఇంతవరకు కాంగ్రెస్ ప్రభుత్వం పే రివిజన్ మాటే లేదు అన్ని కనుక వెంటనే కనీస వేతనం 26000/- చేయాలనీ వారు డిమాండ్ చేశారు. అలాగే నవంబర్ 26వ తేదీన జరగబోయే ఛలో హైదరాబాద్ కార్యక్రమనికి పెద్ద ఎత్తున కార్మికులు తరలి రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఆశి. యాదయ్య, పొన్నికంటి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నవీన్ యాదవ్ విజయోత్సవం నేపథ్యంలో తేనేటి విందు కార్యక్రమంలో పాల్గొన్న నర్సారెడ్డి భూపతి రెడ్డి



**నిజాంపేట్ నవంబర్ 21( జనం సాక్షి) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఇటీవల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపొందిన సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన తేనేటి విందు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి, మాజీ టిపిసిసి ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి, గడ్డి అన్నారం మార్కెటింగ్ కమిటీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. నాయకులతోపాటు వివిధ నియోజకవర్గాల మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్న శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ తన కుమారుడి విజయానికి కృషి చేసినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.



# శాస్త్రీయ దృక్పథమే సమాజ ప్రగతికి పునాది

## శాస్త్రవేత్త రిటైర్డ్ ప్రొఫెసర్ రామచంద్రయ్య

**కాప్రా, నవంబర్ 21 (జనం సాక్షి ) :** విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, ప్రశ్నించే అలవాటు, పరిశోధనా మైండ్‌సెట్ తప్పనిసరిగా పెంపొందించుకోవాలని వరంగల్ ఎన్ఐటి రిటైర్డ్ ప్రొఫెసర్ రామచంద్రయ్య సూచించారు.జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి మండల స్థాయి టాలెంట్ టెస్ట్‌లో ఆయన పాల్గొన్నారు. కీసర మండల జనవిజ్ఞాన వేదిక కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నాగారం ప్రభుత్వ పాఠశాలలో ఈ పరీక్షను నిర్వహించారు. పరీక్ష ప్రారంభానికి ముందు ప్రధానోపాధ్యాయులు సి హెచ్ రాములు ప్రశ్నాపత్రాలను విడుదల చేశారు. అనంతరం జరిగిన ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జన విజ్ఞాన వేదిక సైన్స్ కమ్యూనికేషన్ సబ్ కమిటీ కన్వీనర్ రిటైర్డ్ ప్రొఫెసర్ రామచంద్రయ్య మాట్లాడుతూ.. ఇప్పటి యువతలో శాస్త్రీయ దృక్పథం అత్యంత కీలకం. 8, 9, 10వ తరగతుల్లో మీరు పొందుతున్న విద్య భవిష్యత్తుకు బలమైన పునాది. ప్రశ్నించే స్వభావం, నిజానిజాలను తార్కికంగా విశ్లేషించే అలవాటు, పరిశోధనా దృష్టి, ఇవి ప్రతి విద్యార్థిలో పెరగాలి అని పిలుపునిచ్చారు. సందేహం వచ్చిన ప్రతిసారీ గురువులను, పుస్తకాలను, విజ్ఞాన వనరులను ఆశ్రయించాలని, అంగీకరించే ముందు ఆలోచించాలి, నమ్మే ముందు పరిశీలించాలన్నారు. కేవలం మార్కులు కోసం కాదు, విజ్ఞానాన్ని ప్రేమించే అలవాటు పెంపొందించడం కోసం చెకుముకి పరీక్షలు కీలకమని చెప్పారు. ఎందుకు? ఎలా? అనే ప్రశ్నలు ఎప్పటికప్పుడు విద్యార్థుల్లో జీవించి ఉండాలని సూచించారు. తరువాత విద్యార్థులకు బహుమతులు, ప్రశంస పత్రాలు అందజేశారు. జిల్లాస్థాయి చెకుముకి పరీక్షలు నవంబర్ 28న కొంపల్లి సుందర అకాడమీ ఇన్స్టిట్యూషన్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయికి ఎంపికైన పాఠశాలలు తెలుగు మీడియం నాగారం, కీసర, దమ్మాయిగూడ ప్రభుత్వ పాఠశాలలు.

ఇంగ్లీష్ మీడియం నాగారం, కీసర, చీర్యల్ ప్రభుత్వ పాఠశాలలు. ప్రైవేట్ పాఠశాలలు సెరినిటీ మోడల్ హై స్కూల్ నాగారం, సెరినిటీ మోడల్ హై స్కూల్ కీసర, వీఎంఆర్ గ్రామర్ హై స్కూల్ బండ్లగూడ. అలాగే సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ నుండి కుత్బుల్లాపూర్, మల్కాజిగిరి, చార్మినార్, పాఠశాలలు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక కీసర మండల నాయకులు శేషగిరి రావు, ఎంఎల్ చౌదరి, కృష్ణ, రాజన్ సింగ్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొండాపూర్‌లో... రూ. 700ల కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా

## 4 ఎకరాల ప్రభుత్వ భూమి చుట్టూ హైడ్రా ఫెన్సింగ్

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కొండాపూర్‌లో బడాబాబుల ఆగడాలకు హైడ్రా చెక్ పెట్టింది. పార్కులు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలకు బై నంబర్లు వేసి కొట్టేయాలని చేసే ప్రయత్నాలను హైడ్రా అడ్డుకుంది. దాదాపు 4 ఎకరాల మేర పార్కులు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాన్ని కాపాడి.. చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసింది. పార్కు స్థలాలుగా పేర్కొంటూ హైడ్రా బోర్డులు పెట్టింది. ఈ ప్రాంతంలో ఎకరం రూ. 200ల కోట్లు వరకూ ధర పలుకుతోంది. ఇలా కాపాడిన భూమి విలువ దాదాపు 700ల కోట్ల వరకు ఉంటుందని అంచనా.




**హైదరాబాద్, నవంబర్ 21 (జనంసాక్షి) :**

కొండాపూర్ విలేజ్‌లో 57.20 ఎకరాల విస్తీర్ణంలో 627 ప్లాట్లతో శ్రీ వేంకటేశ్వర హెచ్ఏఎల్ కాలనీని 1980 దశకంలో ఏర్పాటు చేశారు. 1.20 ఎకరాల చొప్పున 2 పార్కులు, 2 ఎకరాల పరిధిలో మరో పార్కుతో పాటు.. 1000 గజాల మేర ప్రజావసరాలకు స్థలాలను కేటాయించారు. ఇప్పుడివే ఆక్రమణలకు గురయ్యాయి. పార్కులను బైనంబర్ల ద్వారా ప్లాట్లుగా మార్చేసి అమ్మేశారు. ఇదే విషయమై దశాబ్దాలుగా పోరాడుతున్న శ్రీ వేంకటేశ్వర హెచ్ఏఎల్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు హైడ్రాను ఆశ్రయించారు. హైడ్రా ప్రజావాణిలో సంబంధిత పత్రాలతో ఫిర్యాదు చేశారు.

**హైకోర్టు ఆదేశాల ప్రకారం..**

ప్రజావాణి ఫిర్యాదును హైడ్రా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పార్కులు ప్లాట్లుగా మారినట్టు క్షేత్ర స్థాయిలో పరిశీలించిన హైడ్రా అధికారులు గుర్తించారు. అబ్బినేని అనసూయతో పాటు ఇతరుల దగ్గర నుంచి వైబీకే రావు జీపీఏ కుదుర్చుకుని 1980 దశకంలో లే ఔట్ వేశారు. ఆ లే ఔట్ ప్రకారం ప్లాట్లు కొన్నవారు ఆయా ప్లాట్లను, నిర్మించిన భవనాలను ఎల్ ఆర్ ఎస్, బీఆర్ ఎస్ ద్వారా రెగ్యులరైజ్ కూడా చేసుకున్నారు. 1.20 ఎకరాల మేర ఉండాల్సిన పార్కును 3 భాగాలుగా విడదీసి 11 ప్లాట్లు చేసి అమ్మేసినట్టు నిర్ధారణ అయ్యింది. మరో రెండు పార్కులను కూడా అలాగే బై నంబర్లతో పలువురికి అమ్మేశారు.

ఇక్కడ లావాదేవీలు నిర్వహించిన వారికి ఎన్.ఆర్.ఐ.లే ముడిసరకుగా మారారని అసోసియేషన్ ప్రతినిధులు హైడ్రా అధికారులకు తెలిపారు. ఇక వీళ్ల దగ్గర నుంచి సింహా డెవలపర్స్, వాసవి నిర్మాణ సంస్థతో పాటు మరో ఇద్దరు ముగ్గురు కొని బౌన్సర్లను పెట్టి.. పార్కులవైపు వెళ్లడం కాదు కదా.. చూడడానికి కూడా అవకాశం లేకుండా చేశారని.. క్షేత్రస్థాయిలో పరిశీలించిన హైడ్రా అధికారుల ముందు అక్కడ నివాసం ఉన్న వారు వాపోయారు. రెసిడెంట్స్ వెల్ఫేర్ ఆసోసియేషన్ ప్రతిని ధులు హైకోర్టును కూడా ఆశ్రయించారు. పార్కులతో పాటు ప్రజావసరా లకు ఉద్దేశించిన స్థలాలను కాపాడాలని హైకోర్టు కూడా సూచించింది. హైడ్రాను ఈ దిశగా మార్గదర్శనం చేసింది. హైకోర్టు ఆదేశాల మేరకు శుక్రవారం పార్కుల చుట్టూ ఫెన్సింగ్ వేసి, బోర్డులను హైడ్రా ఏర్పాటుచేసింది. దీంతో అక్కడి స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఫిర్యాదు చేసిన వెంటనే హైడ్రా స్పందించి పార్కులను కాపాడిందంటూ ధన్యవాదాలు తెలిపారు.

# ఎస్‌హెచ్‌జీలలో కోటి మంది మహిళలకు సభ్యత్వాలే లక్ష్యం

- కొత్తగా 15 -18 వయస్సు యువతులకు ప్రత్యేక ఎస్‌హెచ్‌జీల ఏర్పాటుకు సన్నాహాలు
- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ.చిన్నారెడ్డి వెల్లడి
- మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల సంస్థలో స్వయం సహాయక సంఘాలు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలపై జాతీయ స్థాయి సదస్సు






హైదరాబాద్ (జనంసాక్షి) : రాష్ట్రంలో ప్రస్తుతం నాలుగు లక్షల 30 వేల స్వయం సహాయక గ్రూపులు (ఎస్.హెచ్.జి) ఉన్నాయని, అందులో 65 లక్షల మంది మహిళలు సభ్యులుగా ఉన్నారని, ఆ సంఖ్యను ఒక కోటి మందికి తీసుకొని వెళ్లాలని లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతున్నట్లు రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి తెలిపారు. శుక్రవారం డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో స్వయం సహాయక సంఘాలు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలపై నిర్వహించిన జాతీయ స్థాయి సదస్సు ముగింపు కార్యక్రమంలో చిన్నారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పక్కా కార్యాచరణ ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు చెప్పారు. మహిళలకు ఆర్థిక స్వాతంత్రం ఉంటే అన్ని రంగాల్లో రాణిస్తారని, మనీ మేనేజ్మెంట్ లో మహిళలకు ఎవరూ సాటిరారని చిన్నారెడ్డి అన్నారు. రాష్ట్రంలో కొత్తగా 15 -18 సంవత్సరాల వయసు ఉన్న యువతులతో స్వయం సహాయక గ్రూపులను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని చిన్నారెడ్డి వెల్లడించారు, పైలట్ ప్రాజెక్టుగా వరంగల్, గద్వాల జిల్లాల్లో దీన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం మేరకు మహిళలకు అన్ని రకాలుగా ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చిన్నారెడ్డి పేర్కొన్నారు. ఈ జాతీయ సదస్సులో ఏపీ మహిళా అభివృద్ధి సమితి చైర్మన్ కాకి మాధవరావు, సీఈవో సి.ఎస్ రెడ్డి, డైరెక్టర్లు సంధ్యారాణి, సుధా మెహతా, ఎస్బిఐ చీఫ్ జనరల్ మేనేజర్ గోవింద్ నారాయణ గోయల్, తదితరులు పాల్గొన్నారు.

### కమలాపూర్ ఎస్.హెచ్.జి. కి జాతీయ అవార్డు

హనుమకొండ జిల్లా కమలాపూర్ సాయి కృప మండల్ మహిళా సంఘానికి జాతీయస్థాయిలో ప్రథమ బహుమతి లభించింది. ఈ బహుమతి కింద లక్ష రూపాయల నగదు పురస్కారాన్ని నిర్వాహకులు అందజేశారు. జాతీయ స్థాయిలో రెండు, మూడు స్థానాల్లో జార?ండ్ రాష్ట్రం చాత్రా జిల్లా సిమర్ల, ఇట్ ఖోరి మహిళా సంఘాలకు దక్కాయి.

### సీఎం ప్రజావాణిలో 243 దరఖాస్తులు

మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన సీఎం ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 243 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 75, రెవెన్యూ శాఖకు సంబంధించి 30, ఇందిరమ్మ ఇండ్ల కోసం 82 దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 56 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. సీఎం ప్రజావాణి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పలు సమస్యలను పరిష్కరించారు. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ పొందుతున్న రాష్ట్రానికి చెందిన వివిధ శాఖల అధికారులు సీఎం ప్రజావాణిని సందర్శించారు.

# నిఖత్ జరీన్ పోలీస్ శాఖకు గర్వకారణం

- గోల్డ్ మెడల్ సాధించినందుకు డిజిపి అభినందనలు





హైదరాబాద్, నవంబర్ 21 (జనంసాక్షి) : ప్రపంచ బాక్సింగ్ కప్ ఫైనల్స్‌లో తెలంగాణ బాక్సర్ నిఖత్ జరీన్ గోల్డ్ మెడల్ సాధించడం పట్ల తెలంగాణ డీజీపీ బీ. శివధర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ స్పెషల్ పోలీస్ డీఎస్పీ నిఖత్ జరీన్‌ను అభినందించారు. మహిళల 51 కేజీల ఫైనల్స్‌లో తన ప్రత్యర్థిపై 5-0 తేడాతో ఘన విజయం సాధించడం ఆమె సామర్థ్యానికి, అంకితభావానికి నిదర్శనమని కొనియాడారు. 'గోల్డ్ మెడల్ సాధించి తెలంగాణ పోలీస్ శాఖకు గర్వకారణంగా నిలిచిన నిఖత్ జరీన్‌ను అభినందిస్తున్నాను. క్రీడల్లో అత్యున్నత ప్రమాణాలు నెలకొల్పిన నిఖత్ విజయం ఇతర క్రీడాకారులకు ఆదర్శం' అని పేర్కొన్నారు. తెలంగాణ పోలీస్ కుటుంబం తరపున నిఖత్ జరీన్ భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని డీజీపీ ఆకాంక్షించారు. ఇదిలావుంటే సీఐడీ విభాగంలో నేర విశ్లేషణ, సాంకేతికత కోసం క్రైమ్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ ఎనాలసిస్ పేరుతో ప్రత్యేక వింగ్‌ను ఏర్పాటు చేసినట్టు డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో మానవ అక్రమ రవాణాను అరికట్టేందుకు ఎంపిక చేసిన జిల్లాల్లో 'సేఫ్ విలేజ్' కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించనున్నట్టు వెల్లడించారు. ఈ మేరకు రాష్ట్రంలోని పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తీవ్రమైన నేరాలు, ఆర్థిక నేరాలు, బాలలకు సంబంధించిన నేరాలపై లోతుగా చర్చించారు. రాష్ట్రంలోని ఏడు జిల్లాల పరిధిలో 'సేఫ్ విలేజ్ ప్రోగ్రాం'ను విస్తృతంగా నిర్వహించనున్నట్టు తెలిపారు.

# 480 కోట్ల నిధుల విడుదల

హైదరాబాద్ (జనంసాక్షి) : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశాల మేరకు సన్న ధాన్యం బోనస్, ఎల్పిజి మహాలక్ష్మి, మైనార్టీ శాఖలకు సంబంధించిన 480 కోట్లు శుక్రవారం ఆర్థిక శాఖ విడుదల చేసింది. సన్నధాన్యం బోనస్ కు సంబంధించిన 200 కోట్లు, ఎల్పిజి మహాలక్ష్మి పథకానికి 60 కోట్లు, మైనార్టీ శాఖలకు సంబంధించిన 220 కోట్లు విడుదల చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశం మేరకు ఆర్థిక శాఖ అధికారులు శుక్రవారం ఈ నిధులను విడుదల చేశారు.

# నేడు ఓయూలో జాబ్‌మేళా

హైదరాబాద్, నవంబర్ 21 (జనంసాక్షి) : ఉస్మానియా యూనివర్సిటీలోని ఎంప్లాయిమెంట్ బ్యూరో ఆధ్వర్యంలో మిత్రా ఏరిన ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ నెల 22 న శనివారం ఉదయం 11 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నది. ఉస్మానియా యూనివర్సిటీ, ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా ఉన్న ఎంప్లాయిమెంట్ బ్యూరో కార్యాలయంలో ఈ జాబ్ మేళా నిర్వహించనున్నారు. మిత్రా ఏరిన ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ లోని (టెక్నీషియన్ / సర్వీస్ అడ్వైజర్ )25 పోస్టులను ఈ జాబ్ మేళా ద్వారా భర్తీ చేయనున్నారు. డిగ్రీ చేసిన యువతి యువకులకు18 నుండి 30 సంవత్సరాల వయసు వారికి మాత్రమే ఈ జాబ్ మేళాలో అవకాశం కల్పిస్తున్నట్లు యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో డిప్యూటీ చీఫ్ ఒక ప్రకటనలో తెలియజేసింది. రూ.15,000 నుండి రూ.25,000 వేలవరకు వేతనం ఉండే ఈ టెక్నీషియన్ / సర్వీస్ అడ్వైజర్స్ ఉద్యోగాలకు మరిన్ని వివరాలకు 7799884996, 7799464344 నంబర్లను సంప్రదించాలని ఆ ప్రకటనలో కోరారు. విద్యార్హతల సర్టిఫికెట్ల జిరాక్స్ తో ఉస్మానియా యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ బ్యూరో వద్ద నేరుగా నవంబర్ 22 ,2025 న హాజరు కావాలని ప్రకటనలో పేర్కొన్నారు.

## ఇంట్లోనే గంజాయి మొక్కల పెంపు

- పోలీసులకు దొరికిన యువకుడు

అచ్చంపేట, నవంబర్ 21 (జనంసాక్షి) : బహిరంగ ప్రదేశాల్లో నిషేధిత గంజాయి పండిస్తే పోలీసులకు దొరికిపోతామన్న భయంతో ఓ యువకుడు ఏకంగా ఇంట్లోనే గంజాయి సాగును మొదలు పెట్టాడు. స్థానికుల ఫిర్యాదు మేరకు ఎట్టకేలకు పోలీసులకు దొరికి పోయాడు. పోలీసులు దాడి జరిపి ఆ యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన నాగర్ కర్నూల్ జిల్లాలో చోటు చేసుకుంది. జిల్లాలోని అచ్చంపేట మండలం పల్కపల్లి గ్రామంలో నాగనులు మధు గంజాయికి బానిసగా మారి ఇంట్లోనే గంజాయి మొక్కలు పెంచుతున్నాడు. గంజాయి సాగు, అక్రమ రవాణాపై , విక్రయాలపై పోలీసులు గట్టి నిఘా వేయడంతో పాటు తనిఖీలు, దాడులు చేస్తూ గంజాయిని పట్టుకుంటున్నారు. ఈ క్రమంలో సమాచారం అందుకున్న పోలీసులు గ్రామంలోని మధు ఇంటిపై దాడి జరిపి గంజాయి మొక్కను గుర్తించి యువకుడిని అదుపులోకి తీసుకున్న స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అక్రమార్జన కేసులో సూర్యకళ అరెస్ట్

అమరావతి, నవంబర్21 (జనంసాక్షి) : అక్రమార్జన కేసులో ఏపీ రాష్ట్ర వైద్య మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ జనరల్ మేనేజర్ మల్లాది వెంకట సూర్యకళను అవినీతి నిరోధకశాఖ అధికారులు అరెస్టు చేశారు. అక్రమంగా ఆస్తులు కూడబెట్టారనే అభియోగాలపై వచ్చిన సమాచారం మేరకు హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడలోని సూర్యకళకు చెందిన, బంధువుల ఇళ్లల్లో సోదాలు జరిపారు. నాలుగు చోట్ల ఏకకాలంలో తనిఖీలు నిర్వహించారు. ఇంకా ఈ సోదాలు కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు, వ్యవసాయ భూములకు సంబంధించి 27 డాక్యుమెంట్లను గుర్తించారు. వివిధ బ్యాంకుల్లో రూ.2కోట్ల వరకు ఫిక్స్‌డ్ డిపాజిట్లు కనుగొన్నారు. సూర్యకళ నివాసంలో రూ.9లక్షల నగదు, బంగారం, వెండి ఆభరణాలు, రెండు కార్లను గుర్తించారు. వీటి విలువ రూ.6 కోట్ల వరకు ఉంటుందని అంచనా వేశారు. సూర్యకళను అరెస్టు చేసినట్లు ఏసీబీ అధికారులు ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి జరుగుతుంటే ఆ సమాచారాన్ని ఏసీబీ టోల్ ఫ్రీ నెంబరు 1064 లేదా ఏసీబీ మెబైల్ నెంబరు 9440440057 లేదా ఏసీబీ ఈ మెయిల్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు.

# ప్రభుత్వ వైఫల్యాలు ఎత్తి చూపినందుకే కక్షసాధింపు

- కెటిఆర్‌పై విచారణకు అనుమతి ఇందులో భాగమే
- మండిపడ్డ మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్



హైదరాబాద్, నవంబర్ 21 (జనంసాక్షి) : అనునిత్యం ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతున్నందుకే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కాంగ్రెస్ సర్కారు కక్ష సాధిస్తున్నదని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మండిపడ్డారు. ఫార్ములా- ఈ రేస్ కేసులో కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతి ఇవ్వడం కక్ష సాధింపు చర్య అని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రతీకార రాజకీయదాడిలో భాగంగా కేటీఆర్‌పై ఈ కార్ రేస్ కేసును తెరపైకి తెచ్చాడని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. కేంద్రంలోని బీజేపీతో చీకట్లో చేతులు కలిపి బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నారని, ఫార్ములా ఈ కేసులో చట్టపరమైన స్థిరత్వం, వాస్తవ ఆధారాలు, సాక్ష్యాలు లేవు, ఫార్ములా ఈ రేస్‌పై గతంలో లైడిటెక్టర్ టెస్ట్‌కు సిద్ధమని కేటీఆర్ చేసిన సవాల్‌కు రేవంత్ రెడ్డి తోకముడిచాడని ఆరోపించారు. రెండేండ్లుగా ఫార్ములా ఈ రేస్‌పై విచారణ పేరిట సాగదీస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం సాధించింది ఏమీ లేదని ఆయన అన్నారు. స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను నిలువరించేందుకు మరోసారి ఈ-కార్ రేస్ కేసు పేరిట కుట్రలను తెరపైకి తెచ్చిందని హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచిన కేటీఆర్‌పై రేవంత్‌రెడ్డి అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా పెట్టుకుని రెండు జాతీయ పార్టీలు పని చేస్తున్నాయని ఆరోపించారు. కేటీఆర్‌ను ప్రజాక్షేత్రంలో ఎదుర్కొనే దమ్ములేకే కుట్రలకు తెగబడుతున్నాయని మాజీ మంత్రి మండిపడ్డారు. దేశంలో కాంగ్రెస్, బీజేపీలు కేంద్రంలో బద్ధ శత్రువులు కానీ, తెలంగాణలో మాత్రం వారిది అన్నదమ్ముల అనుబంధం అని అన్నారు. ప్రాంతీయ పార్టీలను, యువ నాయకత్వాన్ని రాజకీయంగా నిర్మూలించడం, ప్రాంతీయ పార్టీలను బలహీనపరచడమే జాతీయ పార్టీలు కాంగ్రెస్, బీజేపీ ఎజెండా అని ఆరోపించారు. నిన్నటికి నిన్న బీహార్‌లో ఆర్జేడీని కాంగ్రెస్, బీజేపీలు కలిసి మట్టికరిపించాయని, అలాగే యూపీలో సమాజ్‌వాదీ పార్టీని, కర్ణాటకలో జేడీఎస్‌ను, ఢిల్లీలో ఆప్‌ను, మహారాష్ట్రలో ఎన్సీపీ, శివసేనలను ఇంకా అనేక ప్రాంతీయ పార్టీలను పూర్తిగా బలహీన పరిచాయని గుర్తు చేశారు. దేశంలో యువ నాయకత్వం ఎదుగుదలను నిరోధించడమే మోదీ-బీజేపీల ఎజెండా. అందుకే అఖిలేష్ యాదవ్, తేజస్వీ యాదవ్, కేటీఆర్, ఉదయనిధి స్టాలిన్ వంటి యువ నేతలను బీజేపీ టా÷-గ్గ÷ట్ చేసిందని, ఉత్తరాదిలో అనుసరించిన వ్యూహాన్నే తెలంగాణలోనూ బీజేపీ-కాంగ్రెస్ పార్టీలు అనుసరిస్తున్నాయని, అందులో భాగంగానే తెలంగాణలో కేసీఆర్ కుటుంబాన్ని ఇబ్బందులు పెట్టేందుకు జాతీయ స్థాయిలో బద్ధ విరోధులు ఆప్తమిత్రులు అయ్యారు. దర్యాప్తు సంస్థలను గుప్పిట్లో పెట్టుకొని బీఆర్ఎస్ నేతలపై రాజకీయ ప్రేరేపిత కేసులు పెడుతున్నారు. ఈ క్రమంలోనే ఫార్ములా ఈ- రేస్‌ను పదే పదే తెరపైకి తెస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విచారణ పేరుతో కేసీఆర్‌ను వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలోనే రేవంత్, బీజేపీలు కలిసి మళ్లీ ఈ-కార్ రేస్‌ను తెరపైకి తీసుకువచ్చారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసింది. 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని నమ్మించి గొంతుకోసింది. ఇచ్చిన హామీని తుంగలో తొక్కి, మాటమార్చి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం సాధ్యం కాదని తేల్చేసింది. రాజ్యాంగబద్ధంగా కాకుండా, పార్టీ పరంగా బీసీలకు రిజర్వేషన్లు ఇస్తామని బీసీ సమాజాన్ని తడిగుడ్డతో గొంతుకోసింది కాంగ్రెస్ ప్రభుత్వం. అటు బీసీ రిజర్వేషన్ల కోసం బీఆర్ఎస్ పార్టీ ప్రత్యక్ష పోరాటం చేస్తున్నది. అందుకే డైవర్షన్ రాజకీయాలు, డ్రామాల పాలిటిక్స్‌కు స్థానిక సంస్థల ఎన్నికల వేళ ఈ-రేస్‌ను తెరపైకి తీసుకువచ్చారని అన్నారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ద్రోహంపై, రేవంత్ నయవంచక పాలనపై ప్రజల్లో చర్చ జరగకుండా మీడియా అటెన్షన్ మొత్తం ఈ-రేస్ చుట్టే ఉండాలని రేవంత్ కుట్రలు చేస్తున్నాడని రేవంత్ రెడ్డి మండిపడ్డారు.

# అల్ ఫలా యూనివర్శిటీ కార్యకలాపాలపై నిఘా

- ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ ఏర్పాటు చేస్తూ ఆదేశం




న్యూఢిల్లీ, నవంబర్ 21 (జనంసాక్షి) : అల్ ఫలా యూనివర్శిటీ కార్యకలాపాలపై నిఘా కోసం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్)ను ఏర్పాటు చేసినట్లు ఫరీదాబాద్ పోలీసులు శుక్రవారం తెలిపారు. ఇద్దరు అసిస్టెంట్ కమిషనర్స్ ఆఫ్ పోలీస్, ఇన్‌స్పెక్టర్ మరియు ఇద్దరు సబ్ ఇన్‌స్పెక్టర్లతో కూడిన సిట్‌యూనివర్శిటీ కార్యకలాపాలపై సమగ్ర నివేదికను రూపొందిస్తోందని అన్నారు. ఫరీదాబాద్‌లోని అల్ ఫలా యూనివర్శిటీ వ్యవహారాలను దర్యాప్తు చేయడానికి సిట్‌ను ఏర్పాటు చేశామని, అన్ని అంశాలను పరిశీలిస్తున్నామని ఫరీదాబాద్ పోలీస్ ప్రతినిధి తెలిపారు. ఈ కేసుకు సంబంధించి యూనివర్శిటీకి చెందిన పలువురు వైద్యులను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ర్యాప్తు సంస్థలు క్యాబ్ డ్రైవర్, మతాధికారి, ఉర్దూ ఉపాధ్యాయుడిని అదుపులోకి తీసుకున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. క్యాబ్ డ్రైవర్ ధౌజ్ గ్రామానికి చెందినవారు కాగా, మిగిలిన ఇద్దరు నుహ్ జిల్లాకు చెందిన వారని పేర్కొన్నాయి. సోహ్నా సమీపంలోని రాయ్‌పూర్ గ్రామంలోని షాహిజామా మసీదు నుండి వారిని అదుపులోకి తీసుకున్నట్లు ఆ వర్గాలు తెలిపాయి.

# ఆర్టీసీ డ్రైవర్‌కు ఫోన్ చేసిన పరామర్శించిన పొన్నం

- కారు డ్రైవర్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు



రాజన్నసిరిసిల్ల, నవంబర్21 (జనంసాక్షి) : జిల్లాలో కారుకు సైడ్ ఇవ్వలేదని ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై ఓ వ్యక్తి దాడి చేసిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. పెద్దాయనను కాలితో తన్నుతూ దాడి చేసిన కారు డ్రైవర్‌పై సర్వత్రా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఈ దాడిపై రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. దాడికి గురైన ఆర్టీసీ డ్రైవర్ బాలరాజుతో ఫోన్లో మాట్లాడారు. ఈ సందర్భంగా బాలరాజు కంటతడి పెట్టుకున్నారు. మంత్రితో ఫోన్లో మాట్లాడుతూనే తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. 'ఇన్నేళ్లుగా ఎలాంటి రీమార్క్ లేకుండా పని చేశా. బెస్ట్ డ్రైవర్‌గా అవార్డు కూడా అందుకున్నా సార్. నా తప్పు లేకున్నా నన్ను కొట్టాడు. తాగి వచ్చి తలపై కొట్టాడు... కాళ్లతో తన్నాడు' అంటూ బాలరాజు కన్నీటి పర్యంతమయ్యారు. దీంతో ఆయనను ఫోన్లోనే ఓదార్చారు మంత్రి. ధైర్యంగా ఉండాలని.. దాడి చేసిన వ్యక్తిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఆర్టీసీ డ్రైవర్‌కు మంత్రి పొన్నం భరోసా ఇచ్చారు. మరోవైపు ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి చేసిన కారు డ్రైవర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లాలోని చిన్నకోడూరు మండలం గంగాపూర్‌కు చెందిన శ్రీకాంత్ బుధవారం నాడు ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల నుంచి స్వగ్రామానికి వెళ్తున్నాడు. అతడి ముందు ఆర్టీసీ బస్సు వెళ్తోంది. అయితే తన కారుకు సైడ్ ఇవ్వలేదన్న కోపంతో బస్సును చేజ్ చేసి ఆపి మరీ బస్సులోకి వచ్చి డ్రైవర్ బాలరాజుపై విరుచుకుపడ్డారు. డ్రైవర్‌పై ఇష్టం వచ్చినట్లు దాడి చేశాడు. కాళ్లతో తన్నుతూ విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డాడు. పక్కనే ఉన్న ప్రయాణికులు కారు డ్రైవర్‌ను ఆపేందుకు ప్రయత్నించినప్పటికీ పట్టించుకోలేదు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ దాడి దృశ్యాలను బస్సులోని కొందరు వ్యక్తులు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దీంతో ఆ వీడియో వైరల్‌గా మారింది.

# ట్రేడ్ లైసెన్స్ ఫీజులో మోసం

- అన్నపూర్ణ, రామానాయుడు స్టూడియోలకు నోటీసులు

హైదరాబాద్, నవంబర్21 (జనంసాక్షి) : అన్నపూర్ణ స్టూడియో, రామానాయుడు స్టూడియోలకు జిహెచ్‌ఎంసి నోటీసులు జారీ చేసింది. ఇరు సంస్థలు ట్రేడ్ లైసెన్స్ ఫీజ్ తక్కువగా చెల్లిస్తున్నాయని, వ్యాపార విస్తీర్ణం తక్కువ చూపిస్తూ భారీగా ట్యాక్స్ ఎగవేస్తున్నట్లు జిహెచ్‌ఎంసి అధికారులు గుర్తించి శుక్రవారం నోటీసులిచ్చారు. పూర్తి స్థాయిలో ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లించాలంటూ జిహెచ్‌ఎంసి అధికారులు నోటీసులిచ్చారు. తెలుగు రాష్టాల్లో పరిచయం అవసరం లేని అన్నపూర్ణ, రామానాయుడు సంస్థలు ట్యాక్స్ ఎగవేస్తున్నాయంటూ వార్తలు రావడం చర్చనీయాంశంగా మారింది. అయితే ఇంతవరకు ఆ రెండు సంస్థల నుండి ఎలాంటి స్పందన రాలేదు. అన్నపూర్ణ స్టూడియో లక్షా 92 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో వ్యాపారం చేస్తూ కేవలం 8 వేల100 చదరపు అడుగులకు మాత్రమే ట్యాక్స్ పే చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. అన్నపూర్ణ స్టూడియో రూ. 11 లక్షల 52 లక్షలు ఫీజు చెల్లించాల్సి ఉండగా, కేవలం రూ.49 వేలు మాత్రమే చెల్లిస్తున్నట్లు అధికారులు తెలిపారు. రామానాయుడు స్టూడియో 68 వేల చదరపు అడుగుల్లో వ్యాపారం చేస్తూ కేవలం 19 వందల చదరపు అడుగులకు ట్యాక్స్ పే చేస్తోందని.. రూ. 2 లక్షల 73 వేలు చెల్లించాల్సిన రామానాయుడు స్టూడియోస్ కేవలం 7 వేల 600 మాత్రమే చెల్లిస్తున్నట్లు అధికారులు గుర్తించారు.

# ఏసీబీకి చిక్కిన ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ సంధ్యారాణి




పాలకుర్తి, నవంబర్ 21 (జనంసాక్షి) : ఎంబి రికార్డు చేయడానికి కాంట్రాక్టర్ నుంచి లంచం తీసుకుంటూ శుక్రవారం మండల కేంద్రంలోని అర్ఢ్బ్యుఎస్ కార్యాలయంలో ఏసీబీకి ఆర్ డబ్ల్యుఎస్ డీఈ కే. సంధ్యారాణి చిక్కింది. ఖమ్మం ఏసీబీ డీఎస్పీ వై.రమేష్ తెలిపిన వివరాల ప్రకారం...పాలకుర్తికి చెందిన కమ్మగాని సురేష్ అనే కాంట్రాక్టర్ దేవరుప్పుల మండలంలోని చిన్నమడూరు, పెద్దమడూరు, కోలుకొండ, అప్పిరెడ్డిపల్లి గ్రామాల్లో మిషన్ భగీరథ పథకం కోసం పైపులైన్ పనులు చేపట్టాడు. పనులు పూర్తి అయ్యి ఆరు సంవత్సరాలు గడిచిన బిల్లులు చెల్లించడంలో అధికారులు జాప్యం చేశారు. బిల్లులు రావడానికి ఎంబీ రికార్డు చేయాల్సి ఉండగా, కాంట్రాక్టర్ పలుమార్లు బిల్లులు చెల్లించాలని సదరు అధికారిణి ప్రాధేయపడిన పలితం లేదు. రూ.10 వేలు ఇస్తేనే రూ. 1 లక్ష 5వేలు బిల్లులు చెక్ మేజర్ చేస్తానని డిమాండ్ చేసింది. అధికారి ఇబ్బందులకు తాళలేక బాధితుడు వరంగల్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. శుక్రవారం డీఈ సంధ్యారాణి చెప్పిన ప్రకారం కార్యాలయంలో పని చేస్తున్న ప్రైవేటే ఉద్యోగి మహేందర్ కు ఫోన్ పే చేయాలని సూచించింది. ఆమె సూచనల మేరకు ఫోన్పే చేసి స్క్రీన్షాట్కు పంపాడు. ఆ సమయంలో అక్కడే కాచుకొని కూర్చున్న ఏసీబీ అధికారులు ఆవినీతి అధికారి డీఈ సంధ్యారాణిని ఆదుపులోకి తీసుకున్నారు. ఆ అధికారి సెల్ఫోన్తో పాటు ప్రైవేటు ఉద్యోగి మహేందర్ సెల్ఫోన్ను స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. నిందితురాలుపై కేసు నమోదు చేసినట్లు ఏసీబీ ప్రత్యేక కోర్టులో హజరు పరుస్తామని డీఎస్పీ రమేష్ తెలిపారు. ఈ దాడుల్లో సీఐలు ఎస్. రాజు, ఎల్. రాజు, సిబ్బంది ఉన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370